ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

3-9-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 214, పేజీలు : 10+4 వెల : 6.50

బ్రిటన్ ప్రధానిగా లిజ్‌ట్రస్‌కే ఛాన్స్!

5లో

800 విమానాలు రద్దు.. ప్రయాణికుల గగ్గోలు

## 'విక్రాంత్' విక్రమం

# జాతికి అంకితం

**'బాహుబలి' యుద్ధ వాహక నౌకను ప్రారంభించిన ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** ఇండోపసిఫిక్ ప్రాంతంలో అంతర్జాతీయ స్థాయిలో భారత్ రక్షణ రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చిందని శుక్రవారం ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. మరోవైపు హిందూమహాసముద్రం చైనా దక్షిణ ప్రాంతంవైపు చైనా మిలిటరీ, నౌకాదళం కదలికలపై భారత్ దృష్టి సారిస్తుందని ఆయన పేర్కొన్నారు. పూర్తి స్వదేశీ పరికరాలతో రూపొందిన విమానవాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్‌ను కోచిలో ప్రారంభించిన ప్రధాని మోడీ మాట్లాడుతూ ఇండోపసిఫిక్ ప్రాంతంలో రక్షణ విషయంలో గతంలో ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. హిందూమహాసముద్రంలో రక్షణకు సంబంధించి నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. రక్షణ పరంగా నౌకాదళానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ఈ రంగానికి భారీ బడ్జెట్‌ను కేటాయించి నేవీ సామర్థ్యాని మరింత పెంచుకునేలా చేశామన్నారు. ఇండో పసిఫిక్ ప్రాంతంలో అన్ని రకాల ప్రతిపాదనలతో పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ ప్రాంతంలో దేశీయ ఉత్పత్తుల వాణిజ్యం ప్రపంచస్థాయిలో 40 నుండి 60 శాతం ఉందన్నారు. ఇండియన్ ఓషియన్‌లో ముడిచమురు ప్రపంచ అవసరాలకు ≫2



శుక్రవారం కోచిలో జాతికి అంకితం చేసిన ఐఎన్ఎస్ విక్రాంత్ బాహుబలి నౌకపై ప్రధాని మోదీ

## మరో 11 మందికి ఉత్తమ ఉపాధ్యాయ

# పురస్కారం

**ఉత్తర్వులిచ్చిన విద్యాశాఖ**

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఇంటర్మీడియట్ విద్యలో 11 మంది ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. వారిలో ముగ్గురు ప్రభుత్వ జూనియర్ కాలేజీల ప్రిన్సిపాల్స్ ఉండగా.. 8 మంది జూనియర్ లెక్చరర్లు ఉన్నారు. ఇంటర్ విద్యలో 11 మందిని 2022 సంవత్సరానికి గానూ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసినట్టు విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. వీరికి సెప్టెంబర్ 5న జరిగే ఉపాధ్యాయ దినోత్సవం రోజున అవార్డులను ప్రధానం చేయనున్నారు. నాలుగున్నర సంవత్సరాలుగా ≫2




## 6 నుంచి వర్షాకాల

# అసెంబ్లీ

**కేంద్ర విధానాలపై వాడి, వేడి చర్చలు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు2:** సెప్టెంబర్ 6వ తేదీ నుంచి తెలంగాణ అసెంబ్లీ వర్షాకాలసమావేశాలు ప్రారంభం కానున్నాయి. 6న ఉదయం 11-30 గంటల నుంచి అసెంబ్లీ, మండలి సమావేశాలు ప్రారంభమవుతాయి. అసెంబ్లీ సమావేశాలకు ముందు మంత్రివర్గ సమావేశాన్ని నిర్వహిస్తారు. అసెంబ్లీ నిర్వహణతో పాటు పలు అంశాలపై ఇందులో చర్చిస్తారు. గడిచిన అసెంబ్లీ సమావేశాలు ఈ ఏడాది మార్చి 7 నుంచి 15వ తేదీ వరకుజరిగాయి. అనంతరం వర్షాకాల సమావేశాలు జరగాల్సి ఉన్నా... ఇప్పటి వరకు జరగలేదు. స్వాతంత్ర్య వజ్రోత్సవాల వేడుకల సందర్భంగా ఒకరోజు అసెంబ్లీ సమావేశం నిర్వహించాలనుకున్నా... ఆ ఆలోచనను ఉపసంహరించుకున్నారు. అయితే నిబంధనల ప్రకారం ప్రతి ఆరునెలలకోసారి సభ సమావేశం కావాలి. బడ్జెట్ సమావేశాలు ≫2

# ఉత్సవ 'రణం'!

- 'సెప్టెంబర్ 17' విమోచనమా! విలీనమా?
- పోటాపోటీగా కేంద్రం అమృతోత్సవాలు, రాష్ట్రం వజ్రోత్సవాలు
- కేంద్ర కార్యక్రమానికి రానున్న అమిత్‌షా
- నేడు కేబినెట్, టీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకోనున్న సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధానప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు2:** తెలంగాణలో పాలిటిక్స్‌లో ఊహించని ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. బిజెపి, టిఆర్ఎస్ నేతల మధ్య మాటల వార్‌నడుస్తోంది. తెలంగాణలో అధికారం కోసం కేంద్రంలో ఉన్న బిజెపి సర్కార్ రాష్ట్రంపై పూర్తిగా ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలో తెలంగాణ విమోచన దినాన్ని ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు సన్నద్ధమైంది. గతంలో సెప్టెంబర్ 17న బిజెపి తెలంగాణ విముక్తి దినోత్సవాన్ని పార్టీ పరంగా నిర్వహించేది. ఈసారి ఏకంగా తెలంగాణ విముక్తి దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఈ కార్యక్రమ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వంలోని పలు శాఖలకు చెందిన అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఏటా సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినాన్ని బిజెపి పాటిస్తున్న సంగతి తెలిసిందే. నిజాం పాలన నుంచి తెలంగాణకు విముక్తి కలిగిన



సందర్భాన్ని తెలంగాణ విమోచన దినంగా పాటిస్తున్నట్లుగా ప్రకటించింది. ఈ ఏడాది తెలంగాణ విమోచన దినాన్ని ఈనెల 17న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో అధికారికంగా నిర్వహించేందుకు కేంద్రం నిర్ణయించింది. ఈ కార్యక్రమానికి కేంద్ర హోమ్‌శాఖ మంత్రి అమిత్‌షాతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక ముఖ్య మంత్రులు ఏక్‌నాథ్ షిండే, బసవరాజ్ బొమ్మైలు హాజరు కానున్నారు. కొద్ది రోజుల క్రితమే మునుగోడు ఉప ఎన్నికల నేపథ్యంలో సభకు కేంద్ర హోమ్‌శాఖ మంత్రి అమిత్‌షా తెలంగాణకు వచ్చిన విషయం తెలిసిందే. అయితే మరో సారి అమిత్‌షా తెలంగాణకు రానున్నారు. సెప్టెంబర్ 17వ తేదీన తెలంగాణ విమోచన దినం సందర్భంగా అమిత్‌షా తెలంగాణకు వస్తున్నట్లు బిజెపి నేతలు తెలిపారు. విమోచన దినోత్సవాన్ని ఘనంగా అధికారికంగా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వమే ఏకంగా రంగంలోకి దిగింది. ఏడాది పాటు తెలంగాణ విమోచన దినోత్సవ అమృతోత్సవ వేడుకలను నిర్వహించేందుకు ప్లాన్ చేసింది. ≫2



శుక్రవారం కామారెడ్డిజిల్లా బీర్కూర్‌లో ఓ రేషన్ షాపును తనిఖీ చేసిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

## బియ్యంలో రూ. 29

# కేంద్రమే ఇస్తోంది

**రాష్ట్రం ఇచ్చేది 6 రూపాయలే: కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్**

**రేషన్ షాపులోని ఫ్లెక్సీలో ప్రధాని ఫోటో పెట్టాలి: కలెక్టర్‌కు ఆదేశం**

**కామారెడ్డి, సెప్టెంబర్ 2 , ప్రభాతవార్త :** కేంద్ర ఆర్థికశాఖా మంత్రి నిర్మలా సీతారామన్ బీర్కూరులోని రేషన్‌షాపును శుక్రవారం సందర్శించారు. రేషన్ పంపిణీపై వివరాలను అక్కడ కార్డు వినియోగదారులను అడిగి తెలుసుకున్నారు. ఆమె పర్యటనలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌తో మాట్లాడుతూ రేషన్‌షాపుల్లో పంపిణీ చేస్తున్న బియ్యంపై కిలోకు కేంద్రంఎంతడబ్బు చెల్లిస్తుందో తెలుసా అని అడిగారు. అందాజాతో కలెక్టర్ చెప్పడానికి ప్రయత్నించగా మంత్రి వారించి స్పష్టమైన జవాబు కావాలని కోరారు. అవసరమైతే మరోఅరగంట సమయం తీసుకున్నా సరైన సమాధానం కావాలని నిలదీశారు. ఇప్పటి వరకు గరీబ్ కల్యాణ్ అన్నయోజన కింద ఎంత బియ్యంపంపిణీచేశారని ఆమె కలెక్టర్‌ను ప్రశ్నిం ≫2

## నిధులు ఇవ్వకపోగా అబద్ధాలు చెప్తున్నారు

**మంత్రి నిర్మలపై స్పీకర్ పోచారం ఆరోపణ**




**కామారెడ్డి, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త :** కామారెడ్డిలో పర్యటిస్తున్న కేంద్రఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రత్యేక నిధులు వరాలు ఇవ్వకపోగా అబద్దాలు మాట్లాడు ≫2

## వంటనూనెలపై రాయితీ

# మరో 6 నెలలు పొడిగింపు

**కేంద్ర ఆర్థికశాఖ ఆదేశాలు**

**హైదరాబాద్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** దేశ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వంటనూనెలపై అమలుచేస్తున్న కస్టమ్స్ డ్యూటీ రాయితీనిమరో 6నెలలు పొడిగిస్తూ కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చే ఏడాది మార్చి 31 ≫2



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 60.89 కోట్లు
మరణాలు-64.99 లక్షలు

**దేశంలో**


తాజా కేసులు - 6168
మరణాలు - 21

**తెలంగాణలో**

తాజా కేసులు- 177
మృతులు -0

## మరో రూ. 2వేల కోట్ల రుణానికి

# రెడీ!



**6న బాండ్ల వేలం, రూ. 18,500 కోట్లకు చేరనున్న అప్పులు**

**హైదరాబాద్, సెప్టెంబర్ 2, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం బహిరంగ మార్కెట్‌లో మరల బాండ్లను వేలం వేయడం ద్వారా 2 వేల కోట్ల రూపాయల మేర అప్పు సమకూర్చుకునేందుకు సిద్ధమైంది. దీనికి సంబంధించి రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి తాజాగా నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నెల 6వ తేదీన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సమక్షంలో ఈ- వేలం వేయడం ద్వారా ఈ అప్పు సేకరించుకోనుంది. ఈ అప్పును 9 ఏళ్ల కాలానికి 7.95 శాతం వార్షిక వడ్డీతో తీసుకుంటోంది. దీంతో ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి వరకూ తీసుకున్న అప్పు 18,500 కోట్ల రూపాయలకు చేరనుంది. కాగా ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలో మార్కెట్ రుణాల ద్వారా దాదాపు 53 వేల కోట్ల రూపాయల మేర అప్పులు సేకరించాలని, అలాగే వివిధ కార్పొరేషన్ల ద్వారా మరో 5 వేల కోట్ల రూపాయలను సమీకరించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకుగాను కేంద్ర ప్రభుత్వం అనుమతిని కోరింది. అయితే మార్కెట్ వెలుపల, బయట తీసుకున్న అప్పులు ఫిజికల్ రెస్పాన్స్ బులిటీ మేనేజ్‌మెంట్ (ఎఫ్ఆర్‌బిఎం) దాటిపోయాయని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఎఫ్ఆర్‌బిఎంకు లోబడి రాష్ట్ర ప్రభుత్వం బాండ్ల జారీ ద్వారా తీసుకునే రుణాల్లో కోత విధించింది.

ఈ ఆర్థిక సంవత్సరం తీసుకోవాలని భావించిన 53 వేల కోట్ల రూపాయల్లో 15 వేల కోట్ల రూపాయలకు కోత విధించింది. ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వ హామీతో ప్రభుత్వ రంగ సంస్థలు అప్పులు తీసుకునే వ్యవహారానికి కేంద్రం ససేమిరా అంటోంది. ఇందుకు అనుగుణంగా ప్రాజెక్టులతో సహా ఇతర అవసరాల కోసం వివిధ కార్పొరేషన్ల ద్వారా తీసుకునే అప్పులను సైతం నిలుపుదల చేసింది. ఈ విధంగా బహిరంగ మార్కెట్లో అప్పులు తీసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం విధించిన ఆర్థిక ఆంక్షల నేపథ్యంలో 2022-23 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్, మే నెలల్లో తెలంగాణ ప్రభుత్వం బాండ్లను వేలం వేయలేక పోయింది. దీంతో తొలి త్రైమాసికంలో కేవలం 5,436 కోట్ల రూపాయల మేర అప్పులు చేసింది. రెండో త్రైమాసికం విషయానికి వస్తే ఈ నెల 6వ తేదీన తీసుకోనున్న 2 వేల కోట్ల రూపాయలతో కలిపి 13,064 కోట్ల రూపాయలు చొప్పున అప్పులు చేసినట్లవుతుంది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేందుకు మరో 7 నెలల సమయం ఉండగా బహిరంగ మార్కెట్‌లో ఇంకా కేవలం 19,500 కోట్ల రూపాయల మేర అప్పులు చేసేందుకు మాత్రమే అవకాశం ఉందని రాష్ట్ర ఆర్థిక శాఖ అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# ఏదీ 'బల్క్‌డ్రగ్'!

**తెలంగాణకు కేంద్రం మొండిచేయి**

**పర్యావరణ అనుమతులు ఉన్నా ఫార్మాసిటీని కావాలనే కేంద్రం విస్మరించింది**

**కేంద్ర కెమికల్, ఫెర్టిలైజర్ శాఖల మంత్రి మాండవీయాకి మంత్రి కెటిఆర్ లేఖ**



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు2:** తెలంగాణ పట్ల కేంద్ర సర్కార్ వివక్ష పూరిత వైఖరి కొనసాగుతూనే ఉందని ఐటీశాఖ మంత్రి, టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. తాజాగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బల్క్ డ్రగ్ పార్క్ పథకంలో తెలంగాణకు చోటు దక్కక పోవడమే ఇందుకు సాక్ష్యమని పేర్కొన్నారు. లైఫ్ సైన్సెస్-ఫార్మా రంగాల్లో అంతర్జాతీయ స్థాయిలో దూసుకుపోతున్న దేశ లైఫ్ సైన్సెస్ రాజధాని, వ్యాక్సిన్ క్యాపిటల్ ఆఫ్ వరల్డ్ హైదరాబాద్ నగరాన్ని కావాలనే విస్మరించిందని అసంతృప్తి వ్యక్తం చేశారు. బల్క్‌డ్రగ్స్ పరిశ్రమఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్, హిమాచల్ ప్రదేశ్, గుజరాత్ రాష్ట్రాలను ఎంపిక చేయడం మోడీ సర్కార్ వివక్షాపూరిత రాజకీయాలకు పరాకాష్ట అని వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పుతున్న హైదరాబాద్ ఫార్మాసిటీ పేరును కనీసం పరిశీలించకుండా తెలంగాణ పట్ల తనకున్న వివక్షను కేంద్ర సర్కార్ బయట పెట్టుకుందని కెటిఆర్ విమర్శించారు.

బల్క్ డ్రగ్ పార్కుల కేటాయింపులో తెలంగాణకు జరిగిన తీవ్ర అన్యాయాన్ని ఎత్తి చూపుతూ కేంద్ర కెమికల్, ఫెర్టిలైజర్ శాఖ మంత్రి మన్సుక్ మాండవీయాకి కెటిఆర్ లేఖ రాశారు. 70శాతం పైగా ముడిసరకుల కోసం మన దేశ ఫార్మా రంగం చైనాపై ఆధారపడుతోందన్న కెటిఆర్, మారుతున్న ప్రపంచ రాజకీయాల దృష్ట్యా బల్క్ డ్రగ్ తయారీలో దేశీయ ఫార్మా రంగం ≫2

# అక్టోబర్ 11 నుంచి 33 కొత్త గురుకుల స్కూళ్లు

**బిసిలకు 310 గురుకులాలను కేటాయించిన సిఎం కెసిఆర్**

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో అక్టోబర్ 11 నుంచి 33 బిసి గురుకుల పాఠశాలలనుప్రారంభించనున్నారు. అలాగే 15డిగ్రీ బిసి గురుకుల కాలేజీల్లో అక్టోబర్ 15 నుంచి తరగతులను ప్రారంభించడానికి చర్యలు తీసుకోనున్నట్టు బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖమంత్రి గంగుల కమలాకర్‌తెలిపారు. బిసి సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి శుక్రవారం తన నివాసంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో బిసి సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి మల్లయ్య బట్టు, బీసీ స్టడీ సర్కిల్ డైరక్టర్ అలోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీల కోసం ఎంతో చేస్తున్నారని అన్నారు. బీసీ కోసం జిల్లాకు ఒక గురుకుల పాఠశాలను కేటాయించగా.. రాష్ట్ర వ్యాప్తంగా 33 గురుకులాలను అక్టోబర్ 11 నుంచి జిలాన్లకు ఒకటి చొప్పున ప్రారంభించాలని నిర్ణయించినట్టు తెలిపారు. అలాగే కొత్తగా ఏర్పాటు చేయనున్న 15 బిసి గురుకుల డిగ్రీ ≫2



శుక్రవారం కోచిలో జాతికి అంకితంచేసిన ఐఎన్ విక్రాంత్ సిబ్బందితో ప్రధాని మోడీ

# ఉత్సవ 'రణం'!

≫ అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచి టిఆర్ఎస్ ప్రభుత్వం సెప్టెంబర్ 17వ తేదీన విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపడం లేదు. భారతదేశంలో విలీన దినోత్సవంగా నామ మాత్రంగా వేడుకలు నిర్వహిస్తోంది. కాగా, తాజాగా బిజెపి తీసుకున్న నిర్ణయం తెలంగాణలో మరోసారి పొలిటికల్ హీట్‌ను పెంచింది. తెలంగాణ విమోచన దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు పార్టీ పరంగా కావాల్సిన ఏర్పాట్ల నిర్వహణకు తరుణ్‌చుగ్ తెలంగాణలో రేపటి నుంచి నాలుగు రోజుల పాటు పర్యటించనున్నారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా కోర్ కమిటీలతో తరుణ్‌చుగ్ సమావేశం కానున్నారు. ఆ రోజు ప్రజలంతా పెద్ద ఎత్తున ర్యాలీగా పరేడ్ గ్రౌండ్స్‌కు చేరే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం.

తెలంగాణ అంతర్భాంగా ఉన్న హైదరాబాద్ స్టేట్ భారత్‌లో కలిసిన చరిత్రాత్మక ఘట్టం ఈ సెప్టెంబర్ 17తో 74 ఏండ్లు పూర్తి చేసుకొని, 75వ ఏట అడుగుపెడుతున్నది. ఈ నేపథ్యంలో నాటి ఘన చరిత్రను, వర్తమాన వైభవాన్ని భావితరాలకు అందించడానికి ఉత్సవాలు నిర్వహించాలని స్వాతంత్ర వజ్రోత్సవాలకు కొనసాగింపుగా తెలంగాణ ప్రాంతం భారత్‌లో కలిసిన సందర్భానికి కూడా ఘనంగా వేడుకలు నిర్వహించాలనే ప్రతిపాదన రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఏ జాతికైనా ప్రాంతానికైనా తనదైన వారసత్వం ఉంటుంది. చరిత్రను మలుపు తిప్పిన సందర్భాలు ఉంటాయి. ప్రజలను ముందుకు నడిపించిన నాయకులు ఉంటారు. తెలంగాణ పరిణామ క్రమంలో ఇవన్నీ చిరస్మరణీయాలే. నాడు భారతదేశంలో తెలంగాణ భాగమైన ఘట్టమే కీలకం. ఆ ఘట్టాన్ని మళ్లీ మళ్లీ స్మరించుకుని స్ఫూర్తిని ముందు తరాలకు అందించే లక్ష్యగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ భారత్‌లో విలీన ఘటనకు 75 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా వజ్రోత్సవంగా నిర్వహించేందుకు సన్నద్ధమవుతోంది. ఉజ్వల పోరాటంతో విశాల దేశంగా ఆవిర్భవించిన ప్రజాస్వామ్య భారత్‌లో తెలంగాణ అంతర్భాగం కావడం అపూర్వఘట్టమని భావి తరాలకు తెలియజేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈనెల 3న(శనివారం) సిఎం కెసిఆర్ కేబినెట్ సమావేశం నిర్వహించాలని నిర్ణయంచారు. ఇదే రోజు సాయంత్రం తెలంగాణ భవన్‌లో టిఆర్ఎస్ఎల్పీ సమావేశం నిర్వహిస్తున్నారు. రెండు కీలక సమావేశాలు ఒకే రోజు పెట్టడంతో టిఆర్ఎస్ నేతల్లో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అసెంబ్లీ సమావేశాల కోసమే కేబినెట్, టిఆర్ఎస్ఎల్పీ సమావేశం ఏర్పాటు చేసినా ఈ భేటీల్లో తెలంగాణ విలీన వజ్రోత్సవాల నిర్వహణకు సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకోవచ్చనని తెలుస్తోంది. బిజెపి పార్టీ పరంగా కాకుండా నేరుగా కేంద్ర ప్రభుత్వమే అధికారికంగా సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించేందుకు సన్నద్ధం కావడంపై రాష్ట్ర కేబినెట్ భేటీలోనూ, టిఆర్ఎస్ఎల్పీ సమావేశంలో చర్చించి, కేంద్ర ప్రయత్నాలకు పోటీగా తెలంగాణ విలీన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించే యోచన చేసే అవకాశం ఉంది. కాగా, ఓ వైపు జాతీయ రాజకీయాలు, జాతీయ పార్టీ ప్రత్యామ్నాయ వేదిక పేరుతో సిఎం కెసిఆర్ స్పీడ్ పెంచారు. మరోవైపు రాష్ట్రాలు చుట్టి వస్తున్నారు. ఇంకోవైపు జిల్లా పర్యటనలు చేస్తున్నారు. సిఎం కార్యాచరణ తెలంగాణ విలీన వజ్రోత్సవాలతో పాటు ఇతరత్రా రాజకీయా అంశాలపై ఉండవచ్చనని అంటున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా కేబినెట్ అజెండా, టిఆర్ఎస్ఎల్పీ సమావేశ అజెండా ముందే బహిర్గత పర్చడంతో కొందరు ముందస్తు ఎన్నికల కోసమే నని, మునుగోడు ఎన్నికల వ్యూహ రచన కోసమని అంచనాలు వేస్తున్నారు.

# 'బల్క్‌డ్రగ్'!

≫ స్వయం సమృద్ధి సాధించాలన్న లక్ష్యంతో 2015లో 2000 ఎకరాల్లో వివిధ రాయితీలు, ప్రోత్సహకాలతో బల్క్‌డ్రగ్స్ పార్క్‌లను ఏర్పాటు చేసే పథకాన్ని కేంద్రం తెరపైకి తీసుకువచ్చిందని చెప్పారు. అయితే అపరిమిత ఆలస్యం తర్వాత, కోవిడ్ సంక్షోభం నేపథ్యంలో పార్కు ఏర్పాటు అవసరం పట్ల కళ్లు తెరిచిన కేంద్రం 2020లో అధికారికప్రకటన చేసిందన్నారు. ఆ తర్వాత సైతం ప్రతిపాదనలు స్వీకరించి వాటి పైన నిర్ణయం తీసుకునేందుకు మరో రెండు సంవత్సరాలు ఆలస్యంచేసిందన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా, నేటి వరకు ఎన్నోసార్లు బల్క్‌డ్రగ్ పార్క్ ఏర్పాటు కోసం కేంద్రాన్ని కోరుతూనే ఉన్నామన్నారు. బల్క్‌డ్రగ్ పార్క్‌ను తెలంగాణకు కేటాయించాలని కేంద్ర ఫార్మాసూటికల్ శాఖకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రతిపాదనలను కూడా సమర్పించామని చెప్పారు. హైదరాబాద్ ఫార్మాసిటీ లోని 2000 ఎకరాల్లో ఈ బల్క్ డ్రగ్ పార్క్‌ని ఏర్పాటు చేసేందుకు సిద్దంగా ఉన్నట్లు కేంద్రానికి స్పష్టంగా తెలియజేశామని చెప్పారు. ఫార్మాసిటీ మాస్టర్ ప్లాన్‌ను కూడా అందజేశామన్నారు. కీలకమైన భూసేకరణ, పర్యావరణ అనుమతులతో పాటు ఫార్మాసిటీకి ఉన్న సానుకూల అంశాలను వివరిస్తూ కేంద్రానికి సమగ్రమైన నివేదిక ఇచ్చామని తెలిపారు. దీంతో పాటు ఢిల్లీ వెళ్లిన ప్రతీసారి కేంద్ర మంత్రులను కలిసి విజ్ఞప్తి చేసిన విషయాన్ని కెటిఆర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు.

బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేయాలని 2015లో నిర్ణయం తీసుకున్న నరేంద్రమోడీ సర్కార్, ప్రతిపాదనల పరిశీలన, ఇతర అంశాల పేరుతో 2021 వరకు టైంపాస్ చేసిందని కెటిఆర్ ఆరోపించారు. తాజాగా ప్రకటించిన జాబితాలో అన్ని సిద్దంగా ఉన్న తెలంగాణకు చోటు దక్కకపోవడం తమను షాక్ గురిచేసిందని కెటిఆర్ అన్నారు. కొత్తగా బల్క్‌డ్రగ్ పార్క్‌ను ఏర్పాటు చేయాలంటే భూసేకరణ, ప్లానింగ్, డిజైన్, పర్యావరణ, ఇతర అనుమతులు తీసుకోవడానికే కనీసంగా మూడు సంవత్సరాల సమయం పడుతుందని కెటిఆర్ చెప్పారు. చైనాతో ప్రస్తుతం ఉన్న ఉద్రిక్తతల దృష్ట్యా సాధ్యమైనంత త్వరగా దేశీయ ఫార్మా రంగం స్వయం సమృద్ధిని సాధించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. దేశ ఫార్మా రంగాన్ని నిజంగా ఆత్మనిర్భరత వైపు త్వరగా తీసుకుపోవాలన్న కేంద్ర ఉద్దేశ్యం పట్ల చిత్తశుద్ధి ఉంటే కనీసం మరో రెండు మూడేళ్ల పట్టే ప్రాంతాలకు పార్కుల కేటాయింపు చేసేది కాదన్నారు. బల్క్‌డ్రగ్స్ పార్క్‌ల ఏర్పాటులో అన్ని రకాల అనుకూలతలు, అనుమతులు ఉన్న ఫార్మాసిటీని ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా తన నిబద్దత లేమిని నరేంద్రమోడీ సర్కార్ బయట పెట్టుకుందని కెటిఆర్ ఎద్దేవా చేశారు.

తెలంగాణ రాష్ట్రానికి బల్క్‌డ్రగ్ పార్క్‌ను కేటాయిస్తే వెంటనే పని ప్రారంభించవచ్చన్న కనీస సోయి కేంద్ర ప్రభుత్వానికి లేకపోవడం దేశ ప్రజల దురదృష్టం అన్నారు. నరేంద్రమోడీ సర్కార్ నిర్వాకంతో దిగుమతుల కోసం విదేశాలపై ఆధారపడుతున్న ఫార్మా పరిశ్రమకు తీవ్ర నష్టం జరుగుతోందన్నారు. దీంతో దేశ ప్రయోజనాలకు విఘాతం కలగడంతో పాటు బల్క్‌డ్రగ్ తయారీ రంగంలో స్వయం సమృద్ధి సాధించాలన్న ఆశయానికి తూట్లు పొడవడమేనని విమర్శించారు. మోడీ సర్కార్ నిర్ణయంతో తెలంగాణతో పాటు యావత్ దేశం కూడా భారీగా నష్టపోతుందన్నారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో దీర్ఘకాలిక విజన్‌తో జీరో లిక్విడ్ డిశ్చార్జ్, కామన్ ట్రీట్మెంట్ ప్లాంట్, ఇంటిగ్రేటెడ్ సాలిడ్‌వేస్ట్, మేనేజ్మెంట్ ఫెసిలిటీ, పూర్తిస్థాయి హీటింగ్, కూలింగ్ వ్యవస్థల ఏర్పాటు, కామన్ డ్రగ్ డెవలప్మెంట్ అండ్ టెస్టింగ్ లాబరేటరీ వంటి అనేక వినూత్న విభాగాల సమాహారంగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న హైదరాబాద్ ఫార్మాసిటీని జాతీయ ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టుగా కేంద్రం ఇదివరకే గుర్తించిందని కెటిఆర్ తెలిపారు.

# పొడిగింపు

≫ తేదీ వరకూ ఈ రాయితీ విధానం కొనసాగుతుందని ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. తద్వారా వంట నూనెల సరఫరా పెరగడమే కాకుండా ధరలు నియంత్రణలో ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేసింది. పామాయిల్, పొద్దుతిరుగుడు, సోయా ఆయిల్ నూనెపై ప్రస్తుతం కొనసాగుతున్న సుంకాలే రాబోయే ఆరు నెలల పాటు అమల్లో ఉంటాయని తెవివరించింది. అయితే ప్రస్తుతానికి వీటిపై సుంకాలు లేవు. కానీ 5 శాతం అగ్రి సెస్, వెల్ఫేర్ సెస్ కలుపుకొని 5.5 శాతం పన్ను అదనంగా పడుతోంది. పామాయిల్‌పై 13.75 శాతం, రిఫైన్డ్ సోయాబీన్ ఆయిల్‌పై 19.25 శాతం రాఇయత సుంకం అమల్లో ఉంది. కాగా వారం రోజుల క్రితం పామోలిన్ ఆయిల్ ధర లీటరుకు 10 నుండి 12 రూపాయల వరకూతగ్గింది. ప్రస్తుతం కిలో పామోలిన్ ధర 114.50 రూపాయలుగాఉంది. ఇది త్వరలో 101 నుండి 102 రూపాయల వరకూ తగ్గుతుందనిమార్కెట్‌వర్గాలు అంచనా వేస్తున్నాయి.



శుక్రవారం వైఎస్ వర్ధంతి సందర్భంగా ఇడుపులపాయలోని సమాధివద్ద నివాళులర్పిస్తున్న ఎపిసిఎం జగన్

# అసెంబ్లీ

≫ మార్చి 15న ముగిశాయి. దీంతో సెప్టెంబర్ 14వ తేదీలోపు సభ మళ్లీ సమావేశం కావాల్సి ఉంది. ఈ మేరకు సెప్టెం బరు 6వ తేదీ నుంచి సమావేశాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. 6వ తేదీ నుంచి శాసనసభ, మండలి సమావేశాలు ప్రారంభం కానున్నాయని, ఉదయం 11-30 గంటలకు సమావేశాలు మొదలవుతాయని తెలియజేస్తూ అసెంబ్లీ కార్యదర్శి నరసింహాచార్యులు శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. అదే రోజు బీఏస్ భేటీ కానుంది. అసెంబ్లీ సమావేశం నిర్వహణ, చర్చించాల్సిన అంశాలపై నిర్ణయించనుంది. మునుగోడు ఉప ఎన్నికల నేపథ్యంలో ప్రాధాన్యం సంతరించుకున్న ఈ సమావేశాల్లోనే కీలక ప్రకటనలు చేసే అవకాశాలు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. శాంతిభద్రతలు, ఇటీవల వరదలపై సభలోచర్చజరిగే అవకాశంఉంది. రాష్ట్రంలో అమలవుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, నూతనంగా అమలు చేస్తున్న పెన్షన్లు, గిరిజనులకు పోడు భూములు, తదితర అంశాలపై సమావేశాల్లో చర్చ జరిగే అవకాశం ఉంది. ఉభయ సభలు పలు తీర్మానాలు చేయనున్నాయి. కేంద్ర ప్రభుత్వ విధానాలపై అసెంబ్లీ వేదికగా చర్చించే ఆలోచనలో సిఎం కెసిఆర్ ఉన్నారని తెలుస్తోంది. కాగా, ఈనెల 9 లేదా 10న జరిగే గణేష్ నిమజ్జనం తర్వాత అసెంబ్లీ సమావేశాలను కొనసాగించే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ నెల 6న సభ ప్రారంభం కానుండగా, 8వ తేదీ వరకు సభను కొనసాగించి, తర్వాత రెండు రోజుల పాటు సభ పనిదినాలకు సెలవులు ఇవ్వవచ్చునని అంటున్నారు. అసెంబ్లీ సమావేశాల నిర్వహణ సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు.

# జాతికి అంకితం

≫ తగినట్లు 80 శాతం ఉత్పత్తి చేస్తుందన్నారు. విక్రాంత్ రూపకల్పనతో 40వేల టన్నుల యుద్ధవాహకాలు ఉన్న దేశాలలో భారత్ ఆరో స్థానంలో నిలిచిందన్నారు. 2023 సంవత్సరం ఆగస్టు కల్లా 42,800 టన్నుల యుద్ధవాహకాల నిర్మాణంతో విమానవాహకాలతో కలిసి పూర్తిస్థాయి యుద్ధనౌకలను తయారుచేసే సామర్థ్యాన్ని సాధిస్తామన్నారు. ఐఎన్ఎస్ విక్రాంత్‌తో ప్రధానమైన గుర్తింపును సాధించామన్నారు. ఇది ఒక యుద్ధానికి సంబంధించినది మాత్రమే కాదు, 21వ శతాబ్దంలో భారత్ అంకితభావంతో చేసిన సమర్థవంతమైన విజయమని మోడీ స్పష్టం చేశారు. ప్రపంచశాంతి, సుస్థిరతకు భారత్ దృఢసంకల్పంతో ఉందని ప్రధాని పేర్కొన్నారు.

# పురస్కారం

≫ ప్రిన్సిపాల్‌గా వ్యవహరిస్తున్న మహేశ్వరం ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ సీహెచ్ రమణ మూర్తి, ఏడాది 7 నెలలు ప్రిన్సిపాల్‌గా వ్యవహరిస్తున్న ఆలియా ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ కవితా కిరణ్, ఏడాదిన్నరగా ప్రిన్సిపాల్‌గా వ్యవహరిస్తున్న కోహిర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ఎస్ వెంకటేశ్వరరావు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. ఇక జూనియర్ లెక్చరర్లలోఎన్‌జీజేసీ, వైఎంసీఏ సికింద్రా బాద్ తెలుగు జేఎల్ బి స్వప్న, రాయదుర్గం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో జువాలజీ జేఎల్ ఏ ఉపేందర్, కేపీఎం జీజేసీ నల్గొండ గణితం జేఎల్ జి వెంకటేశ్వర్లు, హయత్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంగ్లీష్ జేఎల్ ఏ వెంకటేశ్వర్లు, దిలావర్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ తెలుగు జేఎల్ జి సత్యపాల్‌రెడ్డి, ఆర్ఎల్‌డీ జీజేసీ సికింద్రాబాద్ హిందీ జేఎల్ డాక్టర్ బి గీతారాణి, నెమ్మికల్ ప్రభుత్వ జూనియర్ కాలేజీ కామర్స్ జేఎల్ షేక్ జాన్ పాషా, నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కాలేజ్ హిస్టరీ జేఎల్ లక్ష్మయ్య ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు.

# కేంద్రమే ఇస్తోంది

≫ చారు. రేషన్ దుకాణంలో లబ్దిదారుల సంఖ్య, బియ్యం నిల్వలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఒక వినియోగదారుడితో డీలర్ కొంతదురుసుగా మాట్లాడటంతో మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. డీలర్లు వినియోగదారులతో మర్యాదగా ప్రవర్తించాలని, వారి అనుమానాలను నివృత్తి చేయాలని ఆమె అన్నారు. అలా కాకుండా దురుసుగా ప్రవర్తించినా, దౌర్జన్యపూరత వైఖరిని ప్రదర్శించినా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రేషన్ బియ్యానికి కిలోకు 35 రూపాయలు ఖర్చు అవుతుంటే కేంద్రం 29 రూపాయలు భరిస్తోందని అన్నారు. కోవిడ్ ప్రబలడంతో 2020 మార్చి నుంచి ఉచితంగా బియ్యాన్ని కేంద్రం సరఫరా చేస్తోందని వివరించారు. ఇబ్బందుల్లో ఉన్న నిరుపేదలను ఆదుకోవడానికి దేశవ్యాప్తంగా భారీమొత్తంలో ఖర్చు చేసి బియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. రవాణా గోదాం ఖర్చులను కూడా కేంద్రమే భరించి ప్రజలకు బియ్యాన్ని అందిస్తోందని ఆమె వివరించారు. అయినప్పటికీ రేషన్‌షాపు వద్ద ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఫోటో ఎందుకు పెట్టలేదని ఆమె ప్రశ్నించారు. ఈ రేషన్‌షాపుకు తాను మళ్లీ వస్తానని ఆ సమయంలో తప్పనిసరిగా ప్రధాని మోడీ ఫోటో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను మంత్రి ఆదేశించారు. అనంతరం మంత్రి వివిధ ప్రాంతాల్లో పర్యటించి అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కోటగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత టీకా కేంద్రాన్ని కూడా మంత్రి తనిఖీ చేశారు. జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ సమన్వయకర్తగా వచ్చిన నిర్మలా సీతారామన్ మూడు రోజులపాటు పర్యటిస్తారు. గురువారం పర్యటన పూర్తి చేసుకుని కామారెడ్డిలోనే బస చేశారు. పర్యటనలో భాగంగా శనివారం కూడా ఈ ప్రాంతంలో పర్యటించనున్నారు.

కాగా మంత్రి నిర్మలా సీతారామన్‌కు యూత్ కాంగ్రెస్ నుంచి నిరసనలు ఎదుర్కొన్నారు. శుక్రవారం ఉదయం పర్యటనకు వెళుతున్న మంత్రి కాన్వాయ్‌ను యూత్ కాంగ్రెస్ శ్రేణులు అడ్డుకున్నాయి. కేంద్రప్రభుత్వ తీరును నిరసిస్తూ నినాదాలు చేశారు. ద్రవ్యోల్బణం, నిరుద్యోగ సమస్యలు, పెట్రోలు, డీజిల్ ధరలపై వారు నిరసన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన పోలీసులు ఆందోళనకారులను అడ్డుకుని కాన్వాయ్‌ను ముందుకు కదలించారు. పలుప్రాంతాల్లో కాంగ్రెస్ కార్యకర్తలను అదుపులోతీసుకుని పోలీసు స్టేసన్లకు తరలించారు,

# అబద్ధాలు చెబుతున్నారు

≫ తున్నారని తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం బాన్సువాడలోని తన నివాసంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ తాను స్పీకర్ హోదాలో కాకుండా బాన్సువాడ ఎమ్మెల్యేగాను, మాజీ వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రిగాను మాట్లాడుతున్నానని అన్నారు. తన నియోజకవర్గంలో కేంద్ర మంత్రి పర్యటిస్తున్నారంటే నియోజక వర్గానికి ప్రత్యేక నిధులు, పథకాలు ఇస్తారని భావించానని అన్నారు. గతంలో కోల్డ్ స్టోరేజీల ఏర్పాటుకోసం తాను మంత్రిని కలిసి విజ్ఞాపనలు చేస్తే ఒక్కటి కూడా మంజూరు చేయలేదని అన్నారు. తాను రాష్ట్రంలో పశుసంవర్ధక శాఖ మంత్రిగా ఉన్న సమయంలో గొర్రెల పంపిణీ పథకం మొదలైందని, ఇందులో 25 శాతం లబ్దిదారుడు, 75 శాతం ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చే విధంగా రూపకల్పన చేసినట్లు చెప్పారు. ఢిల్లీకి వెళ్లి ఈ పథకం కోసం ఎన్‌సిడిసి నుంచి రుణం తీసుకువచ్చినట్లు వివరించారు. దీనికి కేంద్ర నిధులకు ఏమాత్రం సంబంధం లేదని ఆయన అన్నారు. చేపల పంపిణీకి వంద శాతం సబ్సిడీతో ఉచిత చేప విత్తన పంపిణీని చేసినట్లు వివరించారు. ఈ పథకం కూడా పూర్తిగా రుణం తీసుకుని అమలుచేశామని చెప్పారు. దీనికి కూడా కేంద్రం నుంచి ఒక్కపైసా కూడా తీసుకోలేదని ఆయన అన్నారు. రైతుల పెట్టుబడుల కోసం అప్పులు లేకుండా స్వంతంగా పెట్టుబడులు పెట్టుకుని వ్యవసాయం చేయాలన్నదే ముఖ్యమంత్రి ఆశయమని అన్నారు. రాష్ట్రంలో రైతులకు పుష్కలంగా సాగునీరు అందుతోందని, రైతు బంధు ద్వారా పెట్టుబడికి డబ్బులు అందుతున్నాయని వివరించారు. పండిన పంటలను మద్దతు ధరతో కొనుగోలు చేస్తుండటంతో రైతులకు ఆర్థిక ఇబ్బందులు లేవని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తరువాత రైతుల ఆత్మహత్యలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని ఆయన వివరించారు. దేశంలోనే అతితక్కువ రైతు ఆత్మహత్యలు నమోదు అవుతున్న రాష్ట్రంగా తెలంగాణ గుర్తించబడిందని ఆయన అన్నారు. ఫసల్‌బీమా పథకం రాష్ట్ర వద్దనలేదని, ఈ పథకంలో లోపాలు ఉండటం వల్ల రైతులు కోర్టుకు వెళ్లి అమలుచేయకుండా ఉత్తర్వులు తెచ్చుకున్నారని ఆయన వివరించారు.

# గురుకుల స్కూళ్లు

≫ కాలేజీల్లో అక్టోబర్ 15 నుంచి ప్రారంభించనున్నట్టు చెప్పారు. అత్యున్నతస్థాయి ప్రమాణాలతో వీటినినెలకొల్పుతున్నామని.. స్థలాల గుర్తింపు బాధ్యతను స్థానిక జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకోవాలని అధికా రులను మంత్రి కమలాకర్ ఆదేశించారు. గతంలో సీఎం హామీ ఇచ్చిన విధంగా హాలియా, దేవరకద్ర, కరీంనగర్, సిరిసిల్లా, వనప్తితోపాటు పాత జిల్లాల ప్రాతిపదికగా ప్రతీ జిల్లాలో డిగ్రీ కాలేజీలనున ప్రారంభించాలన్నారు. మిగతా సంఘాల్లో సైతం ఏకగ్రీవాలు జరుగుతున్నాయని.. ఇలాఏక సంఘంగా ఏర్పడి ఆత్మగౌరవ భవనాలు నిర్మింకునే వారికి ఈ నెల 8న పట్టాలను ప్రధానం చేసే ఏర్పాట్లు చేయాలని మంత్రి గంగుల కమలాకర్ ఆదేశించారు.

# రాష్ట్రంలో తాజా కేసులు 177

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు2:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. శుక్రవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 177 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,34,814పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. ఒక్క రోజులో 14,271 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటివరకు రాష్ట్రంలో 3,73, 93,350మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,29,410మంది కోలుకోగా శుక్రవారం 290మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 1293కు చేరింది. శుక్రవారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 69 కరోనా కేసులు నమోదయ్యాయి.

## వారం - వర్జ్యం

**3-9-2022 శనివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
భాద్రపద మాసం, శుక్ల పక్షం, కార్తి పుబ్బ

సప్తమి ఉ.9-25; అనూరాధ రా.9-04
వర్జ్యం రా.2-20 ల 3-50
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. విద్యార్థులకు శుభ యోగం.

**వృషభం:** వృధా ఖర్చులను నియంత్రించడంలో విఫలం. చర్చలు వాయిదా.

**మిథునం:** శుభ కార్యాలకు హాజరవుతారు. వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి లాభం.

**కర్కాటకం:** ఆకస్మిక ప్రయాణం చేస్తారు. కోర్టు వ్యవహారాలు సానుకూలం.

**సింహం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. శ్రమకు తగిన ప్రతిఫలం పొందుతారు.

**కన్య:** సమయ పాలన పాటిస్తారు. సామాన్య ధన లాభాలు పొందుతారు.

**తుల:** విలువైన వస్తువుల పట్ల అప్రమత్తంగా ఉండండి. స్త్రీలకు శుభ యోగం.

**వృశ్చికం:** వృత్తి వ్యాపారులకు సామాన్యం. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**ధనుస్సు:** ధర్మ రక్షణకై పాటు పడతారు. ఉద్యోగులకు బాధ్యతలు పెరుగుతాయి.

**మకరం:** దేవాలయాలు సందర్శిస్తారు. స్త్రీలు స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు.

**కుంభం:** ఎదురు చూస్తున్న వర్తమానం ఆలస్యంగా అందుకుంటారు.

**మీనం:** ప్రయాణ సూచనలున్నాయి. క్రీడాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:02/09/22

DAY - SINGAM SERIES Dr No:150
1st Prize Rs.100000/- 375296
2nd Prize Rs.7000/- 14095
3rd Prize Rs.3500/-
06840 15368 15668 31869 33262
80174 85460 88626 89180 93576
4th Prize Rs.200/-
0034 1080 1899 3255 6887 8267 8935
9322 9411 9481
5th Prize Rs.100/-
1154 2858 3150 4895 7382 7454 7855
7948 8327 9975
6th Prize Rs.50/-
0114 1198 2556 3974 5853 7055 9063
0180 1222 2575 4156 5959 7418 9098
0219 1422 2635 4333 6005 7620 9166
0315 1455 2689 4357 6053 7763 9249
0376 1908 2897 4455 6136 8034 9333
0390 1922 3017 4456 6333 8059 9414
0573 1934 3083 4842 6496 8105 9634
0683 2024 3176 4923 6504 8163 9774
0689 2027 3260 5282 6517 8201 9801
0812 2065 3300 5390 6545 8262 9920
0839 2208 3587 5543 6583 8301
0948 2224 3674 5573 6665 8477
1091 2307 3736 5621 6789 8576
1146 2337 3767 5676 6806 8720
1191 2405 3799 5846 7031 8727

DAY - KUIL SERIES Dr No:150
1st Prize Rs.100000/- 824859
2nd Prize Rs.7000/- 94111
3rd Prize Rs.3500/-
17727 45853 48721 59716 63811
63831 83443 92869 93162 96641
4th Prize Rs.200/-
0113 0420 1179 2333 5602 6656 7404
7556 8854 9745
5th Prize Rs.100/-
2340 4459 4643 4747 5148 6566 6712
6954 8002 8684
6th Prize Rs.50/-
0022 1369 2681 4303 5663 6865 8506
0191 1419 2696 4369 5692 6907 8668
0452 1618 2854 4472 5708 6929 8672
0576 1627 2896 4725 5718 6940 8785
0610 1665 3168 4764 5727 7104 9052
0807 1713 3461 4863 5739 7156 9209
0962 2005 3463 5071 5871 7281 9402
1061 2020 3556 5168 5910 7874 9408
1066 2046 3857 5175 6242 7943 9927
1114 2174 3993 5257 6263 8010 9962
1165 2609 4001 5300 6331 8199
1174 2618 4059 5313 6621 8248
1177 2642 4083 5340 6659 8251
1270 2657 4106 5342 6750 8397
1326 2672 4143 5523 6757 8487

ROSA DEER GOLD FRIDAY
DrawDate on:02/09/22

DAY - ROSA SERIES Dr No:150
1st Prize Rs.100000/- 435947
2nd Prize Rs.7000/- 50131
3rd Prize Rs.3500/-
05402 07898 21499 28524 34502
40221 42268 58120 59099 64657
4th Prize Rs.200/-
0583 1209 1430 2237 3055 4579 5158
6885 9585 9635
5th Prize Rs.100/-
1735 2796 3092 3711 4626 4931 5036
5852 8212 8723
6th Prize Rs.50/-
0039 2622 4147 6077 6918 8001 8842
0122 2770 4201 6147 7053 8092 8854
0178 2807 4221 6161 7150 8116 8873
0400 2842 4563 6163 7294 8130 8960
0498 3292 4595 6195 7441 8272 9000
0684 3312 4691 6309 7452 8298 9005
0971 3398 4751 6355 7486 8349 9125
0990 3461 4762 6454 7504 8355 9398
1035 3551 5161 6529 7621 8412 9718
1216 3558 5277 6530 7672 8514 9774
1259 3807 5295 6629 7713 8587
1261 3810 5704 6667 7844 8619
1605 3812 5949 6737 7849 8649
1860 3826 6022 6833 7853 8748
2357 3835 6061 6914 7926 8787

DAY - DEER SERIES Dr No:150
1st Prize Rs.100000/- 925671
2nd Prize Rs.7000/- 54070
3rd Prize Rs.3500/-
07333 19005 26658 39719 43415
74606 75894 79527 90798 95674
4th Prize Rs.200/-
1625 2022 2172 2713 3832 3937 5079
5086 6457 9176
5th Prize Rs.100/-
0739 2299 3273 3782 5098 6583 6787
7681 8143 9925
6th Prize Rs.50/-
0004 1896 3208 4299 5411 6776 8910
0214 2053 3251 4306 5881 6869 9051
0296 2407 3381 4324 5888 6998 9200
0327 2408 3428 4330 5911 7055 9322
0477 2501 3440 4379 5916 7121 9510
0685 2512 3467 4451 5934 7509 9513
0861 2559 3514 4582 6145 7657 9602
0939 2583 3623 4585 6146 7759 9778
1118 2627 3720 4598 6211 8005 9872
1249 2650 3753 4609 6233 8414 9882
1312 2712 3772 4661 6283 8756
1367 2721 3792 4841 6500 8759
1536 3006 4007 5014 6506 8841
1563 3082 4092 5064 6629 8851
1804 3146 4114 5289 6641 8886

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:02/09/22

DAY - THANGAM SERIES Dr No:150
1st Prize Rs.100000/- 574864
2nd Prize Rs.7000/- 21632
3rd Prize Rs.3500/-
02642 18388 39051 40316 45034
46169 51969 77294 81710 82449
4th Prize Rs.200/-
2493 3790 4628 4793 5030 5658 6618
7146 8925 9886
5th Prize Rs.100/-
0891 3457 5399 6218 6793 7460 7813
7829 8122 9787
6th Prize Rs.50/-
0030 1583 3571 5035 6531 8310 9310
0153 1820 3659 5040 6816 8371 9371
0228 2027 3678 5277 6873 8593 9597
0248 2233 3708 5644 6995 8751 9634
0522 2521 3757 5675 7169 8786 9688
0544 2705 3847 5996 7249 8832 9739
0623 2812 3875 6013 7402 8869 9805
0769 2925 4077 6067 7538 8891 9806
0822 3153 4226 6263 7668 8915 9823
0883 3205 4248 6304 7682 8991 9854
0910 3219 4371 6418 7759 9002
0998 3363 4541 6448 7828 9017
1174 3364 4836 6477 7836 9048
1350 3529 4845 6493 7888 9241
1454 3533 4971 6505 8112 9292

DAY - VAIRAM SERIES Dr No:9
1st Prize Rs.50000/- 117132
2nd Prize Rs.7000/- 19217
3rd Prize Rs.3500/-
07285 16063 21080 39815 52115
66735 72397 76331 79112 82603
4th Prize Rs.200/-
0552 2609 3525 4012 4406 7047 8109
8447 9139 9180
5th Prize Rs.100/-
0280 2116 2709 3140 3213 5231 6148
6689 6934 8806
6th Prize Rs.50/-
0002 1388 3144 4516 5687 7432 9186
0083 1465 3465 4530 5836 7476 9300
0105 1535 3488 4647 5867 8001 9316
0192 1626 3688 4677 6198 8063 9526
0299 1864 3738 4735 6381 8064 9546
0428 1876 3758 4766 6522 8152 9679
0477 2159 3803 4869 6723 8364 9692
0603 2358 4018 4870 6813 8456 9743
0698 2399 4074 4879 6829 8494 9811
0703 2434 4090 4905 6950 8836 9999
0766 2659 4143 5060 6977 8862
0951 2750 4182 5177 7079 8922
1165 2883 4197 5217 7263 8941
1250 2969 4216 5248 7291 9105
1269 3073 4320 5553 7369 9179

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:02/09/22

DAY - NALLANERAM SERIES Dr No:150
1st Prize Rs.50000/- 411770
2nd Prize Rs.7000/- 73959
3rd Prize Rs.3500/-
16572 32358 41754 47559 50421
66154 68950 86333 89719 94723
4th Prize Rs.200/-
0873 1062 1356 3248 3377 3560 6270
7956 9220 9717
5th Prize Rs.100/-
1389 2451 2731 3600 5056 5422 6605
6758 7200 8116
6th Prize Rs.50/-
0076 1105 2869 4256 5740 8111 9194
0172 1140 2932 4260 5759 8139 9213
0300 1241 3104 4270 5856 8283 9362
0369 1289 3173 4458 5964 8290 9396
0529 1332 3177 4485 5971 8471 9528
0634 1390 3411 4814 6168 8630 9580
0665 1440 3582 4909 6406 8658 9644
0705 1499 3719 4920 6789 8731 9670
0718 1657 3835 4967 6845 8749 9733
0756 1687 3954 5316 7403 8751 9937
0886 2109 4000 5346 7541 8762
0922 2378 4007 5478 7555 8779
0945 2392 4136 5608 7621 8833
1084 2842 4185 5653 7680 8994
1096 2866 4191 5667 8026 9072

DAY - MANI SERIES Dr No:9
1st Prize Rs.50000/- 664396
2nd Prize Rs.7000/- 88160
3rd Prize Rs.3500/-
12143 13496 20530 21603 35814
50130 79124 83570 88933 89037
4th Prize Rs.200/-
0702 2440 2886 3565 4003 4075 7218
8343 8832 9474
5th Prize Rs.100/-
1248 1883 2561 4067 6388 7761 7893
8133 9214 9439
6th Prize Rs.50/-
0087 1480 2816 4275 6423 7574 8990
0109 1622 2855 4456 6641 7752 9232
0191 2003 2948 4707 6707 7784 9269
0266 2028 2977 4913 6716 7795 9279
0416 2154 3147 4948 6737 7845 9473
0571 2161 3285 4952 6883 7974 9514
0637 2185 3319 5059 6892 8047 9578
0732 2191 3566 5195 6971 8064 9617
0787 2202 3766 5366 7290 8227 9932
0864 2235 3767 5653 7371 8446 9950
0916 2379 3854 5669 7477 8689
1079 2433 3885 5681 7480 8757
1174 2495 3983 5893 7482 8824
1338 2601 4261 6006 7511 8844
1438 2698 4262 6051 7572 8988

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:02/09/22

DAY - KUMARAN SERIES Dr No:150
1st Prize Rs.50000/- 145306
2nd Prize Rs.7000/- 55883
3rd Prize Rs.3500/-
15519 21539 24528 25704 30556
38559 48426 55355 58715 64947
4th Prize Rs.200/-
1018 1116 2449 3403 3895 4007 5185
5407 5957 6337
5th Prize Rs.100/-
0003 0810 1176 3358 5252 5499 6484
7792 9332 9895
6th Prize Rs.50/-
0055 1400 2594 4491 6470 7628 8847
0305 1482 2659 4514 6495 7654 8908
0350 1536 2933 4644 6567 7655 8924
0471 1692 2965 4838 6691 7675 8965
0579 1765 3114 4839 6745 7734 9157
0743 1883 3277 5112 6785 7738 9221
0789 1903 3306 5122 6971 7788 9588
0829 1972 3352 5303 7025 7897 9595
0850 2194 3464 5638 7053 7943 9732
0917 2296 3560 5679 7224 8042 9733
1086 2339 3719 5808 7276 8235
1227 2400 3796 5877 7280 8313
1249 2428 3837 6103 7341 8454
1316 2524 3984 6299 7398 8615
1395 2590 4239 6426 7407 8660

DAY - VISHNU SERIES Dr No:150
1st Prize Rs.50000/- 935338
2nd Prize Rs.7000/- 72269
3rd Prize Rs.3500/-
13090 23320 32664 44552 47466
48088 50755 69032 71386 77091
4th Prize Rs.200/-
0061 0172 1377 3228 3433 4732 5001
5698 8395 8737
5th Prize Rs.100/-
1020 2267 3200 5668 5845 7000 8386
8788 9495 9784
6th Prize Rs.50/-
0033 1281 2805 4019 5399 7190 9010
0281 1327 2874 4099 5551 7209 9046
0287 1390 3061 4221 5605 7357 9080
0300 1480 3131 4294 5674 7432 9161
0310 1529 3213 4315 5767 7597 9169
0314 1820 3251 4334 5814 7719 9304
0320 1883 3371 4400 5849 7912 9388
0332 1936 3473 4431 5924 8003 9489
0404 1989 3608 4487 5929 8310 9564
0406 2018 3630 4735 6072 8678 9709
0546 2237 3688 4840 6166 8704
0595 2268 3757 4960 6309 8741
0847 2380 3777 5099 6359 8798
0944 2455 3941 5240 6987 8846
1086 2674 3987 5261 7116 8886

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:02/09/22

SWARNALAXMI SERIES Dr No:150
1st Prize Rs.50000/- 514752
2nd Prize Rs.7000/- 47362
3rd Prize Rs.3500/-
14459 25295 25981 36322 47688
58835 69404 71727 82506 93105
4th Prize Rs.200/-
1899 2039 2049 3650 4577 6041 7859
8775 9041 9361
5th Prize Rs.100/-
0830 1386 2389 3183 4755 4802 5717
6217 8192 9016
6th Prize Rs.50/-
0106 1039 3362 4852 5995 7487 9005
0122 1069 3531 4895 6220 7562 9260
0285 1330 3591 4978 6358 7742 9340
0312 1373 3819 4985 6361 7759 9357
0353 1459 3848 5131 6469 7915 9386
0384 1837 4319 5413 6496 7932 9427
0471 1886 4364 5427 6685 8203 9497
0602 2374 4492 5543 6965 8287 9548
0670 2468 4496 5627 7145 8312 9781
0679 2534 4508 5685 7162 8359 9839
0734 2593 4552 5708 7170 8482
0758 2754 4655 5895 7266 8485
0902 2946 4705 5935 7370 8519
0910 3072 4769 5952 7446 8682
0925 3234 4828 5985 7454 8854

DAY - LION SERIES Dr No:9
1st Prize Rs.50000/- 357136
2nd Prize Rs.7000/- 92737
3rd Prize Rs.3500/-
13766 24630 35599 46261 57443
68334 79129 79829 81430 92388
4th Prize Rs.200/-
0556 0833 1895 3063 4805 5053 6632
8389 9446 9820
5th Prize Rs.100/-
0226 0744 0930 2468 2485 4663 6271
7868 9363 9781
6th Prize Rs.50/-
0054 1313 3181 4139 5927 7686 8969
0116 1319 3606 4222 6032 7719 9514
0181 1349 3615 4267 6054 7749 9531
0377 1372 3638 4472 6257 7761 9549
0430 1635 3679 4766 6280 7768 9580
0459 1667 3849 5082 6318 7840 9703
0583 1700 3881 5087 6601 7987 9786
0708 1724 3905 5147 6605 8154 9805
0886 1824 3912 5211 6629 8453 9911
0889 1964 3915 5450 6717 8555 9957
0895 2140 3934 5471 6935 8566
1038 2179 3958 5641 6989 8646
1039 2698 3979 5677 7176 8655
1220 2922 3981 5707 7216 8778
1228 2991 4128 5844 7412 8808

# పంటల విస్తీర్ణంలో 50 శాతం బీమా కవరేజీ

- ప్రీమియం మొత్తం హేతుబద్ధీకరణ
- రాష్ట్రం మొత్తానికి ఒక బీమా కంపెనీకే అవకాశం
- పిఎం ఫసల్ బీమా యోజనలో కీలక మార్పులు

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** మరింత మంది రైతులకు ప్రయోజనం కలిగించేలా ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనలో (పంటల బీమా పథకం) కీలక మార్పులు చేయాలని కేంద్రం ఆలోచన చేస్తోంది. ఈ విధంగా మార్పులు చేసిన ఈ పథకాన్ని 2023-24 వ్యవసాయ సీజను నుండి అమలు చేయనుంది. ఇందుకు అనుగుణంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో మార్పులు చేసేందుకు వ్యవసాయ మంత్రిత్వ శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఈ మార్పుల్లో భాగంగా మొత్తం పంటల విస్తీర్ణంలో బీమా కవరేజిని 50 శాతానికి పెంచే దిశగా కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ చర్యలు చేపట్టింది. అలాగే ప్రీమియం మొత్తాన్ని హేతుబద్ధీకరించడంతో పాటు, మరిన్ని కంపెనీలను భాగస్వామ్యం చేయడమే ధ్యేయంగా ఏర్పాట్లు చేస్తోంది. ఫసల్ బీమా పథకంలో పాల్గొంటున్న బీమా కంపెనీల సంఖ్య క్రమంగా తగ్గుతున్న నేపథ్యంలో వాటిని మరింతగా పెంచి, పోటీ తత్వాన్ని పెంచాలని భావిస్తున్నట్లు సంబంధిత అధికారుల ద్వారా తెలియవచ్చింది. ఎక్కువ బీమా కంపెనీలు పాల్గొంటే అంతగా వారి మధ్య పోటీ ఏర్పడి ప్రీమియం రేటు తగ్గేందుకు అవకాశం కలుగుతుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం ఫసల్ బీమా యోజన పథకంలో పాల్గొంటున్న కంపెనీలు తగ్గిపోతుండడంతో గట్టి పోటీ లేకపోవడమే కాకుండా, ప్రీమియం రేటు కూడా పెరుగుతుండటం వీలు కల్పించినట్లవుతుందని లెక్క కడుతోంది. 2019-20 సంవత్సరంలో పంటల బీమా పథకంలో 18 బీమా కంపెనీలను ఎంప్యానల్ చేయగా, ప్రస్తుత 2022-23 సంవత్సరానికి వచ్చే సరికి వీటి సంఖ్య 8కి తగ్గిపోయింది. అంతేకాకుండా ప్రకృతి వైపరీత్యాలు, తెగుళ్ల వంటి వాటితో పంటలకు నష్టం వాటిల్లి క్లముల రేషియో ఎక్కువగా ఉంటోంది. ఈ నేపథ్యంలో ఎంప్యానల్ అయిన బీమా కంపెనీలు ఈ పథకం నుండి వైదొలుగుతున్నాయి. మరోపక్క పోటీ లేకపోవడంతో మిగిలిన అతి కొద్ది బీమా కంపెనీలు ప్రీమియంను భారీగా పెంచుతున్నాయి. దీనికి తగినట్లుగా గత ఏడాది పంట నష్టాలు కూడా తక్కువగా నమోదు కావడంతో మిగిలిన బీమా కంపెనీలకు భారీగా లాభాలు వచ్చాయి. దీన్ని దృష్టిలో పెట్టుకుని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారులు ఇందులో మార్పులు తెస్తున్నారు. అయితే రాష్ట్రం మొత్తానికి ఒక బీమా కంపెనీ ఉంటుంది. విపత్తులతో జరిగే నష్టానికి, కోతల తర్వాత జరిగే నష్టానికి పొలం స్థాయిలో అంచనా వేస్తారు.

## 44 మంది ప్రముఖులకు తెలుగు విశ్వవిద్యాలయ కీర్తి పురస్కారాలు

**హైదరాబాద్ (నాంపల్లి), సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉభయ తెలుగు రాష్ట్రాల్లో తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియల్లో విశేష సేవలందించిన 44 మంది ప్రముఖులను 2019 సంవత్సరానికిగాను తెలుగు విశ్వవిద్యాలయ ప్రతిష్ఠాత్మక "కీర్తి పురస్కారం"లను శుక్రవారం ప్రకటించింది. విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు అధ్యక్షతన ఏర్పాటైన నిపుణుల సంఘం ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రముఖులను పురస్కార గ్రహీతలుగా ఎంపిక చేసింది. కీర్తి పురస్కారాలకు ఎంపికైన వారిలో పి.వి.మనోహరరావు ఆధ్యాత్మిక సాహిత్యం, బాలాంత్రపు వెంకటరమణ ప్రాచీన సాహిత్యం, గన్నబ కృష్ణమూర్తి సృజనాత్మక సాహిత్యం, రామగిరి శివకుమార్ కాల్పనిక సాహిత్యం, వి.రామాంజనేయకుమారి అనువాద సాహిత్యం, గడపల్లి అశోక్ బాలసాహిత్యం, కవిరాజు వచన కవిత, బి.రామలు తెలుగుగేయం, డా. ఎన్.నరసింహారెడ్డి పద్యరచన, డా. వి.రంగాచార్య పద్యరచన, కె.రాంరెడ్డి కథ, పి.ఎస్.నారాయణ నవల, వై.వి.ఎల్.ఎస్.శాస్త్రి హాస్యరచన, జి.వెంకటరామకృష్ణారావు జీవితచరిత్ర, ఎం.చిన్నయ్య వివిధప్రక్రియలు, వి.నర్సింగరావు నాటకరచన, డి.బాలశేఖరరావు జనరంజక విజ్ఞానం, ఎస్.నాగేంద్రశర్మ పరిశోధన, పి.రవిచంద్ర పత్రికారచన, పి.కోదండ రామయ్య భాష, ఆచార్య ఎం.సంపత్‌కుమార్ సాహిత్య విమర్శ, ముక్కాయపల్లి శ్రీదేవి అవధానం, విజయలక్ష్మీశర్మ లలితసంగీతం, డి.సు లోచనాదేవి శాస్త్రీయ సంగీత విద్వాంసురాలు, ఎ.రమాదేవి జానపద గాయకురాలు, జి.నారాయణ జానపద కళలు, డా. సావిత్రి సాయి ఉత్తమ రచయిత్రి, రూప్సీ కె.వి.కుమారి ఉత్తమ రచయిత్రి, బి.హైమ వతి ఉత్తమనటి, వి.నారాయణ ఉత్తమనటుడు, ముట్నూరి కామేశ్వరరావు నాటకరంగ కృషి, డా. బి.కుమార స్వామి ఆంధ్రనాట్యం, డా. వసుమతి శేషబాలు కూచిపూడి నృత్యం, డా. సి.వీరేందర్ వ్యక్తిత్వవికాసం, ఎస్.వెంకటసుబ్బయ్య హేతువాద ప్రచారం, ప్రొఫెసర్ రమామేల్కోటే మహిళాభ్యుదయం, ఎ.పుల్లయ్య గ్రంథాలయ సమాచార విజ్ఞానం, ఎం.సైదానాయక్ గ్రంథాలయకర్త, రఘుశ్రీ సాంస్కృతిక సంస్థ నిర్వహణ, వి.మాధవరావు ఇంద్రజాలం, నర్సిం, కార్టూనిస్ట్, డా. ఆర్.మదనా చార్యులు జ్యోతిషం, డా. రాజ్‌మహ్మద్ ఉత్తమ ఉపాధ్యాయుడు, ప్రొఫెసర్ గీతాకృష్ణమాచారి చిత్రలేఖనంలు ఉన్నారు. త్వరలో నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యా లయంలో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో పురస్కార గ్రహీతలను 5,116 రూపాయల నగదు, కీర్తి పురస్కారంతో ఘనంగా సత్కరిస్తామని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య భట్టు రమేష్ తెలిపారు.

## టిఆర్ఎస్ నేత తమ్మినేని కృష్ణయ్య హత్యకేసులో

# కోర్టులో లొంగిపోయిన నిందితులు తమ్మినేని కోటేశ్వరరావు, నాగయ్య

**ఖమ్మం-క్రైం, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** ఆగస్ట్ 15న నగర శివారు ప్రాంతమైన తెల్దారుపల్లిలో టీఆర్ఎస్ నాయకులు తమ్మినేని కృష్ణయ్యను కొందరు కాపుకాసి అతని ఇంటి సమీపంలో అత్యంత కిరాతకంగా వేటకొడవళ్లతో నరికి చంపారు. కాగా కృష్ణయ్య కొడుకు నవీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ పోలీసులు తమ్మి నేని కోటేశ్వరరావును ఏ1 నిందితుడిగా చూపిస్తూ మరో 9మందిపై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేశారు. అనంతరం వారిని పట్టుకునేందుకు నాలుగు బృందాలుగా ఏర్పడి ఇరు తెలుగు రాష్ట్రాల్లో గాలింపు చర్యలు చేపట్టారు. అది అలా ఉండగా గతనెల 19న ఎనమిది మందిని నిందితులుగా పేర్కొంటూ ఖమ్మం పోలీసులు వారిని కోర్టులో హాజరుపరిచారు. ఈ నేపథ్యంలో ఎఫ్.ఐ.ఆర్‌లో ఏ1గా ఉన్న కోటేశ్వరరావును రిమాండ్ రిపోర్టులో కనీసం పరారీలో ఉన్నట్లు కూడా చూపించకుండా ఏకంగా అతనిపేరే తీసివేశారు. దీంతో పోలీస్ శాఖ పలు ఆరోపణలు ఎదుర్కొని సామాన్య ప్రజలలో సైతం విశ్వాసాన్ని కోల్పోయే పరిస్థితి నెలకొంది. దీంతో అప్రమత్తమైన పోలీసు ఉన్నతాధికారులు దిద్దుబాటు చర్యలకు శ్రీకారం చుట్టారు. దీంతో తమ్మినేని కోటేశ్వరరావును ఏ9గా, నాగయ్యను ఏ10గా చూపించి లోతైన విచారణ చేపడతామని తెలిపారు. కాగా పరారీలో ఉన్న కోటేశ్వరరావు, నాగయ్యలకోసం విస్తృతమైన గాలింపు చర్యలు చేపట్టారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనే కాక పక్కరాష్ట్రాలైన తమిళనాడు, మహారాష్ట్ర, కర్నాటక, గోవాలో సైతం గాలింపు చర్యలు చేపట్టారు. ఐతే వీరందరి కళ్లుకప్పి నాటకీయ పరిణా మాల మధ్య తమ్మినేని కోటేశ్వరరావు, నాగయ్యలు శుక్రవారం ఖమ్మం కోర్టులో సరెండర్ అయ్యారు. దీంతో అక్కడ ప్రజలు గుమ్మిగూడటంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. తమ్మినేని కోటేశ్వరరావు తరుపున న్యాయవాది తన క్లైంట్‌కు హత్యకు ఎటువంటి సంబంధం లేదని, కావాలనే రాజకీయాల దృష్ట్యా తన క్లైంట్‌ను పోలీసులు కస్టడీలోకి తీసుకొని విచారించే యత్నం చేస్తున్నారని కోర్టుకు తెలిపారు. కాగా కోర్టు ఇరువురి వాదనల అనంతరం కోటేశ్వరరావు, నాగయ్య లను జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు.



## వానాకాలంలో 1.28 కోట్ల ఎకరాల సాగు

### అత్యధికంగా 58.28 లక్షల్లో వరి సాగులో మెదక్ టాప్

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రస్తుత వానాకాలం సీజనులో ఇప్పటి వరకూ 1 కోటి 28 లక్షల 20 వేల 698 ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి. వీటిలో అత్యధికంగా వరి పంట సాగు చేశారు. రాష్ట్రం మొత్తం మీద 58 లక్షల 28 వేల 686 ఎకరాల్లో వరి నాట్లు పడ్డాయి. రాష్ట్ర వ్యాప్తంగా 45 లక్షల ఎకరాలోలన వరి నాట్లు వేయాలని వ్యవసాయ శాఖ నిర్దేశించగా, అంతకంటే 13 లక్షల 28 వేల ఎకరాల్లో ఎక్కువగా సాగైంది. రెండో అతి పెద్ద పంటగా పత్తి 48 లక్షల 95 వేల 905 ఎకరాల్లో వేశారు. అయితే అంతర్జాతీయంగా మార్కెట్‌లో రికార్డు స్థాయిలో ధరలు పలుకుతుండడంతో ఈ వానాకాలం సీజనులో రాష్ట్ర వ్యాప్తంగా 70 నుండి 75 లక్షల ఎకరాలలో పత్తిని సాగు చేయాలనే లక్ష్యంతో ఉన్నా అది నెరవేర లేదు. పైగా గత ఇదే సీజనులో ఇప్పటి వరకూ సాగైన పత్తి కంటే 1 లక్షా 75 వేల ఎకరాలు తక్కువగా సాగు కావడం విశేషం. అలాగే 6 లక్షల 5 వేల 954 ఎకరాల్లో మొక్కజొన్న, 5 లక్షల 55 వేల 20 ఎకరాల్లో కంది పంటలు వేశారు. కాగా మెదక్ జిల్లాలో 133 శాతం మేర పంటలు సాగు అయి రాష్ట్రంలోనే టాప్‌లో నిలిచింది. అన్ని పంటలూ కలిపి ఈ జిల్లాలో వానాకాలం సాధారణ సాగు విస్తీర్ణం 2 లక్షల 55 వేల 521 ఎకరాలు కాగా అంతకు మించి 3 లక్షల 40 వేల 568 ఎకరాల్లో సాగు చేశారు. కాగా 132 శాతంతో మహబూబాబాద్ జిల్లా రెండో స్థానంలో ఉంది. ఈ జిల్లాలో సాధారణ సాగు విస్తీర్ణం 3 లక్షల 5 వేల 249 ఎకరాలు కాగా, 4 లక్షల 2 వేల 134 ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి.

## ఎసిబికి చిక్కిన భూపాలపల్లి ఎస్ఐ నరేష్

### రూ. 25 వేలు లంచం తీసుకుంటూ దొరికిన ఎస్సై



ఎస్ఐ నరేష్

**భూపాలపల్లి, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో రూ. 25 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు ఎస్ఐ పట్టుబడిన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. భూపాలపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎస్ఐ-1గా పనిచేస్తున్న ఇస్లావత్ నరేష్ శుక్రవారం మహాదేవ్ పూర్‌కు చెందిన ఉదయ్‌కుమార్ నుండి రూ. 25 వేలు తన ప్లాటులో తీసుకోగా మాటు వేసిన ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ హరికుమార్ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. భూపాలపల్లి పట్టణ ఎస్ఐ ఇస్లావత్ నరేష్ శుక్రవారం మహాదేవ్‌పూర్‌కు చెందిన ఉదయ్‌కుమార్ నుండి రూ. 25 వేలు లంచం తీసుకోగా రెడ్ హాండెడ్‌గా పట్టుకోవటం జరిగిందని వెల్లడించారు. మహాదేవ్‌పూర్‌కు చెందిన ఉదయ్‌కుమార్‌కు చెందిన ఒక పంచాయతి విషయంలో రూ. 75 వేలు చెల్లిస్తే సెటిల్ చేస్తామని ఎస్ఐ నరేష్ చెప్పగా శుక్రవారం రూ. 25 వేలను ఎస్ఐ ప్లాట్‌లో అందజేయగా మాటు వేసిన ఏసీబీ అధికారులు పట్టుకున్నట్లు వెల్లడించారు. కాగా ఈ విషయంలో విచారణ చేపడుతున్నామని పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని డీఎస్పీ హరికుమార్ విలేకరులకు తెలిపారు. ఇదిలా ఉండగా ఎస్ఐ నరేష్ ఏసీబీకి లంచం తీసుకుంటూ అడ్డంగా దొరకటం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

## సంప్రదాయ దుస్తుల్లో తెలుగు ఆడపడుచులా అందాలనటి జాన్వీకపూర్

### స్నేహితురాలితో కలసి వెంకన్న దర్శనం



**తిరుమల,సెప్టెంబరు 2ప్రభాత వార్తప్రతినిధి:** బాలీఉడ్ అందాలనటి జాన్వీకపూర్ సాంప్రదాయదుస్తులు ధరించి అచ్చమైన తెలుగు ఆడపడుచులా లంగాఓణిలో శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆమె తన స్నేహితురాలితో కలసి శుక్రవారం ఉదయం ఆలయంలోనికి చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శ నాల సమయంలో జాన్వీకపూర్ ఆనందనిలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. రంగ నాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. దర్శనా నంతరం ఆలయం వెలుపలకు వచ్చిన జాన్వీకపూర్‌ను చూసేందుకు భక్తులు, అభిమానులు ఉత్సాహంచూపారు. ఆమెతో సెల్ఫీలు తీసుకునేందుకు ఎగ బడ్డా రు. అయితే ఆమె తన స్నేహితురాలితో కలసి వేగం గా కారు ఎక్కివెళ్లిపోయారు. దివంగత శ్రీదేవిలాగే ఏడుకొండల వెంకటేశ్వరస్వామిపట్ల జాన్వీభక్తివిశ్వాసాలుతో వ్యవహరిస్తారు. సహజంగానే జిమ్‌సూట్ దుస్తుల్లో కనిపించే జాన్వీ అందుకుభిన్నంగా స్వామిచెంత సాంప్రదాయదుస్తుల్లో కనిపిం చడం ప్రత్యేకత.

## గ్రూప్-2, 3 నోటిఫికేషన్లపై టిఎస్‌పిఎస్‌సి సమావేశం

### త్వరలో నోటిఫికేషన్ల జారీకి ప్రణాళిక

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 663 గ్రూప్-2 పోస్టులు, మరో 1373 గ్రూప్-3 పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం అనుమతించిన నేపథ్యంలో తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) ఉద్యోగాల భర్తీకి అవకాశం ఉన్న శాఖాధిపతులతో శుక్రవారం సమావేశం నిర్వహించింది. టీఎస్‌పీఎస్‌సీ ఛైర్మన్ బి జనార్దన్‌రెడ్డి, కార్యదర్శి అనితా రామచంద్రన్ వివిధ శాఖల హెచ్‌వోడీలతో నాంపల్లిలోని కమిషన్ కార్యాలయంలోని ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రూప్-2లో ఉన్న 663 పోస్టుల్లో ఫైనాన్స్, జీఏడీ, లేబర్ అండ్ ఎంప్లాయిమెంట్, లా డిపార్ట్‌మెంట్, లెజిస్లేటివ్ సెక్రటేరియట్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్, పంచాయత్ రాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్, రెవిన్యూ శాఖలున్నాయి. గ్రూప్-3లో ఉన్న 1373 పోస్టులు 50 శాఖల్లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇండెంట్‌ను పంపించడం.. ముఖ్యమైన ఖాళీల వివరాలను సమర్పించడంలో ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో హెచ్‌వోడీలకు వివరించారు. అలాగే ఇండెంట్ ఇచ్చే సమయంలో సర్వీస్ రూల్స్, అమిడ్‌మెంట్స్, క్లారిఫికేషన్స్, రోస్టర్స్, క్యారీ ఫార్వార్డ్ ఖాళీలు, అర్హతలు తదితర వాటిపై పూర్తి సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా ఇండెంట్స్‌ను ఇవ్వాలని తద్వారా కమిషన్ కూడా త్వరగా నోటిఫికేషన్లను జారీ చేయడానికి వీలుంటుందని అధికారులకు కమిషన్ ఛైర్మన్, కార్యదర్శి సూచించారు.

## నేడు పిజి ఈసెట్-2022 ఫలితాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** పీజీ కోర్సులైన ఇంజనీరింగ్, టెక్నాలజీ, ఆర్కిటెక్చర్, ఫార్మసీలో ప్రవేశాలకోసం నిర్వహించిన పీజీ ఈసెట్-2022 ఫలితాలను నేడు(శనివారం) విడుదల చేయనున్నారు. సాయంత్రం 4 గంటకు తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ డి రవీందర్ ఫలితాలను విడుదల చేయనున్నారు. పీజీ ఈసెట్-2022 పరీక్షను ఆగస్టు2 నుంచి 5 వరకు రెండు సెషన్‌లలో నిర్వహించినట్టు పీజీ ఈసెట్-2022 కన్వీనర్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షను ఆన్‌లైన్‌లో హైదరాబాద్‌లో 5 సెంటర్లలో.. వరంగల్‌లో 7 సెంటర్లలో నిర్వహించినట్టు తెలిపారు. పరీక్షకు 12,592 మంది హాజరైనట్టు చెప్పారు.

## బిసి యువతకు విదేశీ విద్య కోసం ప్రభుత్వం అండ

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** వెనుకబడిన తరగతులలో విద్య, సామాజిక పరంగా ఉన్న అసమానతలను రూపుమాపడానికి ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావు నాయకత్వంలోని ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్, ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్, హాస్టల్లు, గురుకులాలను ఏర్పాటు చేసి ప్రోత్సాహం అందిస్తోంది. సమాచార శాఖ శుక్రవారం ఒక ప్రకటనలో వీటికి సంబంధించి వివరాలను వెల్లడించింది. వీటితోపాటు, విదేశాల్లో ఉన్నత విద్య కలలను సాకారం చేసే దిశగా విదేశీ విద్యానిధి పథకాన్ని అమలు చేస్తోంది. 2016లో ప్రారంభించిన ఈ పథకం బిసి, ఇబిసి విద్యార్థులకు అమెరికా, బ్రిటన్, కెనడా, సింగపూర్ తదితర దేశాల్లో మాస్టర్, పిజి, పిహెచ్‌డి కోర్సులను చదివేందుకు సాయం అందిస్తోంది. ఒక్కో విద్యార్థికి 20 లక్షల రూపాయల మేర ప్రతీ ఏడాది 300 మందిని ఎంపిక చేస్తున్నారు. వీటిలో 15 సీట్లు ఇబిసికు కేటాయిస్తున్నారు.

## ఉపాధ్యాయుల క్రమబద్ధీకరణ తర్వాతే రిక్రూట్‌మెంట్

### ప్రభుత్వానికి ఖాళీల వివరాలను పంపించాం: పాఠశాల విద్య డైరెక్టర్ శ్రీదేవసేన

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో ఉపాధ్యాయుల క్రమబద్ధీకరణ కార్యక్రమం కొనసాగుతోందని.. అది పూర్తి కాగానే ఉపాధ్యాయుల రిక్రూట్‌మెంట్ చేపట్టే అవకాశం ఉందని పాఠశాల విద్య డైరెక్టర్ శ్రీదేవసేన తెలిపారు. రాష్ట్రంలో ఉపాధ్యాయుల ఖాళీల వివరా లను ఇప్పటికే ప్రభుత్వానికి సమర్పించామని.. అయితే 317 జీవో మేరకు క్యాడర్ స్ట్రెంత్ ఆధారంగా మార్పులు జరిగే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ఉపాధ్యాయుల నియామకం కోసం టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్(టీఆర్‌టీ) నిర్వహణ కోసం ఇప్పటికే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌తో ఒక దఫా చర్చించినట్టు తెలిపారు. రాష్ట్రంలో ఆగస్టు 1 నుంచి 10 వరకు జరిగిన 10వ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల్లో 79.82 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.

అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలను పాఠశాల విద్య డైరక్టర్, ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ కృష్ణారావుతో కలిసి శుక్రవారం పాఠశాల విద్య కమిషనర్ కార్యాలయంలో విడుదల చేశారు. ఎస్ఎస్‌సీ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను ఆగస్టు 1 నుంచి 10 వరకు నిర్వహించినట్టు తెలిపారు. అనంతరం ఆగస్టు 16 నుంచి 18 వరకు మూల్యాంకనం నిర్వహించినట్టు చెప్పారు. పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 55,663 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 48,167 మంది పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షలకు హాజరైన వారిలో 38,447 మంది ఉత్తీర్ణులైనట్టు చెప్పారు.

ఉత్తీర్ణులైన వారిలో 78.42 శాతం .. బాలికల ఉత్తీర్ణత శాతం 82.21 శాతంగా ఉందన్నారు. బాలుర కంటే బాలికల ఉత్తీర్ణత శాతం 3.79 శాతం అధికంగా ఉందన్నారు. సిద్దిపేట జిల్లా97.99 శాతంతో స్టేట్‌లో మొదటి స్థానంలో ఉండగా.. కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా 53.11 శాతంతో చివరిస్థానంలో ఉంది.

ఫలితాలను 10 రోజుల లోపు పొందవచ్చన్నారు. రీకౌంటింగ్, రీవెరిఫికేషన్ కోసం నేటి(శనివారం) నుంచి 12 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. రీకౌంటింగ్ కోసం సబ్జెక్టుకు రూ. 500 చొప్పున, రీవెరిఫికేషన్ కోసం సబ్జెక్టుకు రూ. 1000 చొప్పున చెల్లించాలని తెలిపారు. రీవెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు సపరేట్‌గా రీకౌంటింగ్ కోసం దరఖాస్తు చేసుకోవల్సిన అవసరం లేదని తెలిపారు.

## శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో భద్రతకు ప్రాధాన్యత



### శ్రీవారి అభిషేకసేవలో ఎపి డిజిపి రాజేంద్రనాథరెడ్డి

**తిరుమల,సెప్టెంబరు 2ప్రభాత వార్త ప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామికి ఈనెల 27నుంచి మొదలుకా నున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో ప్రణాళిక బద్ధంగా భద్రతకు ప్రాధాన్యత నిస్తున్నామని, పోలీసుశాఖా పరంగా తీసుకోవాల్సిన అన్ని రకాల చర్యలు చర్చించినట్లు రాష్ట్ర డిజిపి కెవి రాజేం ద్రనాథరెడ్డి తెలిపారు. ఈ ఏడాది జరిగే దేవుని బ్రహ్మోత్సవాల్లో భక్తులకు అసౌ కర్యం కలగకుండా పోలీసు పరంగా అనుసరించాల్సిన వ్యూహం, గ్యాలరీల ప్రవేశ నిష్క్రమణ మార్గాలు వంటివాటితోబాటు ప్రముఖుల భద్రతకు మరింత పటిష్టంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. అంతేగాక వాహనసేవలు జరిగే రోజులు భారీగా తరలివచ్చే భక్తుల వాహనాలకు సరైన పార్కింగ్ సౌకర్యం కల్పించేందుకు కూడా స్థలాలు ఎంపికచేసి టిటిడి సహకా రంతో విజిలెన్స్ సెక్యూరిటీ విభాగంతో సమన్వయం చేసుకుని పనిచేస్తారన్నారు. తిరుమల ఆలయంతోబాటు తిరుపతి, తిరుమల మధ్య వున్న రెండు ఘాట్‌రోడ్ల లోనూ నిరంతరం తనిఖీలు, కూంబింగ్ చేసేలా సూచనలు చేశామన్నారు. బ్రహ్మోత్సవాల్లో మొదటిరోజు 27వతేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించేందుకు తిరుమలకు వస్తున్నందున మరింత భద్రతను కట్టుదిట్టం చేస్తామన్నారు. ప్రతి ఏడాదిలాగే ఈ సారి బ్రహ్మోత్సవాల సమయంలో చిన్నపిల్లలు, వృద్ధుల రక్షణకు చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు భేష్‌గా వున్నాయన్నారు. రోడ్డుప్రమాదాల నివారణ, నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని డిజిపి రాజేంద్రనాథరెడ్డి తెలిపారు.

## పోలీసు పహారాలో గణేష్ మండపాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా గణేష్ మండపాల వద్ద భారీ పోలీసు పహారా కొనసాగుతోంది. జంట నగరాలు, శివార్లలోనే మండపాలు ఎ క్కువగా వుండడంతో బందోబస్తు ఈ ప్రాంతంలోనే అధికంగా వుండడం గమనార్హం. మరోవైపు వినాయకచవితి ఉత్సవాలు మొదలై మూడు రోజులవడంతో శుక్రవారం నుంచి నిమజ్జనం సందడి కూడా ప్రారంభమయ్యింది. ట్యాంక్‌బండ్ సహా అనేకచోట్ల చెరువులు, కుంటల వద్ద శుక్రవారం నుంచి విగ్రహాలను ఆయా ప్రాంతాల ప్రజలు నిమజ్జనం చేయసాగారు. తెలంగాణలో ముఖ్యమైన పండగల్లో ఒకటిగా పేరొందిన వినాయక చవితి వేడుకలు ఈసారి మరింత శోభాయమానంగా సాగుతోంది. 11 రో జుల పాటు జరిగే ఈ వేడుకలకు జంట నగరాలతో పాటు రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో పోలీసు యంతాంగం భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది. ఉగ్రవాదులతో పాటు సంఘ విద్రోహకుల నుంచి ముప్పు వుందని నిఘా వర్గాల నుంచి అందిన సమాచారం మేరకు అన్ని మండపాల వద్ద పోలీసు పహారా ఏర్పాటు చేశారు. రాష్ట్ర వ్యాప్తం గా లక్షా పాతికవేలకుపైగా విగ్రహాలు ప్రతిష్టించినట్లు పోలీసులకు సమాచారం అందింది. అన్ని మండపాల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేయడంతోపాటు వీటిని సమీపంలోని పోలీసు స్టేషన్లకు అనుసంధానం అయ్యేలా చూశారు.

### ట్యాంక్‌బండ్ సహా అనేకచోట్ల శుక్రవారం నుంచి మొదలైన నిమజ్జనం

ప్రతీ మండపం వద్ద పోలీసులతో పాటు నిర్వాహకుల తరపున కొందరు వాలింటర్లు 24 గంటల పాటు పహారా వుండేలా చూడసాగారు. దేశంలోని ముఖ్యమైన గణపతి మండపాల్లో ఒకటైన ఖైరతాబాద్ వినాయకుడి వద్ద ధూంధాంగా పూజలు సాగుతున్నాయి. ఈ సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. గణేష్ వేడుకలను పురస్కరించుకుని చేబట్టిన భద్రతను ఉన్నతాధికారులు నిరంతరం సమీక్షిస్తున్నారు. జంట నగరాలలోని అన్ని ప్రాంతాలలో పోలీసు పహారా ఏర్పాటు చేశారు. సున్నిత, అతి సున్నిత ప్రాంతాలున్న పాతబస్తీలో మరింత మంది పోలీసులను మొహరించారు. పాతబస్తీపై పో లీసులు నిరంతరం నిఘా వుంచారు. జంట నగరాలలోని అని్న ప్రాంతాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసి వీటిని కొత్తగా అందుబాటులోకి వచ్చిన కమాండ్ కంట్రో ల్ కేంద్రానికి అనసంధానించారు. ఇక్కడి నుంచి అధికారులు ఏర్పాట్లను సమీక్షిస్తున్నారు. కాగా గణేష్ విగ్రహాల నిమజ్జనం మూడవ రోజు అంటే శుక్రవారం నుంచి మొదలవుతుండడంతో ఇందుకు అనుగుణంగా ట్యాంక్‌బండ్‌తో పాటు జంట నగరాలు, శివారు ప్రాంతాలలో చెరువులు కుంటల ఏర్పాట్లు చేశారు. గణేష్ విగ్రహాల నిమజ్జనం ఐదవ, ఏడవ, తొమ్మిదవ రోజున ఎక్కువగా జరగడం ఆనవాయితీ.

చివరగా 11వ రోజున భారీ విగ్రహాల నిమ జ్జనం ఎక్కువగా వుంటాయి. ఖైరతాబాద్ వినాయక విగ్రహం సహా నగరంలోని పెద్ద విగ్రహాలన్నీ అదేరోజున నిమజ్జనం అవుతాయి. కాగా నిమ జ్జనం కోసం ట్యాంక్‌బండ్‌తో పాటు అన్ని చెరువులు, కుంటల వద్ద విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. 11 రోజులపాటు సాగే ఈ వేడుకలకు ఎక్కడా ఎలాంటి అవాంతరాలు లేకుండా పోలీసులు ముందస్తు ఏర్పాట్లు చేశారు.

## కొత్తగూడెం గనికి ఉత్తమ పర్యావరణహిత మైనింగ్ అవార్డు

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్‌కు చెందిన కొత్తగూడెం ప్రాంతంలోని పివికె 5 ఇంక్లైన్ భూగర్భ గనికి జాతీయ స్థాయి ఉత్తమ పర్యావరణహిత మైనింగ్ అవార్డు లభించింది. ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ మైనింగ్ ఇండస్ట్రీ జనరల్‌బాడీ సమావేశం న్యూఢిల్లీలో శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర గనుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి అలోక్ టండన్ ఈ అవార్డును పివికె గని ఏజెంట్ బి రవీందర్, మేనేజర్ పాలడుగు శ్రీనివాస్ లకు అందచేశారు.

ఈ గనిలో పర్యావరణహిత చర్యలు తీసుకున్నం దుకు గుర్తింపుగా ఈ అవార్డును ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు. 1952లో ప్రారంభమైన ఈ గని సింగరేణి బొగ్గు ఉత్పత్తిలో కీలకపాత్ర పోషిస్తోంది. అంతేకాకుండా పర్యావరణ చర్యల్లో కూడా ముందుంది. ఈ నేపథ్యంలో ఈ అవార్డుకు ఎంపికైంది.


**డెట్స్ రికవరీ అప్పిల్లేట్ ట్రిబ్యునల్ కోల్‌కతా వారి సమక్షమున**

9, ఓల్డ్ పోస్టాఫీస్ స్ట్రీట్, 7వ అంతస్తు, కోల్‌కతా-700001

డైరీ నెం.84 ఆఫ్ 2019

(S.A. నెం.1304 ఆఫ్ 2017 నుండి ఉద్భవం)

ఎం.అశ్వినీకుమార్ మరియు ఇతరులు -అప్పిలెంట్లు

వర్సెస్

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు ఇతరులు -రెస్పాండెంట్లు

To,

iii) శ్రీ శ్రీధర్ భీమ్‌శెట్టి, తండ్రి బాలకిష్టయ్య భీంశెట్టి, డోర్ నెం.1-8-50/G, ప్లాట్ నెం.12, P.G. రోడ్, ఫుడ్ వరల్డ్ దగ్గర, కృష్ణానగర్ కాలనీ, సికింద్రాబాద్-500003.

v) షహీద్ ఖాన్, తండ్రి మొహమ్మద్ ఖాన్, ఇం.నెం.1-8-510/4, LBS నగర్, పాటిగడ్డ, సికింద్రాబాద్-500003.

vi) ఎన్.వి. రామరాజు, తండ్రి లేట్ అప్పలరాజు, ప్లాట్ నెం.21, ప్రశాసన్‌నగర్, రోడ్ నెం.72, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500093.

vii) M/s. S2 Tech.com ఇండియా ప్రై. లిమిటెడ్, బ్లాక్ నెం.8, 3వ అంతస్తు, వింగ్-1A, సైబర్ గేట్‌వే, హైటెక్ సిటీ, మాదాపూర్, హైదరాబాద్-500081. K.V. సత్యప్రసాద్ ప్రాతినిధ్యంలో

viii) బి.జగన్ మోహన్ రావు, తండ్రి పట్టాభి రామారావు, ప్లాట్ నెం.30, సాయిరాం నగర్, వైశాలినగర్, హైదరాబాద్-500079.

xi) అశోక్‌కుమార్, ప్లాట్ నెం.C-202, కేశవ్ దేల్ అపార్ట్‌మెంట్స్, ఇం.నెం.6-3-581, ఆనంద్‌నగర్ కాలనీ, ఖైరతాబాద్, హైదరాబాద్-500004.

xii) శ్రీమతి వై.వంత, భర్త ఎస్.అశోక్‌కుమార్, ప్లాట్ నెం. C-202, కేశవ్ దేల్ అపార్ట్‌మెంట్స్, ఇం.నెం. 6-3-581, ఆనంద్‌నగర్ కాలనీ, ఖైరతాబాద్, హైదరాబాద్-500004.

1. పై అప్పిలెంటు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్ అసెట్ అండ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 విభాగము 18 క్రింద Ld. ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ II హైదరాబాద్ వారి ఎదుట ఫిబ్రవరి 8, 2019 తేదీన S.A. నెం.1304 ఆఫ్ 2017న ఆర్డరు మరియు ఇతర ఉపశమనాలపై అప్పీలు చేసుకొని ఉన్నారు. కావున మీరు సెప్టెంబరు 06, 2022న ఉ.10.30 గం.లకు లేదా ట్రిబ్యునల్‌కు సౌలభ్యంగా గల తదుపరి సమయాన హాజరై మీ యొక్క రాతపూర్వక సమాధానాన్ని ఫైల్ చేయవలసిందిగా ఆదేశింపబడుచున్నారు.

2. ఒకవేళ, మీరు ఏవేని పత్రాలను ఫైల్ చేయదలచిన యెడల వాటిని రాతపూర్వక స్టేట్‌మెంట్‌తో జాబితా రూపంలో సమర్పించవచ్చును.

3. మీరు ట్రిబ్యునల్ ఎదుట హాజరయ్యే సమయంలో మీ యొక్క నమోదిత చిరునామా మరియు హాజరు మెమోలను వ్యక్తిగతంగా లేదా ప్లీడరు/న్యాయవాది ద్వారా హాజరు కావాల్సిందిగా సూచింపబడుతున్నారు.

4. ఒకవేళ, ఇందులో తెలుపబడిన రోజున మీరు హాజరు కాని పక్షంలో, మీ గైర్హాజరులో ప్రొసీడింగ్‌లు విచారించబడి తదనుగుణంగా సంకల్పించబడతాయి.

ఈ ట్రిబ్యునల్ యందు 25వ జులై, 2022న నా యొక్క సంతకం మరియు సీల్ ముద్రితం కాబడినది.

సం/- రిజిస్ట్రారు

డెట్స్ రికవరీ అప్పిల్లేట్ ట్రిబ్యునల్ కోల్‌కతా



**తెలంగాణ ప్రభుత్వం**

**బండ్లగూడ జాగీర్ మునిసిపల్ కార్పొరేషన్ వారి కార్యాలయం, రంగారెడ్డి జిల్లా.**

No.ME/E1/116/2022-23 **కొటేషన్ ప్రకటన** తేదీ:02.09.2022

బండ్లగూడ జాగీర్ మునిసిపల్ కార్పొరేషన్ యందు పింఛను ధృవపత్రాల పంపిణీ కోసం ఏజెన్సీ లు/కాంట్రాక్టర్ల నుండి సౌండ్ సిస్టమ్, కుర్చీలు, టెంట్ ఫ్లోర్ మ్యాట్, టేబుళ్ళు మొ॥ వాని కోసం ధరల స్వీకరణకుగాను కొటేషన్లు ఆహ్వానింపబడుచున్నవి. (1)కొటేషన్ సమర్పణ ప్రారంభ తేదీ: 03.09.2022న ఉ.10.00 గం.లు. (2) కొటేషన్ సమర్పణ ముగింపు తేదీ: 04.09.2022న సా.03.00గం.లు. వివరములు మరియు సందేహానివృత్తి కోసం మునిసిపల్ ఇంజనీరు, బండ్లగూడ జాగీరు మునిసిపల్ కార్పొరేషన్ వారిని అన్ని పనిదినములలో కార్యాలయ వేళలందు సంప్రదించవచ్చును. వివరములకు: 9121106496ను సంప్రదించగలరు.

DIPR.No.6327-PP/CL/Advt/1/2022-23 తేదీ:02.09.2022 సం/-.కమిషనరు, బండ్లగూడ జాగీరు మునిసిపల్ కార్పొరేషన్.

వార్త

పనిచేసేతత్వమూ, పనిపట్ల విశ్వాసమూ విజయానికి మూలకారణాలు.

–హెన్రీఫోర్డ్

# 'అర్థం' మూరెడు, 'వ్యర్థం' బారెడు


శక్తికి మించిన సహకారం కానీ, సహాయం కానీ, చివరకు కార్యక్రమాలు చేయడం అంతమంచిదికాదంటారు. మోయలేనిభారం తలకెత్తుకుంటే అసలుకే మోసం వచ్చే విషయం విస్మరించకూడదు. ఏదో ఒకటి, రెండు సందర్భాల్లో అయితే అర్థం చేసుకోవచ్చు. అభినందించవచ్చు. కానీ అదేపనిగా, ధ్యేయంగా ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకోకుండా అందినకాడికి అప్పుతెచ్చి ఇష్టానుసారంగా వెచ్చిస్తుంటే అది వ్యక్తికి కానీ, సంస్థకు కానీ, ప్రభుత్వానికి కానీ ఒకనాటికి చేతులెత్తక తప్పదు. దివాలాబాట పట్టక తప్పించుకోలేం. ఇదేమీ కొత్తవిషయం కాదు. ఎన్నో సంస్థలు, వ్యక్తులు, చివరకు ప్రభుత్వాలు ఒకనాడు దేదీప్యమానంగా వెలుగొంది ఆబాటలో నడిచి పతనావస్థకు చేరుకున్న ఉదాహరణలు కోకొల్లలు. అంతెందుకు పొరుగునున్న శ్రీలంక దేశాన్ని కూడా తాజా ఉదాహరణగా పేర్కొనవచ్చు. దివాలాకు సంకేతం ఆస్తులు అమ్ముకోవడం. అదొక దశ. అవికూడా ఆవిరైపోయిన తర్వాత చివరి అంకమే దివాలా. దివాలా అనేది వ్యక్తి విషయంలో తీవ్రంగా పరిగణిస్తారు. ఒకరకంగా సమాజ బహిష్కరణకు గురైనట్లే. దివాలాతీసిన వ్యక్తినికానీ, కుటుంబాన్ని కానీ సమాజం ఎలా చూస్తుందో వేరే చెప్పక్కర్లేదు. దేశంలో అనేక రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న కార్యక్రమాలు, ఎన్నికలప్పుడు చేస్తున్న వాగ్దానాలు, వాటి అమలుకు వెచ్చిస్తున్న నిధులు, వస్తున్న ఆదాయం, చేస్తున్న అప్పులు, ఆ అప్పులకు కడుతున్న వడ్డీలను పరిగణనలోకి తీసుకుంటే ఆందోళన కలగకతప్పదని ఆర్థికనిపుణులే అభిప్రాయపడుతున్నారు. ఈ విషయంలో తాజాగా దేశ అత్యున్నత న్యాయస్థానాల్లో కూడా చర్చకు వచ్చింది. వాదనలు, ప్రతివాదనలు జరుగుతున్నాయి. ఏది ఉచితం, ఏది అనుచితం అనే మీమాంస కొనసాగుతున్నది. మనది సంక్షేమ ప్రభుత్వం. సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాల్సిందే. దారిద్ర్యరేఖకు దిగువనున్న లక్షలాది నిరుపేద, బలహీనవర్గాలకు చేయూతనివ్వాల్సిందే. వారికి అన్నిరకాల సహకారాలు అందించాల్సిందే. అందులో ప్రధానంగా విద్య, వైద్యం లాంటివి పూర్తిగా అందుబాటులో ఉంచాలి. ఇందులో మరో అభిప్రాయానికి తావులేదు. ప్రజాస్వామ్యవాదులు ఎవరూ దీనిని వ్యతిరేకించరు, వ్యతిరేకించరు కూడా. కానీ వారిపేరుమీద దోపిడీ మాటేమిటి? వారిని చూపి అనర్హులకు దేశవ్యాప్తంగా వేలాది కోట్ల రూపాయలు అప్పనంగా అప్పగించడం ఎంతవరకు సమంజసం? వేలాది కోట్ల రూపాయలు వడ్డీకి తెచ్చుకుంటున్న డబ్బును ఇలాదుర్వినియోగం చేయడం ఎంతవరకు న్యాయమో ఒక్కసారి పాలకులు మనసుపెట్టి ఆలోచించాలి. ఉదా హరణకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఈ ఏడున్నర దశాబ్దాల కాలంలో గ్రామీణాభివృద్ధిశాఖ దేశవ్యాప్తంగా కొన్ని లక్షల కోట్ల రూపాయలను నిరుపేదల అభ్యున్నతికి వెచ్చించారో? ఏ పద్దుకింద ఎన్నివేల కోట్ల రూపాయలు వెచ్చించారో అధికారులకే లెక్కలు దొరకని పరిస్థితి. దారిద్ర్యరేఖకు దిగువనున్న కోట్లాది కుటుంబాలను ఆదుకొని వారిని ఆ దుర్భర పరిస్థితి నుంచి దాటించామని అంకెలతోసహా ఆశాఖ లెక్కలు చెప్తున్నాయి. వారి లెక్కల ప్రకారం దేశంలో పేదరికాన్ని బాగా తగ్గించగలిగామని చెప్పుకుంటున్నారు. కానీ దేశవ్యాప్తంగా దారిద్ర్యరేఖకు దిగువనున్న వారికి అందించే తెల్లరేషన్‌కార్డుల సంఖ్య పెరిగిపోతున్నది. ఇంకా అనేక రాష్ట్రాల్లో లక్షలాది కుటుంబాలు ఈ కార్డుల కోసం ఏళ్లతరబడి ఎదురు చూస్తున్నాయి. అంటే ఈశాఖ లెక్కల ప్రకారం పేదల సంఖ్య అంతకంతకు పెరిగిపోతున్నది. గ్రామీణాభివృద్ధి శాఖ చెప్తున్న లెక్కలు కానీ, పౌరసరఫరాల శాఖ చెప్తున్న లెక్కలు రెండూ రికార్డుపరంగానే అందిస్తున్నాయి. అన్నీ ప్రభుత్వ విభాగాలే. ఇందులో ఏది సత్యం? ఏదిఅసత్యం? అనేది పాలకులకు తెలియందికాదు. ఈ కార్యక్రమం, ఆ కార్యక్రమం కాదు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల్లో రాను రాను దళారుల పాత్ర పెరుగుతున్నది. దాన్ని నియంత్రించేందుకు పాలకులు కొన్ని ప్రయత్నాలు చేస్తున్నా నేరుగా లబ్ధి దారులకు అందే ఏర్పాట్లు చేస్తున్నా శతకోటిదరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు రకరకాల మార్గాల్లో దళారుల ప్రమేయం పెరిగిపోతున్నది. ఇక పథకాల మీద పథకాలు ప్రకటించడం, వాటిని అమలు చేసేందుకు ఖర్చులు పెరిగిపోతున్నాయి. మరొకపక్క పొదుపు అనేది చాలా ప్రభుత్వాలు మరిచిపోయాయి. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక పరిస్థితి పిట్టనుకొట్టా పొయ్యిలో పెట్టా అన్నట్లుగా తయారైంది. పైకి ఎన్ని చెప్పుకున్నా, మరెంత గంభీరంగా ఉన్నా చాలా రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. పన్నుల మీద పన్నులు పెంచు తున్నారు. అయినా పాలకులు చేస్తున్న వాగ్దానాలను అమలు చేయాలంటే ఇవేమీ సరిపోవడం లేదు. మరొకపక్క నిర్మాణాత్మక పథకాలకు నిధుల కొరత ఏర్పడి పనులు నత్తనడక నడుస్తున్నాయి. గతంలో కూడా ఆలోచనా రహితంగా ప్రవేశపెట్టిన పథకాలు ప్రయోజనం కంటే అప్పుల భారాన్ని పెంచాయి. ఇప్పటికైనా పాలకపెద్దలు కళ్లుతెరవాలి. అనర్హులను ఏరివేయగలిగి, దళారులను దరిచేరనివ్వకుండా ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకొని ఇదేడబ్బుతో మరింత మంది నిరుపేదలకు సహాయ సహకారాలు అందించవచ్చు. అలాగే అవకతవ కలను అరికట్టకుండా ఎన్నివేల కోట్ల రూపాయలు అప్పుతెచ్చినా మరెన్ని వేల కోట్ల రూపాయలు పన్నుల రూపంలో ప్రజలపై భారం వేసినా ఈ అప్పుల ఊబి నుండి బయటపడడం కష్టం.

పట్టణాల శోభ ఎక్కడైనా ఒక్కటే. ప్రకృతి అందాలే పల్లెకో విధంగా పరిమళిస్తుంటాయి.



తిరుక్కురళ్

మనం ఉన్నత లక్షణాలు కలిగి ఉంటే సరిపోదు. వాటిని నిలబెట్టుకోవడానికి తగిన సామర్థ్యం కూడా కలిగి ఉండాలి.



సెయింట్ థెరిస్సా

## ప్రజావాక్కు

### అక్రమార్కులకు గుణపాఠం!

నోయిడా జంట సౌధాల కూల్చివేత అక్రమ నిర్మాణదారులకు గుణపాఠం కావాలి. స్థానిక పౌరులు పట్టువదలని న్యాయ పోరాటంఫలితంగా సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు ఈబహుళ అంతస్తుల భవనాలు నేలమట్టమయ్యాయి. గ్రామాల నుంచి నగరాల వరకు అక్రమార్కులు చెరువులను, పంట కాలువలను, రహదారులను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించి నిర్మించిన కట్టడాలపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నా వీటిపైకంటితుడుపు చర్యలుమాత్రమే తీసుకుంటున్నారు. పట్టణ ప్రణాళిక అధికారులు అక్రమ నిర్మాణాలను ప్రాథమిక దశలోనే కట్టడి చేయాలి. భవన నిర్మాణ నిబంధనల ఉల్లంఘనను నేరంగా పరిగణించాలి. నోయిడా స్ఫూర్తిని అందిపుచ్చుకుంటే జనావళికి మేలు జరుగుతుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### నాగరికత లేని నగర ప్రజలు

భారతదేశంలో విద్యార్థులకు ఎంసెట్, ఐఐటీలలో ర్యాంకులు రాక అటు తల్లిదండ్రుల ఒత్తిడి, సమాజంలో తలెత్తుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న విద్యార్థులు చాలా ఉన్నారు. ప్రతి మనిషి ఉన్నత హోదా, ఉన్నత ఉద్యోగం కొరకు ప్రయత్నించి విఫలం చెందితే మత్తు పదార్థాలకు అలవాటుపడి జీవితాలు నాశనం కాబడుతున్నాయి. విదేశీ నాగరికతకు అలవాటుపడి పబ్బులలో ఆడ, మగ, తేడా లేకుండా ప్రవర్తించడం మత్తులో స్త్రీలపై అఘాయిత్యాలకు పాల్పడటం జరుగుతుంది. చలన చిత్రాలు, టీవీ సీరియల్స్‌లలో నటించాలని కోరికతో నగరాలు చేరుకోవడం, అదృష్టం బాగుంటే నటిగా ఎదగడం లేకపోతే వ్యభిచార కూపంలో చేరి జీవితాలను పాడు చేసుకున్నవారు కూడాఉన్నారు. నేరప్రవృత్తి కలిగిచిత్రాలు, సీరియల్స్ చూడడం, శారీరక వాంచాలు తీర్చుకోవడం కోసం చెడుదారుల వైపు ప్రయాణిస్తున్న నగర జీవితాల్లో మార్పులు రావాలంటే ప్రజలు ధనవ్యామోహంలో పడకుండా ఆర్థిక అసమానతలు లేని వ్యవస్థ కోసం ప్రయత్నించాలి.

-లాకవత్ చిరంజీవి నాయక్, వరంగల్

### ప్రభుత్వ వైఖరి సరికాదు

రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశంపార్టీనిర్వహిస్తున్న అన్న క్యాంటీన్లను ఏదో ఒకసాకుతో ప్రభుత్వం అడ్డుకోవడం దుర్మార్గమని చెప్పాలి. క్యాంటీన్లను అడ్డుకోవడం ద్వారా ప్రభుత్వం పేదల నోటికాడి కూడుతీసినట్లే. పేదల కడుపుకొట్టి పాలకులు చరిత్రహీనులవుతారు. ఇలాంటి చేష్టలతోఏమి సాధించదలుచుకున్నారో పాలకులుఆత్మవిమర్శ చేసుకోవాలి.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### సమాజంలో మార్పు రావాలి

మన నాయకులు సామాజిక, ఆర్థిక, సాంకేతిక అంశాలపై అధ్యయనం చేసేందుకు అమెరికా, ఫ్రాన్సు, బ్రిటన్‌లు వంటి అభివృద్ధి చెందిన దేశాలకు విమానయానం చేస్తూ వినోదిస్తున్నారే తప్ప ఆయా దేశాలు తమ అభివృద్ధికి అనుసరిస్తున్న విధానాలను గ్రహించకుండా వక్రభాష్యం చెప్తుతూ అవి తమ సంస్కృతికి సరిపడవంటూ నెపంవేస్తూ తమ రాజకీయ ప్రయోజనాల రక్షణకై వాటిని వ్యవస్థీకరించడానికి విముఖత చూపిస్తున్నారు. లింగవివక్షత లేని ఆయా దేశాలలో స్త్రీలు ఎంతో స్వేచ్ఛగా, స్వతంత్రులుగాపురుషులతో సమానంగా గౌరవప్రదంగా ప్రశాంతమైన జీవనాన్ని సాగిస్తున్నారు. తోడుగా ఆయా ప్రభుత్వాలు స్త్రీలను చిన్నచూపు చూసే వారికి కఠినమైన జైలుశిక్షలు విధించడం ద్వారా వారికి రక్షణ కల్పిస్తున్నారు కూడా. అందుకు భిన్నంగా అభివృద్ధి చెందుతున్నామని భావించే మన దేశంలో స్త్రీలు అస్వతంత్రులు.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

### విఫల నేతకు పగ్గాలా!

రాహుల్‌గాంధీ అధ్యక్షుడిగా ఉండగా కాంగ్రెస్‌పార్టీ చాలా రాష్ట్రాల్లో ఓటమి పాలైంది. గెలిచిన కొన్నిరాష్ట్రాలలో కూడా స్థానిక నాయకుల వల్లనే కాని రాహుల్‌గాంధీ ప్రచారం చేయడం వల్ల కాదు. ఇవికాక అసమ్మతి నేతలకారణంగా కాంగ్రెస్ ప్రభుత్వాలు పతనమవుతున్నా రాహుల్‌గాంధీ ఏమీ చేయలేకపోయారు. అసమ్మతి నాయకులను బుజ్జగించి దారిలోకి తెచ్చుకోలేకపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు పడకుండా ఆపలేకపోయారు. 2019 లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్‌ని గెలిపించలేకపోయారు. దాంతో ఈఅధ్యక్ష పదవికి రాజీనామాచేశారు. రాజకీయ నాయకుడిగా విఫలమైన రాహుల్‌గాంధీని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మరోసారి ఎన్నుకుంటే కాంగ్రెస్ మరింతగా పతనమవుతుంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ప్లాస్టిక్‌పై ఉక్కుపాదం మోపాలి

ప్లాస్టిక్ కవర్‌లపై పూర్తిస్థాయిలో ఉక్కుపాదం మోపవలసిన అవసరం ఉంది. ప్రస్తుతం ప్లాస్టిక్ కవర్‌ల వాడకం కొంత వరకు తగ్గినప్పటికీ కొన్ని షాపులలో ఇంకా ప్లాస్టిక్ కవర్‌లను యధేచ్ఛగా వినియోగిస్తున్నారు. పలుషాపులలో మా దగ్గర కవర్‌లు లేవు, మీరే ఇంటినుంచి సంచి తెచ్చుకోండి అని బోర్డు పెడుతున్నారు. ప్రజలు సైతం ప్లాస్టిక్ కవర్‌ల స్థానంలో బట్టబ్యాగులు, జ్యూట్ బ్యాగులను వినియోగిస్తే ప్లాస్టిక్ కవర్ వాడకం తగ్గుతుంది.

-షేక్‌అస్లాం షరీఫ్, శాంతినగర్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# 'మత్తు'ను ఉపేక్షిస్తే ఉపద్రవమే!

**ఈ మత్తు వ్యాపారం చేసేవారు కానీ, వినియోగించేవారు కానీ చట్టం నుంచి తప్పించుకోకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించే విషయంలో సంబంధిత అధికారులకు శిక్షణ ఇప్పించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో మత్తుపై ఉక్కుపాదం మోపేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయాలి. ఇందులో ఏమాత్రం జాప్యం చేసినా జాతి భారీమూల్యం చెల్లించక తప్పదు. ఈ యజ్ఞంలో బాధ్యతంతా పాలకులపైనే వదిలిపెట్టకుండా స్వచ్ఛందసంస్థలు, రాజకీయ పార్టీలు అందరూ కలిసికట్టుగా నడుంబిగించాల్సిన తరుణమిది.**

దామెర్ల సాయిబాబ

రాజకీయ నాయకులు వచ్చే ఎన్నికల గూర్చి ఆలోచిస్తే రాజనీతిజ్ఞులు భావితరాల గురించి మథనపడుతుంటారు. కాలానుగుణంగా చోటుచేసుకుంటున్న మార్పులు, అవసరాలను ఎదుర్కొని పరిష్కారాలవైపు ఎలా అడుగులు వేయాలని రాజనీతిజ్ఞులు ఆలోచిస్తుంటే, పరిష్కారంవైపు చూస్తూనే రాజకీయపరంగా ఎలా ప్రయోజనం పొందాలని రాజకీయనాయకులు తపన పడుతుంటారు. ఇదేదో ఇప్పటికిప్పుడు ప్రారంభమైందని చెప్పడం లేదు. ఏనాటి నుంచో ఉన్నా తమ వ్యూహాలు, అభిప్రాయాలను అప్పటి రాజకీయ నేతలు తమ అంతరంగాల్లోనే దాచుకొని విశాలహృదయంతో సమస్యల పరిష్కారం వైపు అడుగులిడుతున్నట్లు కన్పించేవారు. ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. అధికారపక్షంలో ఉన్నవారిని ఇబ్బంది పెట్టేందుకు ప్రతిపక్షనేతలు ప్రయత్నిస్తుంటే, అధికారంలో ఉన్నవారు ప్రతిపక్షంలో ఉన్నవారిని ఇరుకునపెట్టేందుకు ఏ అవకాశాన్ని విడిచిపెట్టడం లేదు. తెలంగాణలోనే కాదు, దేశవ్యాప్తంగా ఆమాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా మత్తుపదార్థాల వ్యాపారం రోజురోజుకు శృతిమించిపోతున్నది. ఈ వ్యాపారం, వినియోగాన్ని ఎలా ఉపయోగించుకోవాలని ఎవరికి వారు రాజకీయ కోణంలో ప్రయత్నం చేయడం దురదృష్టకరం. వాస్తవంగా చూసినా మాదకద్రవ్యాల వ్యాపారం ఇప్పటికిప్పుడు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరంభం కాలేదు. ఏనాటి నుంచో కొనసాగుతున్నది. కానీ రోజురోజుకు పెరిగిపోతున్నది. మెక్సికో కేంద్రంగా రకరకాల మార్గాల్లో అన్ని దేశాల్లోకి ప్రవేశిస్తున్నది. యేటా కొకైన్, బ్రౌన్‌షుగర్ లాంటి మాదకద్రవ్యాలు పదకొండు, పన్నెండు వందల కోట్ల టన్నుల వరకు ప్రపంచవ్యాప్తంగా సరఫరా అవుతున్నట్లు అనధికార అంచనాలను బట్టి తెలుస్తున్నది. లక్షలాది కోట్ల వ్యాపారానికి ఎగబాకింది, ఇంకా విస్తరిస్తూనే ఉంది. పెరిగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని అమ్మకాలు జోరందుకుంటున్నాయి. తాజాగా హైదరాబాద్ పోలీసులకు పెద్ద ముఠానే పట్టుబడింది. హైదరాబాద్ పోలీసు కమిషనర్ గురువారం విలేకరుల సమావేశం పెట్టి వివరాలు వెల్లడించారు. డార్క్‌నెట్ ద్వారా డ్రగ్స్ సరఫరా చేస్తున్న ముఠాలోని ఇద్దరు సరఫరాదారులతోపాటు ఆరుగురు ఏజెంట్లను ముప్పై మంది వినియోగదారులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేశారు. డార్క్‌వెబ్ ద్వారా దేశవ్యాప్తంగా ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని ఆర్డర్లు తీసుకొని క్రిప్టో కరెన్సీ ద్వారా లావాదేవీలు నిర్వహిస్తున్నారు. పోలీసులకు చిక్కకుండా విక్కర్ మీ యాప్, హాలిషాప్ లాంటి రకరకాల పేర్లతో డ్రగ్స్ వ్యాపారం నిర్వహిస్తున్నారు. డ్రగ్స్ వినియోగంలో విద్యార్థులే ఎక్కువగా ఉన్నారని కమీషనర్ వెల్లడించారు. కొరియర్ ద్వారా వస్తున్న కవర్లను తల్లిదండ్రులు పరిశీలించాలని ఆయన కోరారు. ఇప్పుడే కాదు గతంలో కూడా డ్రగ్స్ భారీఎత్తున కొన్ని కొరియర్ సంస్థల ద్వారా సరఫరా అవుతున్న విషయం బయటపడింది. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్‌గా అకున్ సబర్వాల్ ఉన్నప్పుడు వెలుగు చూసింది. కొరియర్ సంస్థలు ఖచ్చితంగా స్కానింగ్ యంత్రాలను ఏర్పాటు చేసి కవర్లలలో డ్రగ్స్ ఉంటే గుర్తించి తమ దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ఆదేశాలు పాటించకపోతే వారిపై కూడా చర్యలు తప్పవని హెచ్చరించారు. చాలా సంస్థలు నేటికీ వాటిని పాటించే పరిస్థితుల్లో లేవు. రోజూ హైదరాబాద్ నగరానికి సరాసరి పదిలక్షల కొరియర్లు వస్తుంటాయని వాటిన్నింటిని స్కానింగ్ చేయడం ఆచరణ సాధ్యమయ్యే పనికాదనే వాదననుకొట్టివేయలేం. ఒక్క హైదరాబాద్‌కో లేక తెలంగాణాకే కాదు ప్రపంచవ్యాప్తంగా డ్రగ్స్ వ్యాపారం ఈ కొరియర్ల ద్వారా విస్తరించింది. మత్తుపదార్థాల నేరాలకు సంబంధించి ఐక్యరాజ్యసమితి కార్యాలయం (యుఎన్‌ఓడీసీ) ఇటీవల వెలువరించిన నివేదిక ప్రకారం డార్క్‌నెట్ విపణుల్లో తొంభైశాతంపైగా విక్రయాలు డ్రగ్స్‌కు సంబంధించినవే. డార్క్‌నెట్‌లో మాదకద్రవ్యాల కొనుగోళ్లు దక్షిణాసియా అంతటా విస్తరించగా భారత్‌లో అంతకుమించి ఉన్నట్లు యుఎన్‌ఓడీసీ వెల్లడించింది. ఇటీవల కాలంలో ఆకాశమార్గాన తీసుకురావడంలో కొన్ని ఇబ్బందులు ఎదురుకావడం, పెద్దఎత్తున తరలించడం సాధ్యం కాకపోవడంతో సముద్రాలు, డార్క్‌నెట్ ద్వారా మత్తు

## ఒక్క మాట

పదార్థాల అక్రమరవాణా పెరిగినట్లు ఎన్‌సీబీ డైరెక్టర్ జనరల్ ఇటీవల వెల్లడించారు. ప్రభుత్వం నుంచి దాడులు, నిఘా పెరిగే కొద్దీ వారి నుంచి తప్పించుకునేందుకు ఈ మత్తుపదార్థాల వ్యాపారులు డార్క్‌నెట్‌ను ఆశ్రయిస్తున్నారు. అమెరికా, నెదర్లాండ్స్, పోలాండ్, ఇజ్రాయిల్, యునైటెడ్ కింగ్‌డమ్ తదితర దేశాల నుంచి డ్రగ్స్‌ను కొనుగోలు చేసి కొరియర్ సర్వీసులు, ఇండియన్ పోస్టల్ ద్వారా భారతదేశానికి రప్పిస్తున్నారు. వాటి కొనుగోలు కోసం బిట్‌కాయిన్‌లు వంటివాటిని ఉపయోగిస్తున్నారు. డార్క్‌వెబ్‌లో హెరాయిన్, ఎల్ఎస్‌డి వంటి సింథటిక్ డ్రగ్స్‌ను అధికంగా కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం. వాటిని అంత సులభంగా గుర్తించకుండా గుళికలు, పూసలు, బిళ్లలుగా మార్చి పాలపొడి, పౌడర్ డబ్బాల ద్వారా వాటిని భారత్‌కు తరలిస్తున్నారు. ఇతర దేశాల్లో ఎలాఉన్నా మన దేశంలో డ్రగ్స్ వ్యాపారం, వినియోగం చేస్తూ పట్టుబడినప్పుడు చేసే హడావిడి, శ్రద్ధ ఆ తర్వాత కేసును పరిశీలించి పరిశోధించి పటిష్టమైన సాక్ష్యాలతో కోర్టుల్లో రుజువు చేసి శిక్షలు వేయించడంలో దర్యాప్తు అధికారులు విఫలమౌతున్నారు. అందుకే పట్టుబడి నామమాత్రపు శిక్షలతో జైలుకు వెళ్లిన వారు సైతం బయటకువచ్చి అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. ఇప్పుడే కాదు గతంలో కూడా ఎన్నోసార్లు పెద్దఎత్తునే డ్రగ్స్ పట్టుబడింది. అప్పటిపోలీసు కమిషనర్ విలేకరుల సమావేశం పెట్టి కొందరిని అరెస్టు చేశామని, మరికొందరి ప్రముఖుల పేర్లు ఉన్నాయని, దర్యాప్తు జరుగుతుంది కనుక ఆధారాలు లభిస్తే వారిని కూడా వదిలిపెట్టబోమని ప్రకటించారు. అప్పుడు చాలామంది రాజకీయ నాయకుల పుత్రరత్నాల పేర్లు సినీప్రముఖులు, వారి సన్నిహితుల పేర్లు ప్రచారం జరిగాయి. మళ్లీ 2017లో బయటకు వచ్చిన డ్రగ్స్ వ్యాపారంలో పలువురు సినీ ప్రముఖుల పేర్లు బయట ప్రచారం జరిగింది. వారిలో కొందరు సెలబ్రెటీలు ఉండడంతో దేశవ్యాప్తంగా చర్చ జరిగింది. కొందరిని విచారణకు పిలిపించారు. అయితే వారు డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నట్లు కానీ, వినియోగానికి పాల్పడుతున్నట్లు కానీ తేలితే వారిపై కేసులు పెట్టి చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు. కానీ ఆ కేసులు ఏమయ్యాయి? ఏమేరకు ఎవరిపై చర్యలు తీసుకున్నారు? తదితర ప్రశ్నలకు జవాబు లేదనే చెప్పొచ్చు. ఇప్పుడు ఈ రక్కసి సమాజంపై తీవ్రప్రభావం చూపుతున్నది. పాఠశాలలకు కూడా విస్తరిస్తుందనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. మొత్తం మీద ఈ మాదకద్రవ్యాల విషవలయంలో బలైపోతున్నది యువతీ యువకులే. ఎనిమిది, తొమ్మిదో తరగతి చదువుతున్న బాలబాలికలను ఒకవ్యూహం ప్రకారం ఎరవేసి మత్తులోకి దించుతున్నారంటే ఎంతవరకు వచ్చిందో ఊహించుకోవచ్చు. వాస్తవంగా చూస్తే ఈ పరిస్థితి ఇంత తీవ్రంకావడానికి, పొగమంచులా విస్తరించడా నికి కారకులు ఎవరు? కారణాలు ఏమిటి? ముందుగా ఇందులో తప్పుపట్టాల్సింది, నిందించాల్సింది కేంద్ర పాలకులను, ఆ తర్వాత రాష్ట్ర పాలకులనే. రెండు, మూడు దశాబ్దాలుగా ఈ రక్కసి దేశం లో విస్తరిస్తుంటే నిఘావిభాగం అధికారులు ఏం చేస్తున్నట్లు? అసలు ఈ మత్తుమందుల నివారణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం సంగతి దేవుడెరుగు, కనీసం రాష్ట్రాల్లో ఉన్న సంబంధిత శాఖల మధ్య కూడా పరస్పర సమన్వయ, సహకారాల లోపం కూడా డ్రగ్స్ వ్యాపారులకు కలిసివస్తున్నది. అందుకే ఈ రక్కసిని కట్టడి చేసేందుకు రాష్ట్రాల సమన్వయంతో కేంద్రప్రభు త్వం నడుం బిగించాలి. ముఖ్యంగా డార్క్‌నెట్‌లో ఈ మత్తు వ్యాపా రానికి అడ్డుకట్టవేసేందుకు సాంకేతిక మార్గాలను అన్వేషించాలి. వీటన్నింటికంటే మించి చట్టంలో ఉన్న లోటుపాట్లను, లొసుగులను సవరించి అవసరమైతే చట్టానికి మరింత పదునుపెట్టాలి. ఈ మత్తు వ్యాపారం చేసేవారు కానీ, వినియోగించేవారు కానీ చట్టం నుంచి తప్పించుకోకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించే విషయంలో సంబంధిత అధికారులకు శిక్షణ ఇప్పించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో మత్తుపై ఉక్కుపాదం మోపేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయాలి. ఇందులో ఏమాత్రం జాప్యం చేసినా జాతి భారీమూల్యం చెల్లించక తప్పదు. ఈ యజ్ఞంలో బాధ్యతంతా పాలకులపైనే వదిలిపెట్టకుండా స్వచ్ఛందసంస్థలు, రాజకీయ పార్టీలు అందరూ కలిసికట్టుగా నడుంబిగించాల్సిన తరుణమిది. ●

# పంట పథకాలపై రైతులకు అవగాహన కల్పించాలి

బి.బి.రామకృష్ణారావు

ప్రధాన మంత్రి కిసాను యోజన పథకం కింద ఆరు వేల రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాలలో వేయాలంటే ఇ.కె.వై.సి చేయించుకోవాలని నెలలతరబడి రైతులకు వ్యవసాయాధికారులు చెబుతున్నారు. అయినా నమోదు నత్తనడక నడుస్తోంది. ఇంతవరకు కొన్ని మండలాలో 40 శాతం, మరికొన్ని మండలాలలో 50శాతం, ఇంకొన్ని మండలాల్లో 60 శాతం నమోదు అయినట్లు వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. జులై నెలాఖరుకు నమోదు కార్యక్రమం పూర్తి కావాలని వ్యవసాయశాఖ నిర్ణయించింది. అతి తక్కువ మంది రైతులు నమోదు చేసుకోవడంతో వారం, వారం గడువు పెంచుకుంటూ వస్తున్నారు. రైతు భరోసా కేంద్రాలలో పి.ఎమ్ కిసాను యోజన పథకం కింద ఇ.కె.వై.సి నమోదు చేయడం లేదు. సర్వరు పని చేయడం లేదని చెప్తున్నారు. దీంతో మీ సేవా కేంద్రాల్లో చేయించుకోమని రైతులకు అధికారులు సలహా ఇస్తున్నారు. మీ సేవా కేంద్రాలలో ఎప్పుడు సర్వరు పనిచేస్తుందో తెలియడం లేదు. మీ సేవా కేంద్రాలకు అనేక సార్లు రైతులు వెళ్లినా పనికావడం లేదు. గ్రామ, వార్డు సచివాలయాలు వచ్చిన తర్వాత మీసేవా కేంద్రాలు చాలా వరకు మూసివేశారు. కొంత మంది రైతులకు మీసేవా కేంద్రాలు ఎక్కడ ఉన్నాయో కూడా తెలియదు. చిన్న గ్రామాలలో అయితే సాధారణంగా మీ సేవాకేంద్రాలు ఉండవు. ఒకవేళ సర్వరు పనిచేస్తే 15 రూపాయలు రశీదు ఇస్తూ 50 రూపాయల నుండి 200 రూపాయల వరకు మీసేవా కేంద్రాల వారు తీసుకుంటున్నారని రైతులు వాపోతున్నారు. సర్వర్ పని




చేయక రైతులు అష్టకష్టాలుపడుతున్నారు. ఆగస్టులో నమోదు గడువును వారం, వారం పెంచినా నమోదు చురుకుగా సాగడం లేదు. అందువల్ల ఆగస్టు నెలాఖరు వరకు వ్యవసాయ శాఖ గడువు పెంచిందని అధికారులు అంటున్నారు. అయినా సర్వరు సక్రమంగా పనిచేయనందున రైతులందరూ నమోదు చేయించుకొనే అవకాశం లేదు. దీంతో గత ఏడాది పంట నష్టపోయిన వారికి ఈ క్రాప్ నమోదు చేయించుకుంటేనే ఉచిత పంట బీమా పథకం వచ్చింది. అలాగే పి.ఎమ్ కిసాను యోజన పథకం రాదేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇ.కె.వై.సి కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఎందుకు పెట్టిందో రైతులకు అర్థంకావడం లేదు. భూమి లేని వారికి కాకుండా భూమి ఉన్న నిజమైన అర్హులు లబ్ధి పొందడానికి ఈ కార్యక్రమం చేపట్టినట్లు అధికారులు చెప్తున్నారు. రైతు భరోసా కేంద్రాలలో కూడా ఇ.కె.వై.సి చేసి అర్హులైన రైతు లందరూ లబ్ధిపొందేలా చూడాలని రైతు సంఘ నాయకులు కోరుతున్నారు. ప్రస్తుతం భరోసా కేంద్రాలలో ఈ క్రాప్ నమోదు జరుగుతోంది. ఈ కేంద్రాలలో తగినంత సిబ్బంది లేనందున అన్ని కార్యక్రమాలు చేయడానికి వారు ఒత్తిడికి గురవుతున్నారు. గత ఏడాది కరోనా వల్ల, కొత్తగా ప్రవేశ పెట్టిన ఈ క్రాప్ కార్యక్రమం రైతులందరికీ తెలియనందున పంట నష్టపోయిన చాలా మంది రైతులకు ఉచిత పంట బీమా పథకం పొందలేకపోయారు. అందువల్ల బీమా పథకం మాదిరిగా పి.ఎమ్ కిసాను యోజన పథకం కాకూడదని రైతులు ఆశిస్తున్నారు. అందువల్ల అర్హులైన రైతులు నమోదు ప్రక్రియ పూర్తి అయ్యేవరకు గడువు పొడిగించవలసి ఉంది. ●

# కడెం ప్రాజెక్టు ఆధునీకరణకు మోక్షమెప్పుడు?

రామ కిష్టయ్య సంగనభట్ల

భారీ వరదనీరు తట్టుకునేలా, వరద తాకిడి నుండి కడెం ప్రాజెక్టును కాపాడుకునేలా శాశ్వత పరిష్కారం కోసం రంగం సిద్ధం అయింది. ఇటీవల ఇంజినీర్ ఇన్ చీఫ్ సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్, స్టేట్ డ్యాంసేఫ్టీ ఆఫీసర్లు ప్రాజెక్టును సందర్శించి ఆధునికీకరణకు సంబంధించి సూచనలు చేశారు. వరద వల్ల జరిగిన నష్టాన్ని పరిశీలించి పలు సిఫార్సులు చేశారు. కడెం ప్రాజెక్టును సపోర్టు ఫర్ ఇరిగేషన్ మాడ్రనైజేషన్ ప్రోగ్రామ్(సింప్) పరిధిలోకి చేర్చి రూ. 225 కోట్లతో 36 ప్రతిపాదనలు తయారు చేశారు. ప్రతిపాదనలకు ఆమోదం లభించి నిధులు మంజూరై కార్యాచరణ ప్రణాళిక అమలైతే, కడెం ప్రాజెక్టు ఆధునీకరణకు మోక్షం లభించనుంది. ఆదిలాబాద్ జిల్లాలోని 25వేల హెక్టార్ల వ్యవసాయభూమికి నీరందించే లక్ష్యంతో అవిభక్త ఆదిలాబాద్ జిల్లా, ప్రస్తుత విభక్త నిర్మల్ జిల్లాలో గోదావరి నది ఉపనది అయిన కడెం, గోదావరి నదిలో కలిసే ప్రదేశంలో నిర్మల్ పట్టణం నుండి 40కి.మీ దూరంలో పెద్దూరు గ్రామం వద్ద కడెం ప్రాజెక్టు నిర్మించారు. 1944లో నిజాం ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు ప్రతిపాదనలు తయారు చేయగా 1949 నుంచి 1952 మధ్యకాలంలో ప్రాజెక్టును నిర్మితమైంది. ఆ ప్రాంత నాయకుడు కడెం నారాయణ రెడ్డి జ్ఞాపకార్థం కడెం నారాయణ రెడ్డి ప్రాజెక్టుగా అధికారికంగా నామాంకితమైంది. ఆదిలాబాద్ జిల్లా బోర్డు సమీపంలోనిపొచ్చెర, ఇచ్చోడ వద్ద ఉన్న కుంటాల జలపాతం వరదనీరు ప్రాజెక్టులోకి చేరడంతోనే మొదలవుతోంది. కడెం ప్రాజెక్టు మొదట 5.5-టిఎంసిల సామర్థ్యంతో కొన్ని గేట్లు 2.50 లక్షల క్యూసెక్కుల డిశ్చార్జి కెపాసిటీతో నిర్మించారు. ఇది ఎడమ, కుడి కాలువల ద్వారా అనేక మండలాలకు నీరును అందిస్తుంది. ఎడమకాలువ ద్వారా పెద్ద బెల్లాల్, చిన్న బెల్లాల్, చిట్యాల్, కొండుకూర్, కన్నాపూర్, మోరిగూడెం, పాత కొండుకూర్, ఉప్పరగూడెం, చిన్నా శిబిరం, పెర్కపల్లి, కడెం మండలాలకు చెందిన గ్రామాలకు నీరు ప్రవహిస్తుంది. కుడికాలువ ద్వారా జన్నారం, దండేపల్లి, తాళ్లపల్లి, మ్యాదార్‌పేట్, లక్సెట్టిపేట మండలాలకు చెందిన గ్రామాలకు నీరు ప్రవహిస్తుంది. 1984లో శ్రీరాంసాగర్ నార్త్ కెనల్ సరస్వతీ కాలువ నుండి కడెం ప్రాజెక్టుకు లింకు చేశారు. దీంతో మొత్తం 68వేలఎకరాల ఆయకట్టుకు కడెం ప్రాజెక్టు నుండి నీరు అందుతుంది. ఈ కడెం ప్రాజెక్టు దిగువన ఐదారు కిలోమీటర్ల దూరంలో కడెం నది గోదావరిలో కలుస్తుంది. అలా ప్రస్తుతం ఈ డ్యామ్ 68వేల హెక్టార్ల వ్యవసాయానికి సాగునీటి అవసరాలను తీరుస్తుంది. 1958 ఆగస్టు 30, 31న వచ్చిన వరదకు ప్రాజెక్టు కొట్టుకుపోయింది. 5.19 లక్షల క్యూసెక్కుల వరద వచ్చి ఉంటుందని అప్పటి అధికారులు అంచనావేశారు. తర్వాత ప్రాజెక్టు ఎత్తును 1.20 మీటర్ల పాతవి, కొత్తవి కలిపి 18గేట్ల 3.28లక్షల క్యూ



సెక్కుల డిశ్చార్జ్ కెపాసిటీతో ప్రాజెక్టును 1959నాటికి పునర్నిర్మాణం చేశారు. మళ్లీ 1995లో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల వరద తాకిడికి కడెం ప్రాజెక్టు రెండు గేట్లు కొట్టుకుపోయాయి. పొచ్చెర, కుంటాల, బజార్ హత్నూర్ ప్రాంతాల్లో గుట్టలపై నుండి వచ్చే వరద నీరు చేరుతుండటం, ఇసుకమేటలు వేస్తున్న కారణంగా యేటా మామూలు రుతుపవన వర్షాలకే ప్రాజెక్టు నిండుకుండగా మారుతున్నది. ప్రస్తుతం కడెం ప్రాజెక్టు గరిష్ఠ ఎత్తు 700అడుగులు. కాగా ఇటీవల కురిసినభారీ వర్షాలకు పై నుండి వరద నీరుచేరింది. గతంలో గరిష్టంగా 2.90లక్షల క్యూసెక్కుల వరద రాగా, ఈసారి ఒకేసారి ఐదు లక్షల క్యూసెక్కులపైన వచ్చిన కారణంగా అధికమైన నీరు గేట్లపై నుండి పారిన నేపథ్యంలో అధికారులు చేతులెత్తక తప్పని పరిస్థితి ఏర్పడింది. ప్రాజెక్టు ఎడమ కాలువకు గండి పడటంతో భారీగా వరద నీరు బయటకు వెళ్లిపోయి, ఊపిరిపీల్చుకునేలా చేసింది. అయితే గేట్లలో చెట్లు, కొమ్మలు, చెత్తాచెదారం ఇరుక్కుపోయి మూసివేయలేని స్థితి తయారైంది. మొత్తం ప్రాజెక్టు గరిష్ట నీటిమట్టం 7.6 టిఎంసిలు కాగా, మొత్తంగేట్లు కిందికి దిగని కారణంగా 40 టిఎంసిలకు పైగా వరదనీరు గోదావరి పాలైంది. ప్రాజెక్టు రెండో గేటు, మూడో గేటుకు సంబంధించి కౌంటర్వేటర్లు వరద ఉధృతికి పూర్తిగా దెబ్బతిన్నాయి. వరదనీటిలో మునిగి 9జర్మనీ గేట్లకు నష్టం కలిగింది. ఏడు స్వదేశీ గేట్లు చెడిపోయాయి. దాదాపు రూ.7 కోట్ల మేర నష్టం వాటిల్లింది. రిజర్వాయర్లో ప్రస్తుతం నీటి నిల్వ అసాధ్యమైంది. అయితే జర్మనీ సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ప్రాజెక్టు గేట్ల పరిస్థితిని పరిశీలించిన ప్రత్యేక నిపుణుల బృందం తక్షణం చర్యలు చేపట్టింది. ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ నిధులతో యుద్ధ ప్రాతిపదికన 15 మందితో కూడిన టెక్నికల్ బృందం మరమ్మతులు చేపట్టి, గేట్లను మూసేసి తక్షణ చర్యలు తీసుకున్నారు. మళ్లీ వరదలొస్తే ప్రమాదం వాటిల్లకుండా తీసుకోవాల్సిన చర్యలపై సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ నిపుణులు పలు ప్రతిపాదనలు చేశారు. వరద వల్ల జరిగిన నష్టాన్ని పరిశీలించి పలు సిఫార్సులు చేశారు. కడెం ప్రాజెక్టును సపోర్టు ఫర్ ఇరిగేషన్ మాడ్రనైజేషన్ ప్రోగ్రామ్ (సింప్) పరిధిలోకి చేర్చి రూ. 225 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేశారు. కొత్తగా ఐదు వరద గేట్లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. 9 జర్మనీ గేట్లు ప్రతిసారీ ఇబ్బందులకు గురి చేస్తుండడంతో తొలగించి ఇండియన్ గేట్లు ఏర్పాటు చేయాలని, కొత్తగా మరో ఐదు గేట్లను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. దీంతో మొత్తం 23 గేట్ల ద్వారా వరదనీటిని వేగంగా దిగువకు వదిలే అవకాశం కలుగనుంది. సెంట్రల్ వాటర్ కమిసన్ ఆధ్వర్యంలో అమలవుతున్న సపోర్ట్‌ఫర్ ఇరిగేషన్ మాడ్రనైజేషన్ ప్రోగ్రామ్ కింద కడెం ప్రాజెక్టును ఎంపిక చేశారు. ఈ స్కీము ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆర్థికసహకారం లభించనుంది. ప్రతిపాదనలకు ఆమోదంలభిస్తే రూ.225కోట్లు మంజూరవుతాయి. ప్రధాన కాలువ పూర్తి స్థాయిలో మరమ్మతు చేయడంవల్ల వరదనీరు వేగంగాకిందికివెళ్తుంది. దీంతోపాటు డిస్ట్రిబ్యూటరీలు, కాలువల లైనిర్ పనులు కూడా చేపట్టనున్నారు. ●

# 800 విమానాలు రద్దు ప్రయాణికులు గగ్గోలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** జర్మనీ విమానయాన సంస్థ లుఫ్తాన్సాకు పైలట్ల మెరుపు సమ్మె సెగ తగిలింది. లుఫ్తాన్సా పైలటర్ల యూనియన్ సమ్మెకు పిలుపునివ్వడంతో దాదాపు అన్ని ప్రయాణికుల కార్గో విమానాలను రద్దు చేస్తున్నట్లు శుక్రవారం ప్రకటించింది. దీంతో టిక్కెట్లు బుక్ చేసుకున్న వారు ప్రపంచవ్యాప్తంగా ఇబ్బందుల్లో పడిపోయారు. దాదాపు 800 విమానాలు రద్దు కానున్నాయని లుఫ్తాన్సా వెల్లడించింది. వేసవి సెలవుల ముగింపు తర్వాత తిరిగొచ్చే అనేక మంది ప్రయాణికులపై ప్రభావం చూపుతోంది. అయితే తన బడ్జెట్ క్యారియర్ యూరోవింగ్స్ ప్రభావితం కాదని లుఫ్తాన్సా పేర్కొంది. పైలట్ల సమ్మె ప్రభావాలను తగ్గించడానికి సాధ్యమైనదంతా చేస్తున్నట్లు ఎయిర్‌లైన్ ప్రకటించినా ప్రయాణికులకు ఇబ్బందులు తప్పలేదు. ముఖ్యంగా న్యూఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం టెర్మినల్ 3 డిపార్చర్ గేట్ 1 వద్ద దాదాపు 150 మంది ప్రయాణీకులు ఆందోళనకు దిగారు. ఫ్రాంక్‌ఫర్ట్, మ్యూనిచ్ నుంచి రెండు లుఫ్తాన్సా విమానాలు ఢిల్లీలో ల్యాండ్ కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ప్రయాణీకుల బంధువులు ఆందోళనలో పడిపోయారు. డబ్బు వాపసు ఇవ్వండి లేదా తమ వారికి ప్రత్యామ్నాయ విమాన ఏర్పాటు చేయాలని డిమాండ్‌చేశారు. ఇతర విమానయాన సంస్థల ద్వారా ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని సంబంధిత అధికారులు చెప్పడంతో పరిస్థితి సద్దుమణిగింది. కాగా వేతనాల పెంపును కోరుతూ లుఫ్తాన్సా ఆకస్మాత్తుగా భారీ సమ్మెకు దిగారు. తమ డిమాండ్లను యాజమాన్యం తిరస్కరించిన కారణంగా సమ్మె తప్పలేదని పైలట్ల సంఘం వెల్లడించింది. అయితే కంపెనీ ఇప్పటికే ఉద్యోగుల జీతాలను 900 యూరోలు ఒక్కసారిగా పెంచింది. సీనియర్ పైలట్‌లకు 5శాతం, కొత్తవారికి 18శాతం పెంపును ప్రకటించింది. కానీ 2023లో అధిక ద్రవ్యోల్బణం అంచనాల నేపథ్యంలో ఈ సంవత్సరం 5.5శాతం పెంచాలని పైలట్లు యూనియన్ డిమాండ్ చేస్తోంది.




# ఖాదీ నిబంధనలకు విరుద్ధంగా గవర్నర్ కుమార్తెకు కాంట్రాక్టు



## ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్‌పై ఆమ్ ఆద్మీ ధ్వజం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా కెవిఐసి ఛైర్మన్‌గా తన పదవిని అధికారాన్ని, హోదాను దుర్వినియోగంచేసారని ఆమ్ ఆద్మీపార్టీ ఆరోపించింది. ముంబయిలోని ఒక ఖాదీ లాంజ్ ఇంటీరియర్ డిజైనింగ్ కాంట్రాక్టు తన కుమార్తెకు కేటాయించారని సక్సేనా కెవిఐసి ఛైర్మన్‌గా ఉన్న సమయంలోనే ఈ కాంట్రాక్టు ఇవ్వడం జరిగిందని ప్రధాని నరేంద్రమోడీ వెంటనే సక్సేననాను గవర్నర్‌పదవినుంచి తొలగించాలని డిమాండ్‌చేసారు. ఆప్ జాతీయ ప్రతినిధి రాజ్యసభ ఎంపి సంజయ్‌సింగ్ కూడా వెంటనే న్యాయపరమైన విచారణజరిపించాలని, తన కుమార్తె శివాంగి సక్సేనాకు కేటాయించడం నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనా కెవిఐసి ఛైర్మన్‌గా ఉన్న కాలంలో తన హోదాను దుర్వినియోగంచేసి ఈ కాంట్రాక్టు తనకుమార్తెకే ఇచ్చారన్నారు. ఈ కేటాయింపు ద్వారా కవిఐసి చట్టంలోని నిబంధనలను ఉల్లంఘించారని సింగ్ ఆరోపించారు. ప్రధాని ఇపుడు వెంటనే ఆయన్ను తొలగించి న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్‌చేసారు. అంతే కాకుండా ఆప్ పార్టీ నేతలు సీనియర్ న్యాయ వాదులతో సంప్రదింపులు కూడా జరుపుతున్నారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ తన నిబందనల ఉల్లంఘన నుంచి తప్పించుకోలేరని, సత్వరమే మేం న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని కాంట్రాక్టు కేటాయింపులో నిబంధనలు పాటించాలేదని సింగ్ ఆరోపించారు. కెవిఐసి ఛైర్మన్ తన బంధువుకు ఎలా కాంట్రాక్టు ఇస్తారని ఆరోపించారు. ఎలాంటి టెండర్లు లేకుండా కాంట్రాక్టును తన కుమార్తెకు ఎలా కేటాయిస్తారని కెవిఐసి చీఫ్ అయినా నిబంధనలు పాటించాల్సిందేనని పట్టుబట్టారు. అయితే సింగ్ ఆరోపణలపై రాజ్‌నివాస్ స్పందిస్తూ లెఫ్టినెంట్ గవర్నర్ కుమార్తె ఈ కాంట్రాక్టును ఉచితంగాచేసి ఇచ్చారని, ఎవ్వరూ ముందుకు రాకపోవడంవల్ల కూడా కెవిఐసికి లక్షల రూపాయలు ఆదాచేసారని వివరణ ఇచ్చింది. అయితే దీనిపైనా సంజయ్‌సింగ్ స్పందిస్తూ కెవిఐసి నిబంధనల ప్రకారం పదవిలో ఉన్న వారి బంధువులు, కుటుంబీకులకు కాంట్రాక్టులు, ఎలాంటిపనులు ఇవ్వకూడదని గుర్తుచేసారు. ముంబయి లాంజ్ ఇంటీరియర్ డిజైనింగ్ చేయించడంతోపాటు ప్రారంబోత్సవ ఫలకంపై ఆమెపేరును కూడా వేసారని, దీనివల్ల ఆమె వృత్తిరీత్యా మరింత ప్రచారంపొందారని ఆప్ ఆరోపించింది.

# వంటింట్లో తవ్వితే బయటపడిన బంగారునాణేలు

**నార్త్ యార్క్‌షైర్, సెప్టెంబరు 2:** ప్రాచీనకాలంలో రాజులు, జమీందారులు భద్రపరిచిన నిధినిక్షేపాలు ఇప్పటికీ అక్కడక్కడా బయటపడుతున్నాయి. బ్రిటన్‌లో ఓ జంటకు చెందిన ఇంట్లోకూడా ఇలాంటి నిధులే బయటపడ్డాయి. వంటగదిలో తవ్విచూస్తే ఏకంగా 264 బంగారునాణేలు కనిపించాయి. వాటి విలువ ఇప్పటిక మార్కెట్‌ధరల ప్రకారం 2.3 కోట్లు ఉంటుందని అంచనా. ఈ నాణేలు 400 ఏళ్లనాటివని భావిస్తున్నారు. నార్త్‌యార్క్‌షైర్‌కు చెందిన ఈజంట త్వరలోనే తమ ఇంట్లో దొరికిన నాణేలను విక్రయించనుంది. అందుకోసం వారు ఓ వేలం సంస్థను కూడా సంప్రదించారు. ఆ దంపతులు తమ పేర్లను వెల్లడించేందుకు నిరాకరించారు. ఇదే ఇంటిలో తాము గత పదేళ్లుగా ఉంటున్నట్లు చెప్పారు. ఎల్లర్బీ గ్రామంలో ఈజంటకు ఓ ఇల్లు ఉంది. ఇదిచాలా పాత ఇల్లుకావడంతో వారు ఆధునీకరణపనులుచేపట్టారు. ఈ క్రమంలో కిచెన్‌లో ఫ్లోర్ బోర్డు తొలగించగా ఓ లోహపుక్యాన్‌లోభద్రంగా ఉన్న బంగారునాణేలు బయటపడ్డాయి. కిచెన్‌లో తవ్వుతున్న సమయంలో గట్టిగా తగలడంతో ఏదైనా విద్యుత్‌వైర్లపైపు అయి ఉంటుందని దంపతులు భావించారు. మరికొంత తవ్వగా ఒక లోహపు క్యాన్ కనిపించింది దాంట్లో బంగారునాణెలు ఉండటంతో ఆ జంట ఆనందానికి హద్దులేకుండా ఉంది. ఆనాణేలపై 1610:1727 నాటిముద్రలున్నాయి. ఇవి ఒకటో జేమ్స్, ఒకటో చార్లెస్‌రాజుల కాలంనాటివని అంచనావేసారు. అప్పట్లో ఎవరైనా వాణిజ్యప్రముఖుడి కుటుంబానికిచెందినవయి ఉంటాయని స్థానిక మీడియా వెల్లడించింది.





# మయన్మార్‌లో మరో సంచలనం

## సూకీకి జైలు శిక్ష ఖరారు

**మయన్మార్, సెప్టెంబరు 2:** ఇండియాతో సరహద్దు పంచుకునే మయన్మార్ దేశంలో మరో సంచలనం చోటు చేసుకుంది. కొన్నేళ్లుగా అంతర్గత కలహాలతో అట్టుడుకుతూ ప్రస్తుతం సైనిక పాలనలో ఉన్న మయన్మార్‌లో మాజీ నాయకురాలు, హక్కుల కార్యకర్త, నోబెల్ శాంతి పురస్కార గ్రహీత ఆంగ్ సాన్ సూకీకి ఎన్నికల్లో ఫ్రాడ్‌కేసులో మూడేళ్ల జైలు శిక్షను విధిస్తూ శుక్రవారం మయన్మార్ కోర్టు తీర్పు వెలువరించింది. అయితే ఇప్పటికే పలు కేసుల్లో ఆమెకు 17యేళ్ల జైలు శిక్ష ఖరారు కాగా, శుక్రవారం విధించిన శిక్ష దానికి అదనం. సూకీ వయసు ప్రస్తుతం 76 సంవత్సరాలు. నేషనల్ లీగ్ ఫర్ డెమొక్రసీ పార్టీ ఛైర్ పర్సన్‌గా ఉన్న ప్రజానేత ఆంగ్ సాన్ సూకీ, 1989 నుంచి 2010 మధ్య 15యేళ్లపాటు హౌస్ అరెస్ట్‌లో ఉన్న విషయం విదితమే. ఆమె మయన్మార్‌లో సైనిక పాలన నిర్మూలన కోసం పోరాటం చేసింది. స్వేచ్ఛం, ప్రజాస్వామ్యం కోసం సుదీర్ఘపోరాటం జరిపిన ఆంగ్ సాన్ సూకీకి 1991లో నోబెల్ శాంతి బహుమతి లభించింది. సైనిక పాలనకు వ్యతిరేకంగా సుదీర్ఘ హక్కుల ఉద్యమం జరిపిన సూకీ ప్రజల మద్దతుతో 2016లో మయన్మార్‌లో ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం తెలిసిందే. 2020 నవంబర్‌లో మయన్మార్‌లో జరిగిన జనరల్ ఎలక్షన్‌లో సూకీ నేతృత్వంలోని నేషనల్ లీగ్ ఫర్ డెమొక్రసీ పార్టీ విజయం సాధించింది. అయితే 2021, ఫిబ్రవరి 1న సూకీ పార్టీ నుంచి అధికారాన్ని మిలిటరీ లాగేసుకుంది. ఎన్నికల సమయంలో హెచ్చుస్థాయిలో ఫ్రాడ్ జరిగినట్లు సూకీపై ఆరోపణలు వచ్చాయి. దీంతో సూకీతో పాటు ఆమెతో పనిచేసిన మాజీ సీనియర్ సభ్యుల్ని కూడా ఈ కేసులో మిలిటరీ అరెస్టు చేసింది. కాగా 2013లో మయన్మార్‌లో ఎన్నికలు నిర్వహిస్తామ స్పష్టమవుతోంది.

# ప్రపంచదేశాల్లో ఉధృతమవుతున్న మహమ్మారి వైరస్

### *60.89 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు- 64.99 లక్షలకు చేరుకున్న మృతులు*

**జెనీవా, సెప్టెంబరు 2:** ప్రపంచదేశాల్లో కరోనా మహమ్మారి రోజురోజుకూ పెరుగుతూ పోతోంది. రోజురోజుకూ లక్షల్లోనే కేసులు నమోదవుతున్నాయి. ప్రతి పదిలక్షల జనాభాలో 78,127 మందికి కరోనాసోకి 834 మంది చనిపోతున్నారు. శుక్రవారం నాటికి ప్రపంచదేశాల్లో మొత్తం 60.89 కోట్లమందికి కరోనాసోకి వారిలో 64.99 లక్షలమంది చనిపోయారు. మరో 42,763 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 58.53కోట్లకుపైగా నమోదుకాగా 1.72 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22.19 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.03 లక్షలమంది చనిపోయారు. మరో 9151 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 21.58 కోట్లవరకూ ఉంటే మరో 42.79 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 11.45 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.25 లక్షలమంది చనిపోయారు. మరో 9333 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 10.82 కోట్లకుపైగా నమోదుకాగా మరో 47.69 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 18.41 కోట్లమందికి కరోనాసోకి వారిలో 14.67 లక్షలమంది చనిపోయారు. మరో 12,609 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 17.57 కోట్లకుపైగా నమోదుకాగా మరో 68.42 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.37 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.25 లక్షలమంది చనిపోయారు. మరో 10,518 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 6.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6.79 లక్షలమంది ఇప్పటికీ ఆందోళనగానే ఉన్నారు.

# బ్రిటన్ ప్రధానిగా లిజ్‌ట్రస్‌కే ఎక్కువ ఛాన్స్

**లండన్,సెప్టెంబరు 2:** బ్రిటన్ కొత్తప్రధానమంత్రిగా ఇప్పటివరకూ పనిచేసిన విదేశాంగమంత్రి లిజ్‌ట్రస్‌కు అత్యధిక ఆదరణ లభిస్తోంది. తదుపరి ప్రధానిగా లిజ్‌ట్రస్ విజయం ఖాయం అని అధికార కన్సర్వేటివ్‌పార్టీ సభ్యులు పేర్కొంటున్నారు. వేసవి మొత్తం ప్రచారం జరిగిన ఈ ప్రధాని పదవి ఎన్నిక అత్యంత ఉత్కంఠ భరితంగా కొనసాగుతోంది. విదేశాంగ మంత్రి లిజ్‌ట్రస్‌పై అప్పటి ఆర్థిక మంత్రి రిషి సునక్ గట్టిపోటీతో కొనసాగారు. ప్రధాన మంత్రిగా కొనసాగుతున్న బోరిస్ జాన్సన్ తన రాజీనామాను ఎలిజబెత్‌రాణికి అందచేసినప్పటి నుంచి ఈ ఇద్దరిమధ్యనే ఎక్కువ పోటీ కొనసాగింది. రెండులక్షలమంది టోరీ సభ్యులు వేసిన ఓటింగ్‌లో అత్యధికంగా లిజ్‌ట్రస్‌కే చెందాయి. పోస్టల్, ఆన్‌లైన్ ఓటింగ్‌విధానం మాజీ విదేశాంగమంత్రికి ఎంతో లాభించింది. స్కాటిష్ హైలాండ్స్‌లోని ఎలిజబెత్‌రాణిని కలుసుకున్న తర్వాత కూడా వారి ఎన్నికపై పోటీ కొంతమేర కొనసాగుతుందని అంచనా. దేశంలో పౌరులజీవన వ్యయం భారీగాపెరిగింది. ఉక్రెయిన్‌పై రష్యా దాడి అనంతరం ఈ వ్యయభారం మరింతపెరిగింది. పోటీలో ఉన్న లిజ్‌ట్రస్ పన్నుల్లో కోత పెడతామని చెపుతున్నా నిరుపేదలకు ఎంతమాత్రం లాభించదని చెవుతున్నారు. దేశంలో ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న ఇంధన ధరల భారంపై దృష్టిపెడతామని లిజ్‌ట్రస్ హామీ ఇస్తున్నారు. టోరీ ఎంపిలు బ్రెగ్జిట్ హీరో జాన్సన్ కుంభకోణంలో ఇరుక్కున్న తర్వాత ఆర్థిక మంత్రి సునక్‌కే ఎక్కువ ప్రాధాన్యంఇచ్చారు. 2025 జనవరిలో సాధారణ ఎన్నికలు జరిగేంతవరకూ బ్రిటన్‌పార్లమెంటును సునక్ నడిపించగలరన్న విశ్వాసం వ్యక్తంచేసారు. సంక్షోభం సమయంలో అధికారపార్టీ ఇపుడుప్రధానిపదవిపై కొట్టుకుంటున్నారని విపక్షం లేబర్‌పార్టీ ఆరోపణలు గుప్పిస్తోంది. అభిప్రాయ సేకరణలో టోరీపార్టీకంటే లేబర్‌పార్టీకి రెండంకెల జోరు కనిపించింది.




# పంజాబ్‌లో అందరి ముందు ఎమ్మెల్యేను కొట్టిన భర్త

## ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

**చండీగఢ్, సెప్టెంబరు 2:** దేశంలో మహిళలపై నేరాలు పెరుగుతున్నాయని నివేదికలు చెబుతూనే ఉన్నాయి. తాజాగా పంజాబ్‌లో అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేకే అలాంటి అనుభవం ఎదురైంది. అందరూ చూస్తుండగానే ఆప్ ఎమ్మెల్యే బల్జిందర్ కౌర్‌పై ఆమె భర్త చేయి చేసుకున్నారు. పంజాబ్‌లోని తన నివాసంలో రెండు నెలల క్రితం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పంజాబ్‌లోని తాల్వండి సాబో నియోజకవర్గ ఎమ్మెల్యే బల్జిందర్‌కౌర్ ఆమె భర్త సుఖ్‌రాజ్‌సింగ్ మధ్య ఏదో కారణంతో వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ క్రమంలో ఆవేశానికి లోనైన సుఖ్‌రాజ్ అందరూ చూస్తుండగానే బల్జిందర్‌పై చేయిచేసుకున్నారు. దీంతో పక్కనున్నవారు వెంటనే అడ్డుకుని ఆయనను అక్కడి నుండి లోపలికి తీసుకెళ్లారు. జులై 10న ఈ ఘటన చోటుచేసుకోగా ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. పంజాబ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బ్రిందర్ ఈ వీడియో ట్విటర్‌లో పోస్ట్ చేస్తూ విచారం వ్యక్తం చేశారు. ఆమెపై చేయి చేసుకోవడం దిగ్భ్రాంతికరమని, ఇకనైనా పురుషుల ఆలోచనాధోరణి మారాలని ఆకాంక్షించారు.

ఈ ఘటనపై పంజాబ్ మహిళా కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రజా సమస్యలను లేవనెత్తే మహిళలు ఇంట్లోనే వేధింపులు ఎదుర్కోవడం దారుణమని పేర్కొంది. ఈ ఘటనను సుమోటోగా పరిగణిస్తూ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. అయితే దీనిపై బల్జిందర్‌కౌర్ నుంచి ఎలాంటి స్పందన రాలేదు. పోలీసులకు కూడా ఆమె నుంచి ఎలాంటి ఫిర్యాదు రాలేదని సమాచారం. పంజాబ్‌లోని మఝా ప్రాంతంలో ఆప్ యూత్ విభాగ కన్వీనర్ అయిన సుఖ్‌రాజ్‌తో బల్జిందర్ కౌర్‌కు 2019 ఫిబ్రవరిలో వివాహమైంది. పాటియాలాలోని పంజాబ్ యూనివర్సిటీ నుంచి ఎంఫిల్ పూర్తి చేసిన కౌర్ రాజకీయాల్లోకి రాకముందు ఇంగ్లీష్ ప్రొఫెసర్‌గా పనిచేశారు. తాల్వండి సాబో నుంచి వరుసగా రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు.



### కెజిఎఫ్ స్ఫూర్తితో

# సీరియల్ హత్యలు

**భోపాల్, సెప్టెంబరు 2:** కెజిఎఫ్ సినిమాను స్ఫూర్తిగా తీసుకుని తాను కూడా అంతగా ప్రచారం పొందాలని నిద్రిస్తున్న సెక్యూరిటీ గార్డులనే లక్ష్యంగాచేసుకుని వారిని హతమారుస్తూ వస్తున్నాడు ఒక నూగుమీసాల యువకుడు. మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో ఈ తరహాలో నిద్రిస్తున్న సెక్యూరిటీ గార్డులు నలుగురిని హతమార్చాడు. అయితే నిందితుడు ఎక్కడో ఒక తప్పుచేసి దొరికిపోతాడన్న చందంగా హంతకుడు తాను హత్యచేసిన ఒక సెక్యూరిటీ గార్డునుంచి తస్కరించిన ఫోన్ ఆతడిని పట్టిచ్చిటంది. వరుసగా సాగర్‌లో మూడు హత్యలు, భోపాల్‌లో ఒక సెక్యూరిటీ గార్డును హత్యచేసిన ఈ యువకుడిని ఎట్టకేలకు పోలీసులు ఛేదించి పట్టుకున్నారు. సెల్‌ఫోన్ లొకేషన్ సిగ్నల్ ఆధారంగా ఈతడిని పట్టుకోగలిగారు. పైగా ఇంటరాగేషన్‌లో ఆతడి టార్గెట్‌కూడా తర్వాత పోలీసులేనని చెప్పి మరీ షాకిచ్చాడు. 19 ఏళ్ల శివప్రసాద్ అనే ఈ యువకుడు ఎవ్వరికీ అనుమానం రాకుండా షార్ట్స్ టీషర్టులుధరించి ఎలాంటి ఆయుధాలు లేకుండా వచ్చి అక్కడికక్కడే చంపేస్తున్నాడు. స్టోన్‌మాన్ సీరియల్ కిల్లర్‌గా పేరుతెచ్చుకోవాలనుకుంటున్న శివప్రసాద్ హత్యలుచేసిన తీరు అందరికీ ఆశ్చర్యం కలిగించింది. మే నెలలోనే ఒక వంతెన నిర్మాణస్థలంలో వాచ్‌మాన్ హత్యకు గురయ్యాడు. గురువారం రాత్రి సోనువర్మ అనే 23 ఏళ్ల సెక్యూరిటీ గార్డును మార్బుల్‌రాడ్‌తో బాది చంపేసాడు. పైగా తలముఖం బండరాళ్లతో ఛిద్రంచేయడం ఆతని పైశాచిక ప్రవృత్తి. సాగర్‌నుంచి శివప్రసాద్ ఇలా సెక్యూరిటీ గార్డులనే హత్యలుచేయడం ప్రవృత్తిగా పెట్టుకున్నాడు. ఒక ఫ్యాక్టరీ గార్డు కళ్యాన్‌లోధిని సుత్తితో కొట్టి హత్యచేసాడు. ఆ తర్వాత 60 ఏళ్ల శంభునారాయణ్‌దూబేను ఒక కళాశాలలో డ్యూటీలో ఉండగానే చంపివేసాడు. ఆతడిని ఒక బండరాయితో మోది చంపాడు. ఆ తర్వాతరోజు ఒక ఇంటి వాచ్‌మాన్ మంగల్ అహిర్వార్‌ను ఇదే రీతిలో కొట్టిచంపాడు. పైగా ఎవ్వరికీ అనుమానం రాకుండా హత్యలుచేసిన తర్వాత తాపీగా కొంతదూరం వెళ్లి ఆపై పరుగులు తీసుకుంటూ వెళ్లిపోతుండటం కూడా సిసిటివిల్లో రికార్డయింది.

# అన్నాడిఎంకె పన్నీర్ సెల్వంకు భారీ షాక్

**ముంబై, సెప్టెంబరు 2:** మద్రాస్ హైకోర్టులో అన్నా డిఎంకే తాత్కాలిక జనరల్ సెక్రటరీ పళనిస్వామికి ఊరట లభించింది. మరోవైపు ఆ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, అన్నా డిఎంకే నేత పన్నీర్‌సెల్వంకు మద్రాసు హైకోర్టు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. అన్నా డిఎంకే తాత్కాలిక జనరల్ సెక్రటరీగా పళనిస్వామి కొనసాగవచ్చని ఇద్దరు సభ్యుల ధర్మాసనం తీర్పునిచ్చింది. సింగిల్‌బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను మద్రాస్ హైకోర్టు కొట్టేసింది. కోర్టు తీర్పు అనుకూలంగా రావడంతో పళనిస్వామి వర్గీయులు సంబురాలు చేసుకుంటున్నారు. అన్నా డిఎంకె తాత్కాలిక జనరల్ సెక్రటరీగా పళనిస్వామి ఎన్నికను సవాల్ చేస్తూ పన్నీర్ సెల్వం గతంలో హైకోర్టును ఆశ్రయించారు. సింగిల్‌బెంచ్ తీర్పు పన్నీర్‌సెల్వంకు అనుకూలంగా వచ్చింది. దీనిని సవాల్ చేస్తూ పళనిస్వామి ద్విసభ్య ధర్మాసనాన్ని ఆశ్రయించారు. జస్టిస్ ఎం దురైస్వామి, సుందర్ మోహన్‌లతో కూడిన డివిజన్ బెంచ్, పళనిస్వామి అప్పీల్‌ను అనుమతిస్తూ, ఆగస్టు 17న జస్టిస్ జి జయచంద్రన్‌తో కూడిన సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులను పక్కన పెట్టింది. ఈ క్రమంలో జూన్ 23న జరిగిన సమావేశం చట్టవిరుద్ధమని పేర్కొంటూ యధాతథ స్థితిని కొనసాగించాలని ఇరువర్గాలను ఆదేశించింది.



# సర్వైకల్ క్యాన్సర్‌కు దేశీయ టీకా


**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను ఎదుర్కొనే తొలి దేశీయ టీకా త్వరలోనే అందుబాటులోకి రానుంది. సామాన్యులకు అందుబాటులోనే టీకా ధర ఉండనున్నట్లు తయారీ సంస్థ వెల్లడించింది. మార్కెట్‌లో దీని ధర రూ.200 నుంచి 400 మధ్య ఉండవచ్చని సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సిఇఒ అదర్ పూనావాలా వెల్లడించారు. అయితే కేంద్ర ప్రభుత్వంతో చర్చించిన తర్వాత తుది ధర నిర్ణయిస్తామన్నారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను ఎదుర్కొనేందుకు ప్రస్తుతం రెండు, మూడు విదేశీ టీకాలు భారత్ మార్కెట్లో ఉన్నప్పటికీ తొలి దేశీయ టీకా మాత్రం ఇదే. ఈ యేడాది చివరిలోగా అందుబాటులోకి రానుంది. సర్వైకల్ క్యాన్సర్‌ను ఎదుర్కొనే క్యూహెచ్‌పివి టీకాను డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ భాగస్వామ్యంతో సీరం ఇన్‌స్టిట్యూట్‌దేశీయంగా అభివృద్ధి చేసింది. ఇప్పటికే ఈ టీకా ప్రయోగాలు పూర్తికాగా భారత ఔషధ నియంత్రణ సంస్థ కూడా ఈ టీకా మార్కెట్‌కు జులైలోనే ఆమోదం తెలిపింది. ఇందుకు సంబంధించిన శాస్త్రీయ ప్రక్రియను పూర్తిచేసుకుని త్వరలో మార్కెట్‌లోకి వచ్చేందుకు సిద్ధమైంది. తాజాగా ఏర్పాటు చేసిన ఓ సమావేశంలో కేంద్ర శాస్త్ర, సాంకేతికశాఖ మంత్రి జితేంద్రసింగ్ ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా సీరం చీఫ్‌అదర్ పూనావాలా మాట్లాడుతూ సర్వైకల్ క్యాన్సర్‌కు ప్రస్తుతం వినియోగిస్తున్న టీకాలతో పోలిస్తే దీని ధర చాలా తక్కువ అన్నారు. సుమారు రూ.200 నుంచి రూ.400 మధ్య ఉంటుందన్న ఆయన ప్రభుత్వంతో చర్చించిన అనంతరం తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. యేడాది చివర్లో అందుబాటులోకి వస్తోందని 20 కోట్ల డోసులను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రణాళిక వేస్తున్నట్లు చెప్పారు. తొలుత దేశంలోనే ఈ వ్యాక్సిన్ అందిస్తామని దేశీయ అవసరాలు తీరిన తర్వాతే విదేశాలకు ఎగుమతి చేసే అంశాన్ని పరిశీలిస్తామని వెల్లడించారు. ఇదిలాఉంటే, దేశంలో అత్యధికంగా వెలుగు చూస్తోన్న క్యాన్సర్‌లలో సర్వైకల్ క్యాన్సర్ రెండో స్థానంలో ఉంది. హ్యూమన్ పాపిలోమా వైరస్ వల్ల వచ్చే ఈ క్యాన్సర్ 15 నుంచి 44 యేళ్ల మహిళల్లో అధికంగా కనిపిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ప్రతిఏటా దాదాపు 6 లక్షల కేసులు నమోదవుతుండగా అందులో 3 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. భారత్‌లో ఈ క్యాన్సర్ ప్రాబల్యం అధికంగా ఉంది. ప్రస్తుతం దీనికి రెండు, మూడు విదేశీ టీకాలు అందుబాటులో ఉండగా వాటి ధర దాదాపు రూ.4 వేల వరకు ఉంది. దేశీయంగా తయారుచేసిన టీకాను కేవలం రూ.200 నుంచి రూ.400ల్లోపే ఉండడం ఊరట కలిగించే విషయం.



# నాలుగురోజుల పోలీసు కస్టడీకి మురుగా మఠాధిపతి

## స్వామీజీపై లైంగిక వేధింపుల ఆరోపణలు

**బెంగళూరు, సెప్టెంబరు 2:** లైంగిక ఆరోపణలు ఎదుర్కొంటున్న కర్ణాటక స్వామి శివమూర్తి మురుఘా షరణారును పోలీసులు శుక్రవారం కోర్టులో హాజరుపరచగా స్వామికి నాలుగురోజులపాటు పోలీస్ కస్టడీకి ఆదేశించారు. లింగాయత్ మఠాల్లో అత్యంత ప్రముఖమైన ఈ మఠాధిపతి తమపై లైంగిక దాడి జరిపాడని ఇద్దరు మైనర్ బాలికలు ఆరోపించారు. ఆరురోజులక్రితమే ఇందుకు సంబంధించిన కేసును నమోదుచేసారు. స్థానిక కోర్టులో హాజరుపరచగా సామీజీని తమ కస్టడీకి అప్పగించాలని పోలీసులు అభ్యర్థించడంతో నాలుగురోజుల కస్టడీకి ఆదేశించారు. వీల్‌చెయిర్‌లో ఆయన్ను కోర్టుకు తీసుకువెళ్లారు. బెంగళూరుకు 200 కిలోమీటర్ల దూరంలో ఉన్న చిత్రదుర్గ ఆసుపత్రిలోని ఐసియునుంచి ఆయన్ను వీల్‌చైర్‌లో తీసుకెళ్లినట్లు తేలింది. స్వామీజిని జైలునుంచి ఆసుపత్రికి తరలించిన సమాచారం తమకు చెప్పకపోవడంపై కోర్టు పోలీసులను మందలించింది. కస్టడీలోకూడా స్వామీజీకి వైద్య వసతులు ఏర్పాటుచేయాలని ఆదేశించింది. ఆయన ఆరోగ్యస్థితి విషమిస్తే వెంటనే ఆసుపత్రికి తరలించాలనికూడా కోర్టు ఆదేశించింది. మరో నిందితుడు రష్మిని కూడా అరెస్టుచేసిన పోలీసులు మరో ముగ్గురుకోసం పోలీసులు గాలింపు జరుపుతున్నారు. మురుగమఠాన్ని శివమూర్తి మురుఘశరణారు పర్యవేక్షణలో ఉంచారు. లింగాయత్ మఠాల్లో అత్యంత ప్రముఖమైన మఠ:గా గుర్తింపుపొందింది. స్వామీజీపై పోక్సో చట్టం కింద, ఎస్‌సిఎస్టీ అత్యాచారనిరోధక చట్టం కింద కేసులునమోదుచేసారు. ముందురోజు రాత్రి 10.15 గంటలకు స్వామీజీ అరెస్టుసందర్భంగా పెద్ద ఎత్తున పురజనులు ఆందోళనకు దిగారు. చిత్రదుర్గ, మైసూరు జిల్లాల్లో భారీ నిరసనలు వెల్లువెత్తాయి. స్వామీజిని అరెస్టుచేసేందుకు మఠం ప్రధాన ద్వారం వద్ద బారికేడ్లు ఏర్పాటుచేసి స్వామిని వెనుకవైపు గుమ్మంనుంచి అరెస్టుచేసి పోలీసులు తరలించారు. న్యాయవాదుల బృందం కర్ణాటక హైకోర్టు రిజిస్ట్రారుకు లేఖరాస్తూ పక్షపాత ధోరణితో విచారణ చేయకూడదన్నారు.



# ఒక్కరోజులో కరోనా కేసులు 6,168 మృతులు 21 మంది

### దేశంలో మొత్తం కరోనా బాధితులు4,44,39,930

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, సెప్టెంబరు2: భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 6,168కసులు నమోదయ్యాయి. 21మంది మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,44,39,930కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,38, 55,365 మంది కోలుకున్నారు.

# జాతీయ భాషగా సంస్కృతం - పిల్ తోసిపుచ్చిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** జాతీయ భాషగా సంస్కృతాన్ని ప్రకటించాలంటూ దాఖలైన పిటిషన్‌పై శుక్రవారం సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. జస్టిస్ ఎంఆర్ షా నేతృత్వంలోని ధర్మాసనం ఇది పార్లమెంటు పరిధిలోని అంశమని, రాజ్యాంగం, విధానపరమైన మార్పులు దీనికి అవసరమని తేల్చిచెప్పింది. ఇందులో సుప్రీంకోర్టు ఏమీ చేయలేదని తెలిపింది. ప్రస్తుతం భారత్‌లో జాతీయ భాషగా హిందీ ఉంది. అయితే మిగతా భాషల్ని కూడా జాతీయ భాషలుగా ప్రకటించాలనే డిమాండ్లు ఎప్పటి నుంచో ఉన్నాయి. ఇదే క్రమంలో సంస్కృతాన్ని జాతీయ భాషగా గుర్తించాలనే డిమాండ్లు కూడా వినిపిస్తుంటాయి. ఇదే క్రమంలో సంస్కృతాన్ని జాతీయ భాషగా గుర్తించాలనే డిమాండ్లు కూడా వినిపిస్తుంటాయి. ఇదే డిమాండ్‌తో సుప్రీంకోర్టులో పిల్ దాఖలైంది. అయితే దీన్ని విచారించిన సుప్రీంకోర్టు ప్రచారం కోసం దాఖలయ్యే ఇలాంటి పిటిషన్‌పై ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేమని తేల్చిచెప్పింది. మీరు సంస్కృతంలో మీ ప్రార్థనను రూపొందించారని, ప్రచారం కోసం మేం ఎందుకు నోటీసు జారీచేయాలి లేదా ప్రకటించాలని సుప్రీంకోర్టు పిటిషనర్‌ను ప్రశ్నించింది.

# పర్యాటక ప్రాజెక్టుల బకాయిలపై దృష్టి సారించాలి



● పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, సెప్టెంబరు, 2, ప్రభాతవార్త :** పర్యాటక శాఖకు లీజుదారులు చెల్లించాల్సిన వాస్తవ బకాయిలపై నివేదిక సమర్పించాలని ఆ శాఖ అధికారులను మంత్రి శ్రీనివాసగౌడ్ ఆదేశించారు. లీజులు చెల్లించకుండా న్యాయస్థానాలలో కేసులు వేసి తాత్సారం చేస్తున్న సంస్థలపై చర్యలు తీసుకోవాలనీ, వివిధ కోర్టులలో న్యాయ వివాదాలతో ఉన్న కేసులు వెంటనే పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శుక్రవారం పర్యాటక శాఖ పరిధిలో ఉన్న పిపిపి పద్దతిలోని టూరిజం ప్రాజెక్టుల బకాయిలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. పర్యాటక శాఖకు రూ.15 బకాయి పడిన స్నో వరల్డ్‌ను సీజ్ చేయడం జరిగిందని అధికారులు మంత్రికి వివరించగా, స్నో వరల్డ్‌ను పర్యాటక శాఖ ఆధ్వర్యంలో కొనసాగించాలన్నారు. సమీక్షలో వివిధ పత్రికలలో పర్యాటక శాఖకు చెల్లించాల్సిన రూ.234 కోట్లు బకాయిలు ఉన్నట్లు వచ్చిన వార్తలలో వాస్తవం లేదని పర్యాటక శాఖ ఉన్నతాధికారులు మంత్రికి వివరించారు. కాగా, ఈనెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో ఫుడ్ ఫెస్టివల్స్, సాంస్కృతిక కార్యక్రమాలు టూరిజం రంగంలో అద్భుతమైన పనితీరును ప్రదర్శించిన సంస్థలకు ప్రోత్సాహకాలు అందజేయాలని ఈ సందర్భంగా మంత్రి అధికారులను ఆదేశించారు.

## పర్యాటక ప్రాంతాలకు టిఎస్ఆర్టీసి ప్రత్యేక ప్యాకేజీ

### ప్రారంభించిన చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్

**హైదరాబాద్, సెప్టెంబరు, 2, ప్రభాతవార్త :** తెలంగాణలోని పర్యాటక ప్రదేశాలు, ప్రకృతి అందాలను వీక్షించేందుకు టీఎస్ఆర్టీసి ప్రత్యేక ప్యాకేజి ప్రకటించింది. హైదరాబాద్ ఎంజీబీఎస్ బస్టాండు, జేబీఎస్ ప్రధాన బస్టాండుల నుంచి పోచంపాడు, పొచ్చెర, కుంటాల జలపాతాలకు బస్సు సర్వీసులను సంస్థ చైర్మన్, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాటక రంగాలను మరింత అభివృద్ధి చెందే విధంగా ఆర్టీసి సంస్థ నేరుగా పర్యాటక ప్రదేశాలకు బస్సు సర్వీసులను నడపడం జరుగుతుందన్నారు. విహార యాత్రలు చేసే వారికి అనువుగా ఆర్టీసి బస్సు సౌకర్యాలు అందించడం జరుగుతుందనీ, ప్రజలంతా ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోచంపాడు, పొచ్చెర, కుంటాల జలపాతాలకు ప్రత్యేకంగా బస్సులు కేటాయించామనీ, ఈ బస్సులు హైదరాబాద్ ఎంజిబిఎస్ నుంచి ఉదయం 5 గంటలకు బయల్దేరి నేరుగా పర్యాటక ప్రదేశాలకు ప్రయాణికులను చేర్చడం జరుగుతుందన్నారు. మొత్తం మూడు ప్రదేశాలకు ఒక్కొక్కరికి పెద్దలకు రూ.1099, పిల్లలకు రూ.599 చార్జీగా నిర్ణయించడం జరిగిందన్నారు. టికెట్లు బుక్ చేసుకోవడానికి టీఎస్ ఆర్టీసి వెబ్‌సైట్‌ను సందర్శించాలని చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కాగా, విజయవాడ, బెంగళూరు వెళ్లే గరుడ ప్లస్ బస్సు చార్జీలు 10 శాతం తగ్గిస్తున్నట్లు టీఎస్ఆర్టీసి చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ తెలిపారు. ప్రయాణికుల సౌలభ్యం, ప్రజా రవాణా సౌకర్యంను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.

## హైదరాబాద్ సమీపంలో రూ.200 కోట్లతో రాధాకృష్ణ మందిరం నిర్మిస్తాం

### మంత్రి ఇంద్రకరణ్‌కు ఇస్కాన్ ప్రతినిధుల వినతి

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** హైదరాబాద్ సమీపంలో రూ.200 కోట్ల వ్యయంతో రాధాకృష్ణ మందిరం నిర్మించాలని ఇస్కాన్ ప్రతిపాదించింది. 25 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించ తలపెట్టిన ఈ మందిర నిర్మాణానికి భూమిని కేటాయించాలని మంత్రి ఇంద్రకరణ్‌కు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు శుక్రవారం ఇస్కాన్ ప్రతినిధులు అరణ్య భవన్‌లో మంత్రిని కలసి వినతిపత్రం సమర్పించారు. హైదరాబాద్‌కు సమీపంలో సంగారెడ్డి జిల్లాలో సాధారణ ధరకు లీజు పద్దతిలో అనువైన స్థలాన్ని కేటాయించాలని మంత్రిని కోరారు. ఈ అంశాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళతానని ఆయన ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఇస్కాన్ విశాఖ నగర శాఖ అధ్యక్షుడు సాంబదాస్ ప్రభుజీ మాట్లాడుతూ కలకాలం నిలచిపోయేలా సర్వాంగ సుందరంగా చరిత్రలో నిలచిపోయేలా ఆధ్యాత్మికంగా హైదరాబాద్‌ను విశ్వవ్యాప్తంగా చూపించాలనే ఆశయంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా రాధాకృష్ణ ఆలయ నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించామని చెప్పారు. మందిర ప్రాంగణంలో గురుకులం, వృద్ధాశ్రమం, గోశాల కూడా నిర్మించనున్నట్లు తెలిపారు. సమావేశంలో దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### పబ్ వద్ద బాలికపై గ్యాంగ్‌రేప్ ఘటనలో

## మైనర్లను మేజర్లుగా గుర్తించాలని పిటిషన్

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన జూబ్లీహిల్స్‌లోని అమ్నీషియా పబ్ వద్ద రొమేనియా దేశానికి చెందిన మైనర్ బాలికపై జరిగిన సామూహిక అత్యాచార ఘటనలో నిందితులుగా వున్న ఐదుగురు మైనర్లను మేజర్లుగా గుర్తించాలని పోలీసులు నాంపల్లి కోర్టులో శుక్రవారం పిటిషన్ దాఖలు చేశారు. గత మే నెల 31వ తేదీన జరిగిన ఈ దారుణంపై పోలీసులు ఆలస్యంగా స్పందించడం, ఇదే సమయంలో దీనిపై రాజకీయ దుమారం రేగడం తెలిసిందే. దీంతో ఈ ఘటనను పో లీసులు తీవ్రంగా పరిగణించి మైనర్ బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డ ఆరుగురు నిందితులను అరెస్టు చేయడం విదితమే. ఇందులో ఒకడు మేజర్ కాగా మిగతా ఐదుగురు మైనర్లు, నిందితులకు కొద్ది రోజుల క్రితం బెయిలు కూడా లభించింది. మరోవైపు ఐదుగురు మైనర్లను మేజర్లుగా పరిగణించాలని కోర్టును కోరతామని ఈ కేసును విచారిస్తున్న జూబ్లీహిల్స్ పోలీసులు కోరడం విదితమే. ఇందుకు అనుగుణం గా ఇదే పోలీసు స్టేషన్‌కు చెందిన అధికారులు నాంపల్లి కోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేశారు. ఐదుగురు నిందితులకు మెచ్యూరిటీ లెవల్స్ అధికంగానే వున్నాయని, ఇదే సమయంలో మేజర్లకు వుండాల్సిన అన్ని లక్షణాలు వీరికి వున్నాయని ఆ పిటిషన్‌లో పోలీసులు తెలిపారు. పోలీసుల పిటిషన్‌ను నాంపల్లి కోర్టు విచారణకు స్వీకరించింది. దీనిపై విచారణ చేబట్టేందుకు కోర్టు నిర్ణయించింది.

## నకిలీ ఎడ్యుకేషన్ సర్టిఫికెట్ల తయారీదారుడు అరెస్టు

**హైదరాబాద్ (సరూర్‌నగర్), సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** నకిలీ విద్యార్హత ధృవపత్రాలను తయారు చేసి విక్రయించే ఓ వ్యక్తిని పహాడీషరీఫ్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. శుక్రవారం పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్‌లో ఇన్స్‌పెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వనస్థలిపురం ఎసిపి పురుషోత్తంరెడ్డి కేసు వివరాలను వెల్లడించారు. ఎసిపి కథనం ప్రకారం చాంద్రాయణగుట్ట బండ్లగూడలోని కుబా కాలనీ జెబిఎ హిల్స్‌కు చెందిన మహ్మద్ ఖలీముద్దీన్ (42) మోటార్ సైకిల్‌పై గురువారం పహాడీషరీఫ్ వై జంక్షన్ వద్ద నుండి వెళ్తుండగా అదే సమయంలో అక్కడ సిబ్బందితో కలిసి తనిఖీలు చేస్తున్న ఎస్ఐ నయీముద్దీన్ ఆపాడు. ఈ మేరకు సోదాలు చేయగా డిక్కీలో జెఎన్‌టియు, ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన మార్కుల మెమోలు కనిపించాయి. దీంతో పరిశీలించిన పోలీసులకు అనుమానం వచ్చి ప్రశ్నించగా అవి నకిలీవని తేలింది. ఖలీముద్దీన్ అవసరమున్న వారికి ఆర్డర్లపై నకిలీ సర్టిఫికెట్లు తయారు చేసి డబ్బులకు విక్రయిస్తాడని తెలుసుకున్న పోలీసులు అతనిపై కేసును నమోదు చేశారు. అతని ఇంటిని తనిఖీ చేసి నకిలీ సర్టిఫికెట్ల తయారీకి ఉపయోగించే లాప్‌టాప్, ప్రింటర్, లామినేషన్ మిషన్, స్కూళ్లు, కాలేజీలు, యూనివర్సిటీలకు సంబంధించిన నకిలీ స్టాంపులను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని శుక్రవారం రిమాండ్‌కు పంపి నట్లు ఎసిపి తెలిపారు.

## వైఎస్ విజన్ ఉన్న నేత: కేంద్రమాజీ మంత్రి జైరాంరమేష్

● బలమైన ఆశయంతో పోలవరానికి బాటలు: కెవిపి



**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** వైఎస్సార్ విజన్ ఉన్ననేత అని పోల వరం ప్రాజెక్ట్‌ను వైఎస్ హయాంలోనూ చాలావరకు పనులు పూర్తి చేశారని కేంద్ర మాజీమంత్రి జైరాం రమేష్ అన్నారు. ఈమేరకు శుక్రవారం జూబ్లీహిల్స్‌లో జరిగిన కార్యక్రమం లో సీనియర్ కాంగ్రేస్ నేత, మాజీ రాజ్యసభ సభ్యుడు కె.వి.పి రామచంద్రారావు రాసిన 'జలయజ్ఞం పోలవరం ఒక సాహసి ప్రయాణం' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జైరాం రమేష్ వర్చువల్ పద్దతిలో మాట్లాడారు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత పోలవరం ప్రాజెక్టుకు జాతీయ హోదా లభించిదన్నారు. వైఎస్ సాగునీటి పారుదలకు మాత్రమే కాకుండా సంక్షేమానికి కూడా ప్రాధాన్యత ఇచ్చారన్నారు. కెవిపి రామచంద్రా రావు మాట్లాడుతూ తాను సాధించగలనన్న దృఢ సంకల్పంతో పోలవరం ప్రాజెక్టును వైఎస్ తలకెత్తుకుని బలమైన ఆశయంతో బాటలు వేశారన్నారు. తాను రాజ్యసభ సభ్యుడిగా 2020 వరకు పోలవరం ప్రాజెక్ట్ కోసం రాజ్యసభలో పోరాడానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చలమేశ్వర్‌రావు, కాంగ్రేస్ నేతలు, వైఎస్ సన్నిహితులు రఘువీరారెడ్డి, కొనతాల రామకృష్ణ, వట్టి వసంతకుమార్, ఆనం రాంనారాయణరెడ్డి, ఉండవల్లి అరుణ్‌కుమార్, రఘురామకృష్ణం రాజు, సుబ్బిరామిరెడ్డి, పొన్నాల లక్ష్మయ్య, ఐవైఆర్ కృష్ణారావు, చలసాని శ్రీనివాస్, సిపిఐ సీనియర్ నేత నారాయణ తదితరులు హాజరయ్యారు.

## ఖైరతాబాద్ గణేశుడికి కొత్వాల్ దంపతుల ప్రత్యేక పూజలు



ఖైరతాబాద్ గణేశుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కొత్వాల్ ఆనంద్ దంపతులు

**హైదరాబాద్, సెప్టెంబరు, 2, ప్రభాతవార్త :** సిటీ కొత్వాల్ సి.వి ఆనంద్ దంపతులు ఖైరతాబాద్ వినాయకుడి వద్ద శుక్రవారంనాడు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహ కులు ఆనంద్ దంపతులకు స్వాగతం పలికారు. అనంతరం ఆనంద్ దంపతులు వినాయకుడి విగ్రహం వద్ద పూజలు నిర్వహిం చారు. పూజల అనంతరం నిర్వాహకులు ఆనం ద్ దంపతులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

### సమస్యల పరిష్కారానికి దశలవారీగా ఉద్యమం

### సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం(ఎస్‌జీటీయు) డిమాండ్ చేసింది. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీ ఉద్యమం చేపట్టనున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కరివేద మహిపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం తెలిపారు. సమస్యల పరిష్కారానికి మంత్రులకు, ఎంపీలు, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు ఇస్తూ.. నిరసనలు చేపడుతూ.జిల్లా కేంద్రాల్లో ధర్నాలు చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. చివరిగా ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్టు స్పష్టం చేశారు. విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా ప్రతి ప్రాథమిక పాఠశాలకు కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా చూడాలని.. ప్రభుత్వ పాఠశాల్లో సర్వీస్ పర్సన్స్‌ను నియమించాలన్నారు. ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో ఒక ఆదర్శ ప్రాథమిక పాఠశాలను ఏర్పాటు చేసి ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు, పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయుడు ఉండేలా చూసినప్పుడే ఎఫ్ఎల్ఎన్‌లో భాగంగా ఆశించిన లక్ష్యాలు సాధించగలుగుతామన్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటు మొదటగా విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న ప్రాథమిక పాఠశాలలకు చేయాలన్నారు. విద్యావాలంటీర్లను నియమించాలని.. 10వేల పీఎస్‌హెచ్ఎం పోస్టుల మంజూరుకు ఉత్తర్వులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా బదలీలు, పదోన్నతులు చేపట్టి, ఖాళీలలో కొత్త నియామకాలు చేపట్టాలన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. పాఠశాలలకు గ్రాంట్లను విడుదల చేస్తూ.. మన ఊరు- మన బడి నిధులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. జీవో నంబర్ 317 బాధితులకు న్యాయం చేయాలని.. అన్ని అప్పీళ్లను పరిష్కరించాలని మహిపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## కొల్చారం శివారులో చిరుత సంచారం

### రైతులు, పశువుల కాపరులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: అటవీ అధికారుల సూచన

**కొల్చారం, సెప్టెంబరు 2 ప్రభాతవార్త:** కొల్చారం శివారు ప్రాంతంలో చిరుత పులి సంచరి స్తున్న విషయం వాస్తవమేనని, రైతులు, పశువుల కాపరులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శ్రీహరి, బీట్ ఆఫీసర్ శారద అన్నారు. కొల్చారం గ్రామ శివారులోని చౌరిగారి నర్సింలు వ్యవసాయ పొలంలో చిరుత సంచరించిన ఆనవాళ్లు కనిపించడంతో పాటు కుక్క చనిపోవడంతో చౌరిగారి భాస్కర్ ఫారెస్ట్ అధికారులకు చరవాణి ద్వారా సమాచారం అందించగా, ఆ ప్రాంతాన్ని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శ్రీహరి, బీట్ ఆఫీసర్ శారదలు శుక్రవారం సందర్శించి పరిశీలించారు. చిరుత సంచరించిన ఆనవాళ్లు క్షుణ్ణంగా పరిశీలించారు. గత వారం రోజుల క్రితం అదే గ్రామానికి చెందిన ఎండుగుల నవీన్ అనే రైతుకు చెందిన లేగ దూడ అపహరించింది చిరుత పులియే అని అన్నారు. శివారు ప్రాంతంలో చిరుతపులి సంచరిస్తుందని, రైతులు, పశువుల కాపరులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శ్రీహరి, బీట్ ఆఫీసర్ శారదలు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు భాస్కర్ తదితరులు ఉన్నారు.

## చేప, రొయ్య పిల్లల టెండర్లలో అవినీతిపై మత్స్యకార సంఘం నిరసన.. అరెస్టు



**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2022-23 లో రూ. 113 కోట్ల బడ్జెట్‌తో ఇస్తున్న ఉచిత చేప, రొయ్య పిల్లల టెండర్లలో జరిగిన అవినీతిని నిరసిస్తూ తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మక సంఘం ఆందోళన చేయగా పోలీసులు వారిని అరెస్టు చేశారు. ఈ మేరకు శుక్రవారం నాడు మాసాబ్‌ట్యాంక్ మత్స్య భవన్ ముందు తెలంగాణ మత్స్య కారులు మత్స్య కార్మక సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరెంకల నర్సింహ్మా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ , రాష్ట్ర ఉపాధ్యక్షులు మురారి మోహన్ నేతృత్వంలో ధర్నా చేపట్టారు. చేప రొయ్య పిల్లల టెండర్లలో జరిగిన అవినీతిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించుటకు అలాగే సంబంధిత బాధ్యులను శిక్షించుట, పంపిణీలో ఆలస్యం అవుతున్నందుకు గాను సిఎం కెసిఆర్ వెంటనే జోక్యం చేసుకుని టెండర్లు రద్దు చేసి సొసైటీల బ్యాంకు అకౌంట్లలో నగదు జమ చేయాలని డిమాండ్ చేశారు. తమ సంఘం రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాల నుండి ఈ అవినీతిపై అనేక ఆందోళనలను చేపట్టి, మత్స్యశాఖ మంత్రికి, కమిషనర్‌లకు పలు దఫాలుగా వినతిపత్రాలు ఇచినట్లు వారు వెల్లడించారు. తెలంగాణ మత్స్య సొసైటీలలో మధ్య దళారీ వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా ఉచిత చేప, రొయ్య పిల్లల పథకం ప్రారంభించినా కొద్ది మంది అవినీతి అధికారులు, అధికార పార్టీ పాలక వర్గాలు మళ్లీ తమ కమీషన్ల లాభాల కోసం ఈ పథకాన్ని దళారీలకు ఉపయోగపడే విధంగా మార్చారని వారు ఆరోపించారు. ఈ పథకంలో 40 శాతం కూడా మత్స్యకారులకు లబ్ధి జరగటం లేదన్నారు. చేప రొయ్య పిల్లల నాణ్యతలో సంఖ్యలో అనేక లోపాలు ఉన్నాయన్నారు. జిల్లాల మత్స్యశాఖ అధికారులు, సొసైటీల పాలక వర్గాలకు ప్రభుత్వం ఉచితంగా ఇస్తుంది కదా.. పోసుకోండి అంటూ అధికారులకు, టెండర్ దారులకు ఈ పథకం లాభాల పంటగా మార్చారన్నారు. రొయ్య పిల్లల టెండర్ బిడ్లు కూడా అవినీతే చోటు చేసుకుందని వారు ఆరోపించారు. ఒక డ్రమ్ములో మూడు లక్షల 50 వేల రొయ్య పిల్లలు ఉండాలని, కానీ మత్స్యశాఖ అధికారుల సహకారంతో టెండర్ దాఖలులో ఒకే డ్రమ్ము రొయ్య పిల్లలను అనేక చెరువుల్లో వదులుతూ ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని వారు మండిపడ్డారు. ఈ చర్యను నిరసిస్తూ తాము మత్స్య భవన్ ముందు ధర్నా చేస్తున్నట్లు వెల్లడించారు. కాగా ఈ ధర్నాను పోలీసులు అడ్డుకుని వారిని అరెస్టు చేసి గోష మహల్ పిఎస్‌కు తరలించారు. మత్స్య భవన్ ముందు ఆందోళన చేపట్టిన వారిలో ముత విజయ్, రాష్ట్ర సహాయ కార్యదర్శి తెలు ఇస్తారి తదితరులు ఉన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్సీలు రవీంద్రనాయక్, రాములునాయక్, అశోక్ రాథోడ్ తదితరులు

## 14 నుంచి 'గిరిజన రిజర్వేషన్ పోరుయాత్ర'

### గిరిజన సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** గిరిజన రిజర్వేషన్లను 6శాతం నుంచి 10శాతానికి పెంచాలని డిమాండ్ చేస్తూ ఈనెల 14నుంచి 30వరకు 17రోజులపాటు 350 కిలోమీటర్లు 'గిరిజన రిజర్వేషన్ పోరు యాత్ర' నిర్వహిస్తున్నట్లు గిరిజన సంఘాల జేఏసీ ప్రకటించింది. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ రాథోడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీలు రవీంద్రనాయక్, రాములు నాయక్ తదితరుల హాజరై కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తండాలను రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా గుర్తించి, కర్ణాటక తరాహ్ తండా ఫైనాన్స్ డెవలప్‌మెంట్ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. అలాగే గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకు 2006 అటవీ హక్కుల చట్టం ద్వారా పోడు భూములకు పట్టాలు ఇచ్చి గిరిజనులను ఆదుకోవాలన్నారు. అంతేకాకుండా బంజారా భాష గోర్బోలిని రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చి భాషకు లిపిని కల్పించి అభివృద్ధి చేయాలన్నారు. అలాగే బంజారాల ఆరాధ్య దైవమైన సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతిని సెలవు దినంగ ప్రకటించి బంజారాహిల్స్ ప్రాంతంలో 5ఎకరాల స్థలం కేటాయించి మేరామయాడి, సేవాలాల్ మహారాజ్ జ్ఞాన మందిరాలను నియమించాలన్న డిమాండ్‌లతో ఈయాత్ర ఉంటుందన్నారు. సమావేశంలో ఓయూ జేఏసీ నేత సంపత్‌నాయక్, కార్పొరేటర్ నీలారవినాయక్, బాబీపైలట్, దేవ్‌సింగ్, రాజు నాయక్, రవినాయక్, ధర్మానాయక్, విజయ్‌సింగ్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ఐటి విద్యార్థులకు అండగా ఉంటాం

● యూనివర్సిటీలో రాజకీయ జోక్యాన్ని సహించం

● విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి

● టిజెఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం



దీక్షా శిబిరం వద్ద మాట్లాడుతున్న టిజెఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం

**ముధోల్, ప్రభాతవార్త:** బాసర ట్రిపుల్ఐటి విద్యార్థులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఉంటామని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. శుక్రవారం ముథోల్‌లోని ఐబి చైరస్తా వద్ద సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం ఎదుట నియోజకవర్గ టీజేఎస్ ఇంచార్జి సర్దార్ వినోద్ కుమార్ చేపట్టిన సమరదీక్ష శిబిరానికి సందర్శించి మాట్లాడారు. విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా సందర్శించడానికి వచ్చే ప్రతిపక్ష నాయకులు, పోషకులను అరెస్టు చేయడం తగదన్నారు. ట్రిపుల్ఐటీ మెస్ కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు కళాశాలలో చేరే సమయంలో చేసే ఇన్సూరెన్స్‌లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

యూనివర్సిటిలోని సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు నాన్‌యమైన విద్యతక్ష పాటు భోజన వసతి కల్పించాన్నారు. పురుగులున్న అన్నాన్ని తిని విద్యార్థులు అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు ఉన్నాయని వివరించారు. కళాశాలలో ఖాళీలను భర్తీ చేయడంతో పాటు రెగ్యూలరన వీసిని నియమించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి ఎన్నో కలలుకని ట్రిపుల్ఐటిలో చేరే విద్యార్థులకు సైన వసతులు లేక ఆందోళన బాట పట్టడం సిగ్గుచేటు అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ప్రతుభుత్వంపై ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం సైతం విద్య వ్యవస్థపై నిర్లక్ష్య ధోరణి విడనాడి వసతుల కల్పనపై దృష్టి సారించాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టల్లోని సమస్యలను తెలుసుకొని త్వరలోనే హైదరాబాద్‌లో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహిస్తామన్నారు. అదే విధంగా గురుకుల పాఠశాలలో సైతం నెలకొన్న సమస్యలపై పోరాడుతామని స్పష్టం చేశారు. సమస్యలపై పోరాడితేనే పరిష్కారం అవుతాయని అన్నారు. అదే విధంగా వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీఆర్ఏలకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. వీఆర్ఏలకు తెలంగాణ జన సమితి సంపూర్ణంగా మద్దతు తెలుపుతుందని వివరించారు. ట్రిపుల్ ఐటిలో రాజకీయ నాయకుల జోక్యం తగ్గించి విద్యార్థులకు అన్ని రకాల వసతుల కల్పించే దిశగా ప్రయత్నం చేయాలన్నారు. సమర దీక్షతోనైనా ప్రభుత్వానికి కనువిప్పు కలుగుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గ ఇంచార్జి సర్దార్ వినోద్‌ను ప్రత్యేక్షంగా అభినందించారు.

చనిపోయిన విద్యార్థికుటుంబానికి ప్రభుత్వం కోటి ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయడంతో పాటు కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవడానికి మందులకు రావాలని అన్నారు. భావి భారత పౌరులుగా ఎదుగుతున్న సమయంలోనే విద్యార్థులు ఆతన్మత్యలకు పాల్పడడం కలిచి వేసిందని పేర్కొన్నారు. ఆతన్మత్యలు సమస్యలను పరిష్కారం కావని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో సైతం ఉపాధ్యాయులు లేక విద్య వ్యవస్థ కుటుంపడుతుందని వెల్లడించారు. ప్రభుత్వం ప్రైవేటు విద్యాసంస్థలపై చూపుతున్న ప్రేమ భ్రుత్వ విద్య సంస్థలపై చూపితే నిరుపేద విద్యార్థులకు ఉన్న విద్యను అభ్యసించే అవకాశం ఉంటుందన్నారు. విద్య వ్యవస్థ మెరుగుపరిచేందుకు తమ విద్యను అభ్యసించే అవకాశం ఉంటుందన్నారు. విద్య వ్యవస్థ మెరుగుపరిచేందుకు తమ వంతుగా పోరాడుతామని వివరించారు. సమర దీక్షకు బీజేపి జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ పడకండి రమాదేవి, ముథోల్ సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్ సైతం సంఘీభావం తెలిపారు. అలాగే వీఆర్ఏల సంఘం సభ్యులు సైతం మద్దతు తెతలిపారు. వీఆర్ఏ సంఘం సభ్యులు ప్రొఫేసర్ కోదండరాంకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ రైతు విభాగం అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు విజయ్‌కుమార్, ఐఎఫ్‌టియూ జిల్లా అధ్యక్షుడు రామలక్ష్మణ్, నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమభవన్ ముందు ధర్నా చేస్తున్న బిసి సంఘం నాయకులు, విద్యార్థులు

## విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుంటే ప్రగతిభవన్‌ను ముట్టడిస్తాం: జాజుల

**హైదరాబాద్ (మెహిదీపట్నం), సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుంటే ప్రగతి భవన్‌ను ముట్టడిస్తామని తెలంగాణ రాష్ట్ర బి.సి. సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు. గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని, పెరిగిన ధరల ప్రకారం మెస్ చార్జీలు పెంచడంతో పాటు మహాత్మా జ్యోతిబాపూలే బి.సి గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర బి.సి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మాసబ్‌ట్యాంక్‌లోని సంక్షేమ భవన్ ముందు ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ...ప్రైవేటు విద్యా సంస్థలలో చదువుతున్న అర్హులైన పేద బి.సి విద్యార్థులకు మంజూరు కావాల్సిన ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను గత మూడు సంవత్సరాలుగా విడుదల చేయకపోవడంతో విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బంగారు తెలంగాణ అంటూ నిత్యం గొప్పలు చెప్పే ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యార్థుల ఫీజురియంబర్స్‌ను ఎందుకు విడుదల చేయడం లేదని ప్రశ్నించారు. ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్నటువంటి 3,200 కోట్లను వెంటనే విడుదల చేయడంతో పాటు పెరిగిన నిత్యావసర ధరల ప్రకారం కళాశాల విద్యార్థుల మెస్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. మహాత్మా జ్యోతిబాపూలే బి.సి గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, డైట్ చార్జీలను వెంటనే పెంచకుంటే విద్యార్థుల సత్తా ఏమిటో చూపిస్తామన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, బి.సి సంక్షేమశాఖ కమిషనర్ బుర్ర వెంకటేశంకు వినతిపత్రం అందజేశారు. ధర్నాలో బి.సి విద్యార్థి సంఘం కేంద్ర అధ్యక్షులు తాటికొండ విక్రంగౌడ్, బి.సి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుల్వచర్ల శ్రీనివాస్ నాయకులు సదానందం, కునుకుంట్ల విజయ్‌కుమార్, శ్యాంకుమార్, నరేష్, మహేష్‌గౌడ్, అంజనేలు, సింగం నాగేశ్వర్, మధు, భాస్కర్‌గౌడ్, మణిమంజలి, గౌతమి విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అణుబాంబుల్లా పేలిన గ్యాస్‌సిలిండర్లు

### ప్రకాశం జిల్లాలో ఘోరప్రమాదం

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** ప్రకాశం జిల్లా కొమరోలు మండలం దద్దవాడ గ్రామ సమీ పంలో గురువారం అర్ధరాత్రి భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. కర్నూలు నుంచి ఉలవపాడు గ్యాస్ సిలిండర్ లోడ్‌తో వెళ్తున్న ఏపీ 21టిఎ 3476 లారీలో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాపించాయి. లారీ డ్రైవర్ మోహనరాజు అప్రమత్తమై దద్దవాడ గ్రామం దాటిన తర్వాత లారీని నిలిపి వేశాడు. మంటలు దావానలంగా వ్యాపిం చడంతో డ్రైవర్ మోహనరాజు తన ప్రాణాలు రక్షించుకు నేందుకు లారీ దిగిపారి పరు గులు పెట్టి పోలీసులకు సమాచారం అందిం చాడు. కాని మంటలు అప్పటికే వ్యాప్తి చెం దాయి. లారీలో మొత్తం 306 గ్యాస్ సిలిం డర్లు ఉండగా అందులో



24 కమర్షియల్ సిలిండర్లు ఉన్నాయి. 306 సిలిండర్లలో 100 సిలిండర్లకు పైగా అగ్నిప్రమాదంలో పేలిపోయాయి. ఈ సంఘటనతో స్థానిక గ్రామ ప్రజలు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారు. రంగంలోకి దిగిన పోలీసు, అగ్నిమాపకశాఖ అధికారులు దాదా పు ఐదుగంటలకు పైగా శ్రమించి మంటలను అదుపు చేశారు. నలుగురు ఎస్సైలు, ఇద్దరు సీఐలు, డీఎస్పీ ఏడు గంటలకు పైగా రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించారు. ముందస్తు జాగ్రత్తగా ట్రాఫిక్‌ను పోలీసులు ఇతర మార్గాల నుంచి మళ్లించారు. రెస్క్యూ ఆపరేషన్‌లో డీఎస్పీ కిషోర్ కుమార్, గిద్దలూరు సీఐ ఫిరోజ్, కంభం సీఐ రాజేష్ కుమార్, కొమరోలు ఎస్సై సాంబశివయ్య, గిద్దలూరు ఎస్సై బ్రహ్మనాయుడు, బేస్తవారిపేట ఎస్సై మాధవరావు, కంభం ఎస్సై నాగమల్లేశ్వరరావు, అగ్నిమాపక శాఖ అధికారి జి.అంజనేయులు, పోలీసు, అగ్నిమాపక శాఖ సిబ్బంది పాల్గొ న్నారు. ఈ రెస్క్యూ భారీ ప్రాణనష్టం నుంచి రక్షించిన లారీ డ్రైవర్‌ని, పోలీసులను స్థానిక గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు.

# వైఎస్‌కు ఘన నివాళులు

### కుటుంబసభ్యులతో కలిసి ఇడుపులపాయలో ఏపి సిఎం జగన్

**వేంపల్లె, సెప్టెంబరు 1, ప్రభాతవార్త:** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇడుపులపాయకు విచ్చేశారు. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం 8.40గంటలకు డాక్టర్ వైఎస్ఆర్ ఘాట్ వద్దకు సీఎం జగన్ చేరుకుని తల్లి వైఎస్ విజయమ్మ, భార్య భారతి, సోదరి షర్మిల, కుటుంబ సభ్యులతో కలిసి నివాళులు అర్పించారు. వైఎస్ఆర్ సమాధికి పూలమాలలు వేసి ప్రార్థనలు చేశారు. ఉప ముఖ్యమంత్రి అం జాద్‌బాషా, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, రాష్ట్ర బీసీ, బలసంక్షేమ శాఖ మంత్రి శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, ఎంపీ వైఎస్ అవి నాష్‌రెడ్డి, ఎమ్మెల్సీలు పోతుల సునీత, గంగుల ప్రభాకర్‌రెడ్డి, జడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమర్ నాథ్‌రెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబు, ఎమ్మె ల్యేలు రఘురామిరెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, డాక్టర్ సుధ, పార్థసారథి, జితేంద్రనాథ్‌రెడ్డి, ఏపీ ఎస్ఆర్టీసీ ఛైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డి, తదితరులు వైఎస్ఆర్ సమాధి వద్ద పుష్ప గుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. అలాగే వైఎస్ఆర్ ఘాట్ వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసరెడ్డి, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు పులి సునీల్‌కుమార్, మల్లెల ఝాన్సీ, రాజంపేట యానాదయ్య, జింకా విజయలక్ష్మి, తదితరులు ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉన్నారు. అనంతరం ఇడుపుల పాయ ఎస్టేట్‌లో పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి పనులపై నాయకులు, అధికారులతో సీఎం జగన్ సమీక్ష నిర్వహించారు.



శుక్రవారం వైఎస్ఆర్ సమాధి వద్ద నివాళులర్పిస్తున్న వైఎస్‌విజయమ్మ, వైఎస్ షర్మిల, సిఎం వైఎస్ జగన్

**మండలాల వారీగా సిఎం సమీక్ష:** వేంపల్లె, చక్రా యపేట మండలాల్లోని ప్రజాప్రతి నిధులు, వైఎస్ ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఇడుపుల పాయలో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. మండలాల వారిగా నాయకులతో సమావేశమై వారి నుంచి వినతులు స్వీకరించారు. వారి సమ స్యలను ఓపికతో విని సమస్యలను పరిష్కరి స్తామని తెలిపారు.

### 2002 నాటి అల్లర్ల కేసులో నిందితురాలు

## తీస్తా సెతల్వాద్‌కు తాత్కాలిక బెయిల్ మంజూరు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** హక్కుల కార్యకర్త తీస్తా సెతల్వాద్‌కు సుప్రీంకోర్టు శుక్రవారం మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. సెతల్వాద్ కేసులో దాఖలైన రెగ్యులర్ బెయిల్ గుజరాత్ హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున రెగ్యులర్ బెయిల్ వచ్చే వరకు తాత్కాలిక బెయిల్ పని చేస్తుంది. ఒక మహిళ అయినప్పటికీ గత జూన్ 25 నుంచి సెతల్వాద్ కస్టడీలో ఉన్నారనే అంశాన్ని పరిగణనలోకి తీసుకుని ఆమెకు సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ యుయు లలిత్ నేతృత్వంలోని ప్రత్యేక బెంచ్ తాత్కాలిక బెయిల్ మంజూరు చేసింది. 2002 నుంచి 2012 మధ్య కాలంలో తీస్తా సెతల్వాద్‌పై నేరారోపణ చేయబడిందని సుప్రీంకోర్టు ప్రస్తావించింది. ఆమెను దర్యాప్తు సంస్థ ఏడు రోజులపాటు కస్టడీలో ఉంచి విచారణ జరిపిందని సుప్రీంకోర్టు తెలిపింది. సెతల్వాద్‌పై నమోదైన కేసు యోగ్యతల ఆధారంగా ఆమెకు తాత్కాలిక బెయిల్ మంజూరు చేయలేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అయితే సుప్రీంకోర్టు ప్రభావమేమీ లేకుండా గుజరాత్ హైకోర్టు స్వతంత్రంగానే ఈ కేసులోని మొత్తం యోగ్యతలను పరిశీలనలోకి తీసుకుంటుందని పేర్కొన్నది. కేవలం మహిళ అనే సాంకేతికతని పరిగణనలోకి చేసుకునే సెతల్వాద్‌కు తాత్కాలిక బెయిల్ మంజూరు చేశామని సుప్రీంకోర్టు గుర్తుచేసింది.



అంతేవిధ్ద ఆమె సహ నిందితులకు సుప్రీంకోర్టు ఆదేశాలు ఎంతమాత్రం వర్తించవు. అయితే ఆమె తాత్కాలిక బెయిల్ షరతులను నిర్ధారించేందుకు సెతల్వాద్‌ను విచారణ కోర్టు ముందు హాజరుపరచాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు పేర్కొన్నది. ఆ షరతుల్లో పెండింగ్‌లో ఉన్న కేసు విచారణకు ఆమె పూర్తిస్థాయిలో సహకరించడంతోపాటు ఆమె పాస్‌పోర్టును కోర్టుకు అప్పగించడం వంటి ఉన్నాయి. 2002 అల్లర్ల కేసుకు సంబంధించి సాక్ష్యాలను తారుమారు చేయడంతోపాటు మోసానికి పాల్పడ్డారన్న ఆరోపణలపై నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా సెతల్వాద్‌ను ముంబైలో గత జూన్ 25న పోలీసులు అరెస్టు చేసిన విషయం విదితమే.

## భక్తులపైకి దూసుకెళ్లిన ఇన్నోవా.. ఆరుగురు మృతి

**గాంధీనగర్, సెప్టెంబరు 2:** గుజరాత్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అరవల్లి జిల్లా కష్టాపూర్ సమీపంలో ఇన్నోవా కారు భీభత్సం సృష్టించింది. బనాస్‌కాంఠాలోని అంబాజీ ఆలయానికి కాలినడకన వెళ్తున్న భక్తులపైకి దూసుకెళ్లింది. ఈ భయానక ఘటనలో ఆరుగురు మృతి చెందారు. మరో



ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై గుజరాత్ ముఖ్యమంత్రి భూపేశ్ పటేల్ తీవ్ర విచారం వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షలు పరిహారం ప్రకటించారు. క్షతగాత్రులకు రూ.50వేలు సాయం అందిస్తున్నారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అంబాజీ ఆలయంలో ప్రతియేటా భద్రర్వ పూనం ఉత్సవాలు నిర్వహిస్తారు. గుజరాత్, రాజస్థాన్‌తో పాటు ఇతర రాష్ట్రాల నుంచి పలువురు భక్తులు తరలివస్తుంటారు. కాలినడకన బనాస్‌కాంఠా వెళ్తారు. ఈ ఏడాది సెప్టెంబర్ 5 నుంచి 10 వరకు ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే భక్తులు మరలావాడి వెళ్తుండగా కారు అదుపుతప్పి వారిపైకి దూసుకెళ్లింది.

## కు.ని మరణాలపై వేగవంతమైన విచారణ

- ఇబ్రహీంపట్నం ప్రభుత్వఆసుపత్రిని సందర్శించిన డిహెచ్ శ్రీనివాస్ కమిటీ
- ఫోరెన్సిక్ రిపోర్టు తరువాతే ప్రభుత్వానికి పూర్తి నివేదిక అందిస్తాం
- దాని ఆధారంగా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం
- క్యాంపు రోజున విధులు నిర్వహించిన వైద్యులపై కమిటీ ప్రశ్నల వర్షం

**ఇబ్రహీంపట్నం, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** ఆగస్టు 25న ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి మరణించిన సంఘటనపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ప్రత్యేక కమిటీ విచారణ వేగవంతం చేశారు. ఈ ఘటనపై శుక్రవారం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిని ప్రభుత్వం నియమించిన నలుగురితో కూడిన ప్రత్యేక కమిటీ సందర్శించింది. ముందుగా ఆసుపత్రిలోని ఆపరేషన్ థియేటర్, ఆసుపత్రిలోని మౌలిక వసతులను పూర్తిగా పరిశీలించారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ జరిగిన రోజు విధులు నిర్వహించిన అధికారులపై డిహెచ్ శ్రీనివాస్ కమిటీ ప్రశ్నల వర్షం కురిపించింది. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇప్పటికే పోస్టుమార్టం రిపోర్టులు వచ్చాయని ఇంకా ఫోరెన్సిక్ రిపోర్టు రావాలని తెలిపారు. ఈ ఘటనపై తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు సీరియస్‌గా ఉన్నారన్నారు. ఫోరెన్సిక్ రిపోర్టు వచ్చాకే ప్రభుత్వానికి కుటుంబ నియంత్రణ మరణాలపై పూర్తినివేదిక అందిస్తామని చెప్పారు. ఈ నివేదిక ఆధారంగా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఆగస్టు 25న 34మందికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ నిర్వహించగా ఇన్‌ఫెక్షన్ సోకి నలుగురు చనిపోయారని మిగిత 30మంది హైదరాబాద్‌లోని నిమ్స్, అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని చెప్పారు. ఇప్పటికే 12మందిని డిశ్చార్జ్ చేసామని మిగిలా వారిని రెండు, మూడు రోజుల్లో డిశ్చార్జ్ చేస్తామని చెప్పారు. ఆపరేషన్ చేసేటప్పుడు పరికరాలను స్టెరిలైజ్ చేసి వాడారని కాని ఎక్కడ పొరపాటు జరిగిందనే విషయంపై దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. ప్రాథమికంగా చిన్న చిన్న ఇన్‌ఫెక్షన్‌తో మరణించినట్లు అంచనా వేశామన్నారు. ఆపరేషన్‌కు వాడిన వాడని పరికరాల నమూనాలు, మెడిసిన్‌ని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించామని పూర్తిస్థాయి నివేదిక రాగానే పూర్తి వివరాలు వెల్లడిస్తామని చెప్పారు. ఇబ్రహీంపట్నంలో వాడిన పరికరాలను, ఆపరేషన్ చేసిన డాక్టర్లు 26న వేర్వేరుగా 60మందికి ఆపరేషన్ చేశారని అక్కడ ఏలాంటి ఇబ్బందులు తలెత్తలేదని, ఇక్కడే ఇబ్బంది జరిగిందని అన్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల మరణాల విషయంలో తమ తప్పు జరిగిందని



మాట్లాడుతున్న డిహెచ్ శ్రీనివాస్

రాబోయే రోజుల్లో మళ్లీ పునరావృతం కాకుండ చర్యలు తీసుకుంటామన్నారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లపై ప్రజలు స్వచ్ఛందంగా చేయించుకుంటున్నారని తెలిపారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వికటించి నలుగురు మృతి చెందడం దురదృష్టకరమని వారికి తన ప్రఘాఢ సానుభూతి తెలిపారు. మృతులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 12లక్షల కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసామని ఇప్పటివరకు ఇలాంటి సంఘటనలు జరగలేదని ఇబ్రహీంపట్నంలో జరగడం బాధాకరమన్నారు.

## బ్రహ్మోత్సవాల్లో భక్తులకు విస్తృత ఏర్పాట్లు

### వాహనసేవలు వీక్షించేలా సకల సౌకర్యాలు: టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి

**తిరుమల, సెప్టెంబరు 2 ప్రభాతవార్తప్రతినిధి:** రెండు సంవత్సరాల తరువాత తిరుమలలో ఈనెల 27వతేది నుంచి మొదలుకానున్న శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భక్తులకు సంతృప్తికరంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి తెలిపారు. ఈ ఏడాది భక్తుల మధ్య ఆలయ మాఢవీధుల్లో స్వామివారి వాహనసేవలు నిర్వ హించేందుకు సమాయత్తమవుతున్నామన్నారు. రెండేళ్లు కరోనాతో ఆలయంలోపల స్వామివారి బ్రహ్మోత్సవాలను ఏకాంతంగా జరిపించామని అయితే ఈ ఏడాది బ్రహ్మోత్సవాలకు భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగ్గట్లు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. ఉదయం, రాత్రి వాహనసేవలు ప్రశాంతంగా నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈనెల 27వతేదీ సాయంత్రం ధ్వజారోహణం, రాత్రి 9గంటలకు తొలివాహనంగా పెద్దశేషవాహనసేవ ఉంటుం దన్నారు. అదేరోజు దేవదేవునికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పట్టువస్త్రాలు సమర్పిస్తారన్నారు. అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు, చర్యలు తీసుకుంటు న్నామన్నారు. ప్రతిరోజూ ఉదయం 8గంటలకు రాత్రి 7గంటలకు వాహనసేవలు ఉంటాయన్నారు.

## అమెరికాలో మంకీపాక్స్ డేంజర్‌బెల్స్

### 30 మంది చిన్నారులకు పాజిటివ్

**వాషింగ్టన్, సెప్టెంబరు 2:** అగ్రరాజ్యం అమెరికాకు మంకీపాక్స్ కలవరానికి గురిచేస్తోంది. 30 మందికిపైగా చిన్నారులు ఈ వైరస్ బారినపడినట్లు ఆ దేశ అంటువ్యాధుల





నియంత్రణ కేంద్రం గణాంకాలు వెల్లడించాయి. వీటి ప్రకారం అమెరికావ్యాప్తంగా ఇప్పటి వరకు 18,417 కేసులు వెలుగుచూశాయి. దేశంలోని మొత్తం 50 రాష్ట్రాల్లోనూ ఈ కేసులు నమోదయ్యాయి. ఎక్కువగా వయోజనులకు సోకుతున్న ఈ వ్యాధి చిన్నారులకూ వ్యాపించడం అమెరికాను ఆందోళనకు గురిచేస్తోంది. 11 రాష్ట్రాల్లోని చిన్నారులు మంకీపాక్స్ బారినపడినట్లు ప్రభుత్వం తెలిపింది. ఒక్క టెక్సాస్‌లోనే 9 మంది చిన్నారులకు ఈ వైరస్ సోకినట్లు పేర్కొంది. అమెరికాలో నమోదైన మొత్తం కేసుల్లో అత్యధికంగా కాలిఫోర్నియాలో 3,291 మంది బాధితులున్నారు. ఆ తర్వాత న్యూయార్క్‌లో 3,273 కేసులు బయటపడ్డాయి. రెండు రోజుల క్రితం టెక్సాస్‌లో తొలి మంకీపాక్స్ మరణం నమోదైంది. 80శాతంలోపు చిన్నారులకు మంకీపాక్స్ సోకితే వారికి ప్రమాదమని అంటువ్యాధుల కేంద్రం హెచ్చరించింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ వివరాల ప్రకారం విశ్వవ్యాప్తంగా 96 దేశాల్లో మొత్తం 41,600 మంకీపాక్స్ కేసులు నమోదయ్యాయి. ఈ వైరస్ కారణంగా కనీసం 12 మంది చనిపోయారు. అత్యధికంగా అమెరికాలోనే ఈ కేసులు వెలుగుచూశాయి.

## ఉమ్మడి ఆదిలాబాద్‌లో పోలీసులకు సవాల్‌గా మారిన భాస్కర్ దళం

**హైదరాబాద్, సెప్టెంబరు 2, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మావోయిస్టులపై ఉక్కుపాదం మోపుతున్న పోలీసులకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో భాస్కర్ దళం సవాల్‌గా మారింది. మావోయిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా కొత్తగా బాధ్యతలు చేపట్టిన మైలారం అడెల్లు అలియాస్ భాస్కర్ (48) తన దళంతో ఉమ్మడి ఆదిలాబాద్‌లో రెండేళ్లుగా ముప్పతిప్పలు పెడుతున్న వైనం పోలీసులకు అంతుచిక్కడం లేదు. రెండేళ్ల క్రితం కొన్ని నెలల పాటు వరుసగా పర్యటనలు చేసి గిరిజన ప్రాంతాలలో కొత్త భర్తీలకు ఏర్పాట్లు చేయడం అప్పట్లో సంచలనం రేపగా దీని తరువాత పోలీసుల కూంబింగ్ కారణంగా ఆజ్ఞాతంలో వెళ్లిన భాస్కర్ దళం నెల రోజులుగా పోలీసులకు కంటిమీద కునుకు లేకుండా చేయసాగింది. రాష్ట్ర కార్యదర్శి హరిభూషన్ కరోనా కారణంగా మరణించిన తరువాత పార్టీకి నూతన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టడం విదితమే. భాస్కర్ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టక ము ందు పార్టీ యాక్షన్ టీంలకు బాధ్యతలు చూసేవారు. ఆ సమయంలోనే మావోయిస్టు యాక్షన్ టీం పూర్వపు ఆదిలాబాద్ జిల్లాలో చురుకుగా వుందని పోలీసులు గుర్తిం చారు. ఈ నేపథ్యంలోనే భాస్కర్ దళాన్ని రూపుమాపేందుకు పోలీసులు ఆదిలాబాద్ జిల్లాతో పాటు మహారాష్ట్ర సరిహద్దుల్లో గల అటవీ ప్రాంతాన్ని జల్లెడ పట్టారు. రె ండేళ్ల క్రితం ఆదిలాబాద్‌తో పాటు పొరుగునే వున్న ఉమ్మడి విషయానికి వస్తే భాస్కర్ దళం మరోసారి ఉమ్మడి ఆదిలాబాద్‌లో పాగా వేసేందుకు కాలుమోపిందని పోలీసులకు సమాచారం అందింది. ఈ నేపథ్యంలోనే ఉమ్మడి ఆదిలాబాద్‌లోని గత నెలలో తనకు బాగా పట్టువున్న తిర్యాణి, బోథ్ మండలంలోని పలు ప్రాంతాలలో వరుసగా పర్యట నలు చేస్తున్నట్లు గుర్తించిన పోలీసులు ఆ ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నారు. ఈ క్రమంలోనే మూడు రోజుల క్రితం బోథ్ మండలం, నిగిని గ్రామ సరిహద్దుల్లో మహా రాష్ట్ర సరిహద్దు ప్రాంతం కైలాషిట్ టేకిడి వద్ద కూంబింగ్ చేస్తున్న పోలీసులకు ఒక గ్రెనేడ్ లభించింది. ఇది పూర్తిగా పేలుడు పదార్థంతో నిండి వుండటంతో దీనిని పో లీసులు పరీక్షల నిమిత్తం పేలుడు పదార్థాల విభాగానికి పంపారు. ఈ గ్రెనేడ్ 15 రోజుల నుంచి నెల రోజులుగా ఇక్కడ వుందని

### మావోయిస్టులను పట్టుకునేందుకు పోలీసుల పోస్టర్ల వార్


గడచిన రెండేళ్ల కాలంలో పలుమార్లు విక్కుడైన విక్కి తప్పించుకున్న భాస్కర్ దళంలో 15 మంది వరకు సభ్యులు వున్నట్లు గుర్తించిన పోలీసులు ఈ దళంలోని సభ్యులను పట్టించిన వారికి రివార్డులు ఇస్తామని మరోసారి వాల్‌పోస్టర్లు అంటించడంతో పాటు గ్రామగ్రామాన పర్యటనలు చేయసాగారు. భా స్కర్ రెండేళ్ల క్రితం మావోయిస్టు పార్టీ కమిటీ సభ్యుడుగా వుండడం తెలిసిందే. భాస్కర్ స్వగ్రామం ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలం పొచ్చెర గ్రామం. ఇక్కడే పదవ తరగతి వరకు చదువుకున్న భాస్కర్ ఆ తరువాత నిర్మల్‌లో ఇంటర్ వరకు చదివాడు. ఈ సమయంలోనే రాడికల్ విద్యార్థి సంఘంతో పరిచయం ఏర్పడి అందులో చేరాడు. అనంతరం ఈ సంఘానికి అధ్యక్షుడుగా కూడా కొంతకాలం పనిచేశాడు. ఈ క్రమంలోనే 1989లో జరిగిన భూ పోరాటం విస్తృతంగా జరుగుతున్న సమయంలో భాస్కర్ చురుకుగా పాల్గొన్నాడు. 1994లో మావోయిస్టు పార్టీలో చేరి అంచలంచలుగా కీలక బాధ్యతలు చేపట్టాడు. మొదట్లో బోథ్ దళ సభ్యుడుగా చేరి అనంతరం ఇం ద్రవెల్లి డిప్యూటీ కమాండర్‌గా ఎదిగాడు. అక్కడి నుంచి పార్టీ కేంద్ర కమిటీ ఆదేశాల మేరకు ఛత్తీస్‌ఘడ్ దండకారణ్య కమిటీలో చేరాడు. ప్రస్తుతం తెలంగాణలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి హోదాలో పార్టీని బలోపేతం కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఏడాదిన్నర క్రితం మావోయిస్టు పార్టీ నిజామాబాద్‌లో కొత్త భ ర్తీలకు భాస్కర్ ప్రయత్నాలను పోలీసులు కొంతవరకు ఆపగలిగారు. అయితే ఇదే సమయంలో ఆదిలాబాద్ గిరిజన ప్రాంతాలకు చెందిన కొందరు యువకులు అదృశ్య మవడంతో వీరంతా మావోయిస్టు పార్టీలో చేరినట్లు వార్తలు వచ్చాయి. ఇందులో కొందరిని వెనక్కు రప్పించడంలో పోలీసులు సఫలం అయ్యారు. మిగతా వారి ఆచూకీ ఇప్పటికీ తెలియరాలేదు. వీరంతా మావోయిస్టు పార్టీలో చేరివుంటారని భావిస్తు న్నారు. అప్పట్లో స్థానికంగా కొందరు యువకులతో పాటు ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన ఇంకొందరు భాస్కర్ దళంలో కలిసి భాస్కర్ తిర్యాణి మండలం మంగి అటవీ ప్రాంతం లో వరుసగా పలుమార్లు పర్యటించినట్లు నిఘా వర్గాలు గుర్తించాయి. ఈ ప్రాంతం ప్రస్తుతం ఆసిఫాబాద్ జిల్లా పరిధిలో వుంది. ఒకప్పుడు ఈ ప్రాంతం నక్సల్స్‌కు పె ట్టనికోటగా వుండేది. తిరిగి ఈ ప్రాంతంలో పుంజుకునేందుకు మావోయిస్టు లు ప్రయత్నాలు ప్రారంభించి ఇందుకోసం స్థానికంగా వున్న భాస్కర్‌ను రంగంలో దింపినట్లు అప్పట్లో నిఘా వర్గాలు గుర్తించాయి. ఈ విషయంలో పోలీసు శాఖ వెంటనే అప్రమత్తమై గ్రేహౌండ్స్ బలగాలతో పాటు స్థానిక పోలీసులతో రెండు నెలల పాటు కూంబింగ్ చేపట్టారు. పోలీసుల ప్రయత్నాలు ఫలించి ఉమ్మడి ఆదిలాబాద్‌లో మావోయిస్టుల కదలికలు తగ్గాయి. ఇదే సమయంలో భాస్కర్ దళం కూడా ఈ ప్రాంతాన్ని వీడి వుండని పోలీసులకు సమాచారం అందింది. ఇక తాజా భావిస్తున్నారు. భాస్కర్ దళ సభ్యులు పర్యటిస్తున్న సమయంలో ఈ గ్రెనేడ్ పొరపాటున జారి పడివుండవచ్చని లేదా వారే కావాలని ఇక్కడ దీని ఉపికిని చాటుకునేందుకు వదిలేసి వుండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఇప్పటి వరకు భాస్కర్ దళం పర్యటించినట్లుగానే పోలీసులకు సమాచారం అందగా గ్రెనేడ్ లభించడంతో నక్సల్స్ కదలికలు వున్నట్లు అధికారులకు రూఢీ అయ్యింది.

### భాస్కర్ దళం కోసం గ్రామాల్లో పోస్టర్లు

ఇదిలావుండగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో భాస్కర్ దళాన్ని పట్టుకునేందుకు పోలీసులు మరోసారి వాల్ పోస్టర్ల వార్‌ను ఎంచుకున్నారు. ఆసిఫాబాద్ జిల్లాలోని ప లు గ్రామాలలో భాస్కర్ దళంతో పాటు అజ్ఞాతంలో వున్న మావోయిస్టుల ఆచూకీ తెలపాలని కోరుతూ పెద్ద సంఖ్యలో వాల్‌పోస్టర్లు అంటించారు. మావోయిస్టుల ఆచూకీ తెలిపిన వారికి నగదు బహుమతులు ఇస్తామని ప్రకటించారు. ఇందులో భాస్కర్ పేరిట 20 లక్షల రూపాయల రివార్డు వుండగా ఇతరులకు పది లక్ష ల రూపా యల వరకు రివార్డు ప్రకటించారు. ఇదే సమయంలో మావోయిస్టులకు ప్రజలు సహకరించవద్దని కోరారు. మారిన పరిస్థితుల నేపథ్యంలో భాస్కర్ దళంతో పాటు ఉ మ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రాకపోకలు సాగించే మావోయిస్టులను పట్టుకునేందుకు గ్రే హౌండ్స్ బలగాలు కూంబింగ్ చేపట్టారు.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
సూపరింటెండింగ్ ఇంజనీర్ (R&B) సర్కిల్, మహబూబ్‌నగర్. నోటీ సం. 11/SE/TS/R&B/MBN/2022-23, తేది: 02.09.2022. ... టెండర్ షెడ్యూల్ వెబ్‌సైట్ https://tender.telangana.gov.in ... 05.09.2022 ... 13.09.2022 ...
DIPR.No.1458-DP/CL/Advt/1/2022-23 తేది: 02.09.2022 | సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్ (R&B) సర్కిల్, మహబూబ్‌నగర్.

తెలంగాణ ప్రభుత్వం
బహిరంగ వేలము ప్రకటన
రోజ సంఖ్య: S.J&P.S.D/2022 తేది:30.08.2022
... 2022-23 ... 14.09.2022 ... Executive Officer, Sri Jammulamma & Parashurama Swamy Devasthanam, Gadwal ... 1) 01.10.2022 నుండి 31.12.2023 ... 2) 01.10.2022 నుండి 31.12.2023 ... 3) 01.10.2022 నుండి 31.12.2023 ... 4) 01.10.2022 నుండి 31.12.2023 ... 14.09.2022 ... రూ.3,00,000/- ... రూ.3,00,000/- ... రూ.2,00,000/- ... రూ.1,00,000/- ...
సం/- ఛైర్మన్ & ధర్మకర్తల మండలి. | సం/- కార్యనిర్వహణాధికారి
DIPR.No.6314-PP/CL/Advt/1/2022-23 తేది: 02.09.2022



# సురేందర్‌రెడ్డితో కొత్త ప్రాజెక్టు

పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ పుట్టినరోజు సందర్భంగా నిర్మాత రామ్ తాళ్లూరి తన ప్రాజెక్టును ప్రకటించి రెండేళ్లు అయినా ఎలాంటి అప్‌డేట్ రాలేదు.తాజాగా శుక్రవారం రామ్ తాళ్లూరి ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఇంకా కొనసాగుతున్నట్టు ధృవీకరించారు.. ఈ ప్రాజెక్టు తప్పకుండా ఉంటుందని, ఆయన ట్విట్టర్‌లో ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.. ఈచిత్రానికి సురేందర్‌రెడ్డి దర్శకత్వం వహిస్తారని, కగా సురేందర్‌రెడ్డి అక్కినేని అఖిల్ ఏజెంట్ మూవీ చేసిన తర్వాత ఇది ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ వార్త పవన్ అభిమానుల్లో సంతోషం నింపింది..కాగా ఈచిత్రానికి ప్రముఖ రచయిత వక్కంతం వంశీ స్క్రిప్టును అందించబోతున్నారు.. ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈచిత్రానికి సంబంధించిన మిగతా నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో ప్రకటించబోతున్నారు.

## పవన్‌కు సూపర్‌స్టార్ బర్త్‌డే విషెస్

పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ బర్త్‌డే సందర్భంగా శుక్రవారం సూపర్ స్టార్ మహేష్‌బాబు తెలిపిన విషెస్ అభిమానులకు ఒక సూపర్ పవర్



విషెస్‌లా మారాయి.. పవన్‌కు జన్మ దిన శుభాకాంక్షలు తెలియ జేస్తూ,, పవన్‌ఎపుడూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నానని తెలిపారు.దీంతో మహేష్ పెట్టిన ట్వీట్ సోషల్ మీడియాలో సెన్సేషనల్ రెస్పాన్స్‌తో వైరల్‌గా మారింది.. ఇద్దరు హీరోల అభిమానులుఆనందం వ్యక్తం చేశారు.

# హైదరాబాద్‌లో భారీషెడ్యూల్ స్టార్ట్



మెగాస్టార్ చిరంజీవి, టాలెంటెడ్ దర్శకుడు బాబీ (కెస్ రవీంద్ర), మోస్ట్ హ్యాపెనింగ్ ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ క్రేజీ కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటునన మోస్ట్ అవైటెడ్ మూవీ మెగా 154.. మాస్ మహారాజా రవితేజ ఈచిత్రంలో పవర్‌ఫుల్ రోల్ చేస్తున్నారు. ఈచిత్రానికి సంబంధించిన కీలక భారీ షెడ్యూల్ షూటింగ్ శుక్రవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది.. టీం మొత్తం కొత్త షూటింగ్ షెడ్యూల్‌లో పాల్గొన్నారు. కీలకమైన సన్నివేశాలను ఈ షెడ్యూల్‌లో చిత్రీకరిస్తున్నారు. మెగా 154 ప్రతిష్టాత్మకం గా రూపుదిద్దుకుంటోంది.. తన అరాధ్యదైవం మెగాస్టార్ చిరంజీవిని డైరెక్టు చేయటంతో దర్శకుడు బాబీ కల నిజమైనట్టయ్యింది.. మెగాస్టార్ చిరంజీవి వీరాభిమాని బాబీ మునుపెన్నడూ చూడని మాస్ అప్పీలింగ్, పవర్ ప్యాక్డ్ పాత్రలో మెగాస్టార్‌ను చూపించబోతున్నారు. అన్ని కమర్షియల్ హంగులతో కూడిన మాస్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈచిత్రంలో చిరంజీవి సరసన శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ఈచిత్రాన్ని నిర్మిస్తుండగా, జికె మోహన్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మెగా 154కోసం ప్రముఖ నటులు, అత్యున్నతస్థాయి సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు.. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.. సుష్మిత కొణిదెల కాస్ట్యూమ్స్ డిజైనర్‌గా పనిచేస్తున్నారు.. 2023 సంక్రాంతి కానుకగా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది..

# మీసం తిప్పి బరిలోకి...

పవన్‌కల్యాణ్ హీరోగా, క్రిష్ జాగర్లమూడి రూపొందిస్తున్న చిత్రం హరిహర వీరమల్లు.. నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది. సూర్య ప్రొడక్షన్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత ఎఎం రత్నం సమర్పణలో ఈచిత్రం రూపొందుతోంది..నిర్మాత దయాకర్‌రావు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. సెప్టెంబర్ 2 పవన్‌కల్యాణ్ పుట్టినరోజు కానుకగా పవర్ గ్లాన్స్ పేరుతో ఓ పవర్‌ఫుల్ వీడియోను మేకర్స్ విడుదల చేశారు. తాజాగా విడుదలైన పవర్ గ్లాన్స్ ఈచిత్రంపై అంచనాలను ఎన్నో రెట్లు




పెంచేలా ఉంది.. 17వ శతాబ్దపు నాటి మొఘలాయిలు, కుతుబ్‌షాహీల శకం నేపథ్యంలో జరిగే కథతో, అద్భుతమైన విజువల్ ఫీస్ట్‌గా ఈ చిత్రం రూపొందుతోంది.. ఈ ప్రచార చిత్రంలో వీరమల్లుగా పవన్ స్క్రీన్ ప్రెజెనన్స అత్యున్నత స్థాయిలో ఉంది. మీసం తిప్పి , కథన రంగంలో అడుగుపెట్టి, మల్లయోధులను మట్టి కరిపిస్తూ శక్తివంతమైన యోధుడుగా దర్శనమిచ్చారాయన.. ఇక ఆయన తొడగొట్టే షాట్ అయితే అభిమానులకు పూనకాలు తెప్పించేలా ఉంది. ఎంఎం కీరవాణి అద్భుతమైన బ్యాగ్రౌండ్ స్కోర్‌తో ఎప్పటిలాగే ప్రశంసనీయంగా ఉంది..

# హరనాథ్ జీవితచరిత్ర 'అందాల నటుడు' ఆవిష్కరణ



పాతసినిమా కాలంలో అప్పటి అమ్మయిల కలల రాకుమారుడుగా పేరుతెచ్చుకున్న తెలుగు హీరో బుద్ధరాజు హరనాథ్‌రాజు . 1936 సెప్టెంబర్ 2న తూర్పుగోదావరి జిల్లా పిఠాపురం మండలంలోని రాపర్తి గ్రామంలో జన్మించారు.. చెన్నైలో పాఠశాల విద్యనుపూర్తిచేసి కాకినాడలో సిఆర్ కళాశాలలో బిఎ డిగ్రీ పూర్తిచేశారు.. ఆయన తన కెరీర్‌లో తెలుగు, తమిళ, కన్నడ, హిందీ, బెంగాలీ, భాషల్లో కలిసి సుమారు 167 చిత్రాల్లో నటించారు. హరనాథ్ 1989 నవంబర్1 కన్ను మూశారు. కాగా హరనాథ్ జీవిత చరిత్రను 'అందాల నటుడు' పేరుతో ఆయన వీరాభిమాని, అరాధకుడు డాక్టర్ కంపల్లి రవిచంద్రన్ రచించారు. అరుదైన ఫొటోలు, ఎవరికీ అంతగా తెలియని ఆసక్తికరమైన విషయాలతో ఈ పుస్తకాన్ని అందంగా తీర్చిదిద్దారు.. హర నాథ్ జయంతి సందర్భంగా శుక్రవారం ఉదయం హరనాథ్ కుమార్తె జి.పద్మజ,అల్లుడు జివిజి రాజు (చిత్ర నిర్మాత తొలి ప్రేమ, గోదావరి) , మనుమలు శ్రీనాథరాజు, శ్రీరామ్‌రాజు సమక్షంలో నటశేఖర, సూపర్‌స్టార్ కృష్ణ ఆయన నివాసంలో విడుదల చేశారు. హరనాథ్ కుమారుడు, గోకులంలో సీత, రాఘవేంద్ర చిత్రాల నిర్మాత బి.శ్రీనివాస్ రాజు, కోడలు మాధురి, మనుమరాండ్రు శ్రీలేఖ, శ్రీహరి చెన్నైలో నివాసం ఉంటున్నారు. పుస్తకం విడుదల సందర్భం గా సూపర్‌కృష్ణ తన జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. తాను, హరనాథ్ కలిసి పలు చిత్రాల్లో నటిం చామని తెలిపారు. ఆయన నిజమైన అందాల నటుడని, అలాగే మంచి మనసున్న వ్యక్తి అని కొనియాడారు. అంతేకాకుండా తాను హీరోగా హరనాథ్ మా ఇంటి దేవత అనే చిత్రాన్ని కూడ నిర్మించారని తెలిపారు. ఇదిలా ఉండగా నటరత్న ఎన్టీఆర్ దర్శకత్వం వహించిన 'సీతారామ కల్యాణం' చిత్రంలో.. శ్రీ సీతారాముల కల్యాణం చూదము రారండి.. అనే పాటలో హరనాథ్ శ్రీరాముడిగా కన్పించిన రూపం తెలుగు ప్రేక్షకుల జ్ఞాపకాల్లో చిరస్థాయిలో నిలిచిపోతున్న సంగతి తెలిసిందే.

# ఇంకొన్ని గొప్ప కథలు ప్లాన్...



అభిషేక్‌అగర్వాల్ ఆర్ట్స్, దర్శకుడు వివేక్ రంజన్ అగ్నిహోత్రి కలిసి ఈ ఏడాది 'కాశ్మీర్ ఫైల్స్' బ్లాక్ బస్టర్ ను అందించారు.. ఈ విజయం ఇచ్చిన ఉత్సాహంతో అభిషేక్ అగర్వాల్, వివేక్ రంజన్ అగ్నిహోత్రి ఇపుడు ఇంకొన్ని గొప్ప కథలను చెప్పటానికి ప్లాన్ చేస్తున్నారు.. వినాయక చవితి సందర్భంగా ఈ విజయవంతమైన కాంబినేషన్‌లో తదుపరి చిత్రాలను సమర్పించనున్న అభిషేక్ తండ్రి తేజ్‌నారాయణ్ అగర్వాల్ సమక్షంలో ఇరు నిర్మాణ సంస్థలు అగ్రిమెంట చేసుకున్నారు. వారి మునుపటి సినిమాలమాదిరిగానే బ్యానర్‌లో వచ్చే తదుపరి చిత్రాలు కూడ భారతదేశంలోమూలాల్లో నిజమైన ,నిజాయితీ, మానవత్వంకు సంబంధించిన కథల ఆధారంగా ఉండబోతున్నాయి..ఈ సందర్భంగా మన అందమైన దేశంలోని ప్రజలకు మన మాతృభూమి గురించి కథలు చెప్పటానికి ఐయామ్ బుద్ధ, వివేక్ అగ్నిహోత్రి, పల్లవి జోషితో కలిసి మరో ఉత్తేజకరమైన ప్రయాణానిన ప్రారంభించాం..జైహింద్ అంటూ అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ తెలిపింది..

# 'ప్రిన్స్' ఫస్ట్ సింగిల్ ....

శివకార్తికేయన్ హీరోగా టాలెంటెడ్ దర్శకుడు అనుదీప్ కెవి దర్శకత్వంలో తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో తెరకెక్కుతున్న చిత్రం ప్రిన్స్.. కంప్లీట్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. మారియా ర్యాబో షప్క హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రం ఇండియాలోని పాండిచ్చేరి, లండన్ నేపథ్యంలో తెరకెక్కుతోంది.. ఈచిత్రం మ్యూజికల్ ప్రమోషన్స్‌ను ఫస్ట్‌సింగిల్ బింబిలిక్కి పిలాపి డ్యానన్స



నెంబర్‌తో గ్రాండ్‌గా ప్రారంభించింది యూనిట్.. సంగీత సంచలనం తమన్ ఈ పాటను తనదైన స్టైయిల్‌లో మాస్ బీట్స్ డ్యాన్స్ నెంబర్‌గా కంపోజ్ చేయగా, శివకార్తికేయన్ ఈ పాటకు చేసిన డ్యాన్స్ మూమెంట్స్ నెక్ట్స్ లెవల్‌లో ఉన్నాయి.. ఈ పాటను చూస్తుంటే థియేటర్‌లో ఫ్యాన్స్ విజిల్స్ వేయటం ఖాయం అన్పిస్తోంది..మారియా తన సూపర్‌లుక్స్, స్టైలిష్ డ్యానన్స్‌తో ఆకట్టుకుంది.. నారాయణ్‌దాస్ నారంగ్ ఆశీస్సులతో సునీల్‌నారంగ్, డి.సురేష్‌బాబు, పుస్కూర్ రామ్మోహన్‌రావు సంయుక్తంగా శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పి, సురేష్ ప్రొడక్షన్స్,శాంతి టాకీస్ బ్యానర్లపై ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.సోనాలి నారంగ్ సమర్పిస్తున్నారు. అరుణ్ విశ్వ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

# 'ఒకే ఒక జీవితం' ట్రైలర్




ప్రామిసింగ్ హీరో శర్వానంద్ డిఫరెంట్ జోనర్స్ సినిమాలు చేయటంలో తన వైవిధ్యాన్ని చాటుతున్నారు. ఆయన కెరీర్‌లో 30వ చిత్రంగా తెరకెక్కిన వైవిధ్యమైన చిత్రం ఒకే ఒక జీవితం... సైన్స్ ఫిక్షన్ నేపథ్యంతో డిఫరెంట్‌కాన్సెప్ట్, స్క్రీన్‌ప్లే, మరీ ముఖ్యంగా తల్లీ కొడుకుల బంధం పరంగా ఒకే ఒక జీవితం విలక్షణమైన చిత్రంగా రాబోతోంది.. అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు... ఆ ద్విభాషా చిత్రం ట్రైలర్‌ను తెలుగు, తమిళ, రెండు భాషల్లో విడుదల చేశారు.. ట్రైలర్ కథాంశాన్ని భావోద్వేగ సంఘర్షణను, విజువల్స్‌ను ఉన్నత సాంకేతిక నైపుణ్యం చూపుతోంది.. ఈ కథ పెద్ద కలలు కనే యంగ్ మ్యూజీషియన్‌కు సంబంధించినది.. అతని జీవితంలో జరిగిన ఒక వ్యక్తిగత నష్టం అతన్ని కృంగదీస్తుంది.. తనకు మద్దతుగా గర్ల్‌ఫ్రెండ్ రీతూవర్మ ఉన్నప్పటికీ, అతను ఒంటరి, వెలితిని భావిస్తాడు.. టైం మిషన్‌ను కనుగొన్న శాస్త్రవేత్త (నాజర్) రూపంలో జీవితం అతనికి మరొక అవకాశాన్ని ఇస్తుంది. గతం చాలా ఉద్వేగభరితమైనది.. అదే సమయంలో విషాదకరమైనది ..అతను రెండో అవకాశాన్ని ఎలా ఉపయోగించుకున్నాడు అనేది కథలో కీలకంగా ఉండనుంది.. ఈ పాత్రను శర్వా చాలా అద్భుంతంగా పోషించారు.. శర్వానంద్ తల్లిగా ప్రముఖ నటి అమల అక్కినేని కన్పించబోతున్నారు.. రీతూవర్మ కూల్‌గా కన్పించగా, వెన్నెల కిశోర్, ప్రియదర్శి మరో ప్రధాన ఆకర్షణగా నిలిచారు. శ్రీకార్తీక్ తన రచయిత, దర్శకుడిగా మంచి మార్కులు తెచ్చుకున్నారు. కథ,కథనం అద్భుతంగా ఉన్నాయి.. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ నిర్మాతలు ఎస్‌ఆర్ ప్రకాష్‌బాబు, ఎస్‌ఆర్ ప్రభు ఈచిత్రాన్ని భారీగా నిర్మించారు. ఈనెల 9న ఈచిత్రం థియేటర్లలో విడుదలకానుంది..తమిళంలో కణం పేరుతో ఏకకాలంలో విడుదల కానుంది..

# ఆర్ఆర్ఆర్ జపాన్ స్పెషల్ పోస్టర్



పాన్‌ఇండియా బ్లాక్‌బస్టర్ ఆర్‌ఆర్‌ఆర్ చిత్రం ఎంతటి సంచలనం సృష్టించిందో తెలిసిందే.. రామ్‌చరణ్, ఎన్టీఆర్‌లతో ఎస్ఎస్ రాజమౌళి ఈచిత్రాన్ని మల్టీస్టారర్ మూవీగా తెరకెక్కించిన విషయం తెలిసిందే.. ఈచిత్రం భారీగా రిలీజై ఘన విజయం సాధించింది.. కాగా ఈసినిమా జపాన్ వెర్షన్‌పై మంచి అంచనాలు ఏర్పడ్డాయి.. తాజాగా అక్కడి ఫేమస్ గేమ్‌డిజైనర్‌కొజిమ హిడియో ఆర్ఆర్ ఆర్‌పై డిజైన్ చేసిన ఓ స్టన్నింగ్ పోస్టర్ ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. హీరోలు చాలా డిఫరెంట్ లుక్‌లో కన్పిస్తున్నారు.. కాగా జపాన్‌లో అక్టోబర్21న గ్రాండ్‌గా ఈచిత్రం విడుదల కాబోతోంది..

# 'రామ్ మోహన్ కంచుకొమ్మల'



ముకుంద మూవీస్ పతాకంపై సి.కల్పన నిర్మిస్తున్న వైవిధ్యభరిత మహిళా చిత్రం 'రామ్ మోహన్ కంచుకొమ్మల'. సెన్సార్ సహా అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈచిత్రంతో రామ్‌మోహన్ కంచుకొమ్మల దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఆయనే ముఖ్యపాత్రధారి.. దివ్యకీర్తి, గరిమాసింగ్, నైనిక, వరాల బాబు, సంతోష్, సతీష్ ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. ఈనెల 16న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. దర్శకుడు, ముఖ్య పాత్రధారి రామ్‌మోహన్ కంచుకొమ్మల మాట్లాడుతూ, అమ్మాయిలపై జరిగే అఘాయిత్యాల నేపథయంలో వారిలో స్ఫూర్తి నింపేలా ఈ చిత్రాన్ని రూపొందించామని తెలిపారు. సింగిల్ కట్ చెప్పకుండా ఎ సర్టిఫికెట్‌తో సెన్సార్ పూర్తయిందన్నారు. ఈనెల 16న సుమారు 100 థియేటర్లలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.. దేవిప్రియ,రిషిత, మైత్రి మహేశ్వరి, ఆపిల్ బాబు, త్రిమూర్తులు నటిస్తున్నారు..

# దీపావళికి 'ధమ్కీ' ఫస్ట్‌లుక్



విశ్వక్‌సేన్ హీరోగా మాత్రమే కాకుండా దర్శకత్వం కూడ వహించిన సంగతి తెలిసిందే.. ఫలక్‌నుమా దాస్‌తో అది నిరూపితమైంది.. అది ఎంత పెద్దహిట్ అయ్యిందో తెలిసిందే. ఇపుడాయన తన తదుపరి చిత్రం దాస్ కా ధమ్కికి దర్శకత్వం వహిస్తున్నారు.. వన్మయే క్రియేషన్స్, విశ్వక్సేన్స్ సినిమాస్ బ్యానర్లపై కరాటే రాజు నిర్మిస్తున్నారు.. ఈచిత్రానికి ప్రసన్నకుమార్ బెజవాడ కథ, మాటలు అందించారు. ఈచిత్రంలో నివేదా పేతురాజ్ హీరోయిన్‌గా నటిస్తోంది.. దాస్‌కా ధమ్కీ రోమ్ కామ్ , యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతోంది.. ఇది తెలుగు ప్రేక్షఖులకు కొత్త అనుభూతిని ఇస్తుందని తెలుస్తోంది. ఇందులో చాలా కొత్త రకమైన థ్రిల్స్ ఉన్నట్టు తెలిసింది. 95 శాతం చిత్రీకరణ పూర్తిచేసుకుంది.. బ్యాలెన్స్ పార్ట్‌లో ఈ వారంలో ముగించనున్నారని తెలిసింది.. ప్రస్తుతం సారధి స్టూడియోస్‌లో వేసినభారీ సెట్‌లో షూటింగ్‌జరుగుతోంది.. దీపావళికి ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేసి ప్రమోషన్స్‌ను ప్రారంభించనున్నారు.. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానున్న ఈచిత్రంలో రావు రమేష్, హైపర్ ఆది, రోహిణి, పృధ్వీరాజ్‌లు కీలకపాత్రల్లో కన్పించనున్నారు. లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తున్నారు.



న్యూ ఫోటోలుక్
శ్రద్ధాదాస్

# పోలీసు ఉద్యోగమంటే ఓ సవాలు..



విదేశాల్లో స్థిరపడిన ఎంతోమంది భారతీయులు అత్యున్నత పదవుల్ని అధిరోహిస్తూ చరిత్ర సృష్టించడం పరిపాటే! అయితే పాకిస్థాన్ వంటి పురుషాధిపత్యం ఉన్న దేశంలో మహిళలు అరుదైన రంగాల్లో రాణించడమే గొప్పనుకుంటే.. ఓ హిందూ మహిళ పోలీసు అధికారిగా బాధ్యతలు చేపట్టమంటే చరిత్రనే చెప్పాలి. అలాంటి అరుదైన ఖ్యాతిని తన పేరిట లఖించుకుంది 26 ఏళ్ల మనీషా రోపేటా. 'సింధ్ పబ్లిక్ సర్వీసెస్ కమిషన్ పరీక్ష'లో 16వ స్థానంలో నిలిచిన ఆమె.. పాక్ పోలీస్ శాఖలో డిఎస్పీగా ఎంపికైన తొలి హిందూ మైనార్టీ హిళగా ఘనత సాధించింది. విద్యావంతుల కుటుంబంలోనే పుట్టి పెరిగినా.. ఆడపిల్లగా సమాజం నుంచి పలు రకాలుగా వివక్ష ఎదుర్కొని ఈ స్థాయికి చేరిందామె. ఈనేపథ్యంలో ఈ సూపర్ కాప్ కథేంటో తెలుసుకుందాం...

'పోలీసు ఉద్యోగమంటే ఓ సవాలు.. అన్యాయాల్ని మట్టుబెట్టాలన్న కసి.. ఇలాంటి ఉద్యోగానికి మహిళలు పనికి రారు.. అయినా ఇలాంటి కఠినమైన వృత్తిలో నువ్వు ఎక్కువ కాలం కొనసాగలేవు..' పోలీసు వృత్తిని ఎంచుకున్నప్పుడు బంధువులు, సమాజం నుంచి మనీషా ఎదుర్కొన్న మాటలివి. ఆమె తండ్రి సింధ్ ప్రావిన్స్‌లోని జకోబాబాద్‌లో వ్యాపారం చేసేవారు. అయితే మనీషకు 13 ఏళ్లున్నప్పుడే తండ్రి చనిపోవడంతో.. కుటుంబ భారమంతా తల్లిపైనే పడింది ఆమెతో పాటు తన ముగ్గురు అక్కలు, తమ్ముడిని తన తల్లే కష్టపడి చదివించిందని చెబుతున్నారు మనీష.

**డాక్టర్ కావాలనుకొని...** మనీషది మధ్యతరగతి కుటుంబమే అయినా.. సంప్రదాయ విలువలకు, చదువుకు ప్రాధాన్యమిచ్చే ఫ్యామిలీ. ఈ క్రమంలోనే ఆమె ముగ్గురు అక్కలు వైద్య వృత్తిలో స్థిరపడ్డారు. తమ్ముడు కూడా ప్రస్తుతం మెడిసిన్ చదువుతున్నాడు. ఇలా వాళ్ల స్ఫూర్తితో తానూ వైద్యురాలు కావాలనుకుంది మనీష. కానీ మనమొకటి తలిస్తే.. విధి మరొకటి తలచినట్లు.. ఒకే ఒక్క సంఘటనతో తన నిర్ణయాన్ని మార్చుకున్నానంటోందామె. చిన్న వయసు నుంచి నేను, నా ముగ్గురు సోదరీమణులు ఒక రకమైన సంప్రదాయ వాతావరణంలో పెరిగాం. ఆడపిల్లలు ఆసక్తి ఉంటే ఉన్నత చదువులు చదువుకోవచ్చు. కానీ టీచర్, డాక్టర్.. వంటి రంగాల్లో మాత్రమే స్థిరపడాలని చెప్పేవారు. ఆ మాటలే మాలో బలంగా నాటుకుపోయాయి. అందుకే మేమంతా డాక్టర్ వృత్తిలోకి వెళ్లాలనుకున్నాం. నేను తప్ప మిగతా నలుగురు తోబుట్టువులు ఇదే రంగంలో ఉన్నారు. అయితే నేనూ ఎంబిబిఎస్ ప్రవేశ పరీక్ష రాశాను. కానీ ఒక్క మార్కుతో అర్హత సాధించలేకపోయా. చాలా బాధనిపించింది. అదే సమయంలో కసి కూడా పెరిగింది. ఈ క్రమంలోనే వైద్య వృత్తి కాకుండా పురుషాధిపత్యం ఉన్న పోలీస్ వ్యవస్థలోకి వెళ్లాలనిపించింది. ఈ ఆలోచనే నా జీవితాన్ని మలుపు తిప్పింది.' అంటూ చెప్పుకొచ్చింది సూపర్ కాప్.

**వాళ్ల మాటలు తప్పని నిరూపిస్తా....** 'సింధ్ పబ్లిక్ సర్వీసెస్ కమిషన్ పరీక్షలు' రాసి.. 468 మంది అభ్యర్థులతో పోటీ పడి 16వ ర్యాంక్ సంపాదించిన మనీషా.. పాకిస్థాన్ పోలీస్ శాఖలో డిఎస్పీగా ఎంపికైన తొలి హిందూ మైనార్టీ మహిళగా ఘనత సాధించింది. ప్రస్తుతం శిక్షణలో ఉన్న ఆమెకు. నేరాలు ఎక్కువగా జరిగే ల్యారి అనే ప్రాంతంలో పోస్టింగ్ ఇచ్చారు. ఈ రంగంలోకి మరింత మంది మహిళలు వచ్చేలా స్ఫూర్తి నింపుతానంటోంది మనీషా. మన సమాజంలో మహిళల్ని లక్ష్యంగా చేసుకొని ఎంతోమంది నేరాలకు పాల్పడుతున్నారు. వారికి రక్షణ కవచంగా ఓ మహిళ ఉంటే బాగుంటుందనేది నా భావన. నేను పోలీస్ రంగంలోకి అడుగుపెట్టడానికి ఇదీ ఓ కారణమే! వృత్తిలో చేరాక పోలీస్ వ్యవస్థలో లింగ సమానత్వానికి కృషి చేస్తా. మరింత మది ఈ వృత్తిలోకి వచ్చేలా మహిలల్లో స్ఫూర్తి నింపడానికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తా. నేను పోలీస్ వృత్తిలో చేరతానప్పుడు మా బంధువులు, చుట్టుపక్కల వాళ్లు.. 'మాటలు తప్పు అని నిరూపించే రోజులు దగ్గర్లోనే ఉన్నాయి.. ' అంటూ తన పవర్‌ఫుల్ మాటలతోనూ మహిళల్లో స్ఫూర్తి నింపుతోంది పోలీసాఫీసర్. అంతే కాదు.. మనీషాకు టీచింగ్ నైపుణ్యాలూ ఉన్నాయి. ఈ క్రమంలోనే వీలు చిక్కినప్పుడల్లా అక్కడి విద్యార్థులకు పలు అంశాలపై పాఠాలు కూడా చెబుతుంటారామె. ❑

# మలి వయసులో మరింత అనుబంధం..

**మలి వయసులోకి అడుగుపెట్టేటప్పటికే దంపతుల మధ్య బంధం గట్టిగా ఉంటే, అది వారి జీవితాంతం నిలబడుతుందంటున్నారు నిపుణులు. అటువంటి అనుబంధం ఉన్న వారు పాటించే నియమాలను చెబుతున్నారిలా..**



వివాహబంధంలోకి అడుగుపెట్టిన తర్వాత ఒకరి కోసం మరొకరు మారడం అత్యవసరం. ఎవరి అభిరుచులు వాళ్లకున్నా కూడా.. ఎదుటివారి కోసంకొన్నింటిని మార్చుకోవడం మరికొన్నింటిని వదిలేయడం కూడా మంచిదే అవుతుంది. అది అవతలి వారిపై ప్రేమను సూచిస్తుంది. దంపతుల్లో భాగస్వామి గురించి ఆలోచించే వారు తమను మార్చుకోవడానికి వెనుకంజ వేయరు. అయితే దాన్ని అవతలివారు విలువగా స్వీకరించాలి. కాలం గడిచేకొద్దీ ఒకరి అలవాట్లు మరొకరికి, అలాగే ఎదుటి వారి అభిరుచులు ఇవతలివారికి వస్తాయి. ఇలా ఒకరు మరొకరిగా మారిపోతారు. కొన్నాళ్లకు ఇద్దరూ ఒక్కటే అనే భావనలోకి అడుగుపెడతారు ఇటువంటివారి మధ్య బంధం మలివయసులోనే నూరేళ్ల ముడిపడినట్లు అవుతుంది.

**సమానమై...** మూడు ముళ్ల బంధం తర్వాత ఇరువురికీ భేదాభిప్రాయాలు ఉండటం సహజం. వాటిని ఎదుటివారికి వివరించడం, వాటిపై అవగాహన కలిగించడం వంటివి తెలిసినవారు వివాహ బంధంలో తమకంటూ విలువను నిలుపుకొంటారు. భాగస్వామికి తన ఆలోచనలను అర్థమయ్యేలా చెప్పగలిగిన వారే అవతలివారి భావాలకూ విలువనిస్తారు. అప్పుడే అభిప్రాయభేదాలను ఎలా సమన్వయం చేయాలి. ఎలా పరిష్కరించుకోవాలి అనేది ఇరువురికీ తెలుస్తుంది. ఇద్దరిలో ఎక్కువ, తక్కువ అనే భేదాలు దూరమై. సమానమే అనుకుంటారు. ఇది వారిని పరిపక్వతతో కూడిన బంధంతో ముడిపడేలా చేస్తుంది. ఛాలెంజ్‌గా... మలి వయసులోకి అడుగుపెడితే రానున్న శారీరక సమస్యలను ముందు నుంచే దంపతులిద్దరూ ఛాలెంజ్‌గా తీసుకుంటారు. వాటిని అధిగమించడానికి సిద్ధంగా ఉంటారు. కలిసి వ్యాయామాలు చేయడం, మనసుకు నచ్చిన పుస్తకాలను కలిసి చదవడం, పర్యాటకప్రాంతాలను చుట్టిరావడం వంటివి చేస్తారు. స్నేహితులు, బంధువులకు తమ బంధంతో స్ఫూర్తినందిస్తారు. అనుబంధ రహస్యాలను చెప్పమంటూ అందరూ అడిగేలా మెలుగుతారు. ఒకరికొకరు గౌరవాన్ని ఇచ్చుకుంటూ, దాన్ని గర్వంగా భావిస్తూ జీవితం చివరివరకు ఒకరికొకరుగా అన్నట్లుగా ఉంటారు. ❑

## చెలి చిట్కా



నూనె మరకలు పడిన స్టౌవ్ మీద వెనిగర్ చల్లి రెండు గంటల తరువాత దూదితో రుద్దితే తేలిగ్గా శుభ్రపడుతుంది.

# అందమైన పగడం

పగడం ధరిస్తే.. పాజిటివ్ ఎనర్జీ అనుకోవడం పాత విషయం. ఇప్పుడు దాన్ని ఫ్యాషన్‌గా భావించడమే కొత్తదనం.నెక్‌లెస్‌లు, బ్రేస్‌లెట్లు, హారాలు, లోలాకులు.. పచ్చలతో కలిసిపోయినా, ముత్యాలతో కలిసి మురిపిస్తున్న పగడదాల అందం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.
























# వానల్లో ఏం వేద్దాం !

వర్షాలు కురుస్తున్నప్పుడు ఏం దుస్తులు ధరించాలా అని చాలా ఆలోచిస్తాం. ఎందుకంటే ఎంత జాగ్రత్తగా ఉన్నా కాస్తో తడవకపోము.. ఎక్కడో అక్కడ బురద చిందకపోదు. మరి ఇది పెద్దవాళ్లకు మాత్రమే సమస్యా? కానే కాదు. పిల్లల విషయంలో ఇంకా ఎక్కువగా ఆలోచించాల్సిందే అంటున్నారు నిపుణులు. చెమ్మగా, తడితడిగా ఉండే ఈ వాతావరణంలో మూడేళ్లలోపు చిన్నారుల దుస్తులు వారికి వెచ్చదనాన్నిచ్చేలా ఉండాలి. వర్షంలో పిల్లలను తడవనివ్వకుండా జాగ్రత్తపడినా.. తేలికైన దుస్తులైతే వారికి మరింత సౌకర్యాన్ని ఇస్తాయి. బయటకు వెళ్లినప్పుడు వేసే అవుట్‌ఫిట్స్ ఎంపికలో మోకాళ్లపైకి ఉండే వాటికి ప్రాధాన్యమివ్వాలి. షార్ట్ ఫ్రాక్, నీలెంత్ ప్యాంటు, షార్ట్ లేదా స్కర్టు సౌకర్యంగా ఉంటాయి.

**వస్త్రం...** తరచూ పడే వర్షాల వల్ల వాతావరణం చల్లగా మారుతూనే ఉంటుంది. ఈ చల్లదనాన్నుంచి చిన్నారులకు వెచ్చదనాన్ని అందించేలా లైట్‌వెయిట్ కాటన్, రేయాన్ లేదా లినెన్ వంటివి ఎంచుకుంటే మంచిది. అంతేకాదు, బయటకెళ్లి వస్తే చాలు ఎంతో కొంత బురద చిందకుండా ఉండదు. ఆ మరకలు తేలికగా పోయి, త్వరగా ఆరే రింకిల్ ఫ్రీ కాటన్, రేయాన్ వస్త్రశ్రేణి అయితే మంచిది. అలాగే బయటికెళ్లినప్పుడు అనుకోకుండా వర్షపు చినుకులు పడినా పీల్చని దుస్తులు వేయాలి. నైలాన్ లేదా రేయాన్ నీటిని త్వరగా పీల్చవు. ఈ దుస్తులు పెద్దగా తడవవు. చినుకులు పడినప్పుడు ఆ తడి కిందకు జారిపోతుంది.



**టీ షర్ట్‌తో..** కాటన్ లేదా లినెన్ టీ షర్టులు ఈ సీజన్‌లో పిల్లలకు సౌకర్యంగా ఉంటాయి. లేత వర్ణాలైతే మురికి బురద త్వరగా కనబడతాయి. ఆకర్షణీయమైన, ముదురు వర్ణాలవి ఎంపిక చేస్తే చిన్నారులకు నప్పుతాయి. లైట్‌వెయిట్ కాటన్ డెనిమ్ గౌన్లు పిల్లలకు వెచ్చదనాన్ని అందిస్తూనే తేలికగానూ అనిపిస్తాయి. డాంగ్రీస్ లేదా గీతలు, ప్రింట్స్ ఉండే అవుట్‌ఫిట్స్ కూడా పిల్లలకు సరైన ఎంపిక. గడుగు, రెయిన్‌కోట్ వంటివి బ్యాగులో ఉంటే అవసరమైనప్పుడు చిన్నారులకు వినియోగించొచ్చు. ఊలుతో అల్లే పోంఛాస్ వేస్తే వెచ్చదనాన్ని అందిస్తాయి. వర్షంలోనైనా తేలికగా నడవడానికి వీలు కల్పించే ఫ్లిప్-ఫ్లాప్స్ ఎంచుకోవాలి. ఇవైతే బురదలో జారిపోనివ్వవు. ❑

# నిమిషాల్లో వెండి మెరుపు

పూజల్లో వెండి వస్తువులనే ఉపయోగిస్తారు చాలా మంది. సమస్యల్లా.. వాటిని శుభ్రం చేయడంతోనే! పెద్దగా శ్రమ లేకుండా నిమిషాల్లో వాటిని మెరిపించేందుకు ఈ చిట్కాలను ప్రయత్నించండి..



- ఒక గాజు పాత్రకు లోపలి వైపున అల్యూమినియం ఫాయిల్ ఉంచండి. దానిఅలో మరిగించన నీటిని పోసి, ఆపై లిక్విడ్ డదిటర్జెంట్‌ను వేసి కలపండి. వెండి వస్తువులను దానిలో వేసి ఓ నిమిషం వదిలేయాలి.తర్వాత బయటికి తీసి గోరువెచ్చనినీటిలో రుద్ది కడిగితే సరి.
- లీటరు వేడినీటిలో అరచెక్క నిమ్మరసం, 3 టేబుల్ స్పూన్ల ఉప్పు వేసి, వాటిలో వెండి పాత్రలు, నగలు ఉంచండి. అయిదు నిమిషాలయ్యాక కాస్త రుద్ది కడిగితే మెరుపు తిరిగొస్తుంది.
- గాజు లేదా పింగాణి పాత్రలో అల్యూమినియం ఫాయిల్ మెరిసే వైపుని పైకి వచ్చేలా ఉంచి, నీటితో నింపాలి. లీటరు నీటికి అయిదు స్పూన్ల చొప్పున బేకింగ్ సోడా వేసి మరిగించాలి. దానిలో వెండి వస్తువులను వేసి అర నిమిషం ఉంచి తీయాలి.తర్వాత చల్లటి నీటితో కడిగేస్తే సరిపోతుంది. మరీ మొండిగా పట్టేసుంటే రెండోసారి తిరిగి చేయాలి. ఇతర మెటల్ పాత్రలను ఇందుకు వాడద్దు. రాళ్లు లేని వాటినే ఈ పద్ధతిలో శుభ్రం చేయాలి.
- మొక్కజొన్న పిండిలో తగినన్ని నీళ్లు కలిపి గట్టి పేస్ట్‌లా చేయాలి. ఈ మిశ్రమాన్ని వెండి వస్తువులకు పట్టించి పూర్తిగా ఎండనివ్వాలి. ఆపై పేపర్ టవల్‌తో రుద్ది, కడిగితే మెరుస్తాయి.
- శానిటైజర్ కూడా మాయ చేయగలదు. పేపర్ టవల్‌పై కొన్ని చుక్కల శానిటైజర్ వేసి, దాంతో రుద్ది చూడండి. శుభ్రతతోపాటు మెరుస్తాయి కూడా.
- పాత బ్రష్‌పై టూత్‌పేస్ట్‌ను తీసుకోండి.దాంతో వెండి వస్తువులను వృత్తాకారంలో రుద్ది అయిదు నిమిషాలు పక్కన పెట్టేయండి. ఆపై చల్లటి నీటితో కడిగేస్తే తేలిగ్గా శుభ్రపడతాయి. వేడి నీటిలో డిటర్జెంట్ పౌడర్ కలిపి ఆ మిశ్రమంలో వెండి వస్తువులను
- నిమిషాలుంచి, కాస్త రుద్ది కడిగినా ఫలితం ఉంటుంది. ❑


# కొలాజెన్ క్యారెట్

వయసు పెరిగేకొద్దీ ముఖంపై ముడతలు, గీతలు సాధారణమే. దీనికి క్యారెట్ మంచి పరిష్కారమంటున్నారు నిపుణులు.



- క్యారెట్‌లో ఎ, కె,బి 6 విటమిన్లు, బయోటిన్, మినరల్స్, బీటా కెరొటిన్ గుణాలెక్కువ. దీన్ని రోజూ ఆహారంలో భాగం చేసుకుంటే మధుమేహ ప్రమాదముండదు. పీచు యాసిడ్లను అదుపులో ఉంచడమే కాదు.. అజీర్తిని నిరోధిస్తుంది.
- దీనిలో ఉండే కెరొటినాయిడ్స్, బయోయాక్టివ్ ఫ్లెవనాయిడ్లు కణాల ఆరోగ్యానికి చాలా మంచిది. నేరుగా తీసుకున్నా, ఉడికించి తీసుకున్నా చర్మానికి మంచిదే. విటమిన్ ఎ.. కణాలు, కొలాజెన్ ఉత్పత్తికీ సాయపడుతుంది. కళ్ల ఆరోగ్యానికీ మేలు చేస్తుంది. విటమిన్ సి ఇమ్యూనిటీని పెంచుతుంది.
- క్యారెట్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, పొటాషియం గుండె, మెదడు, మూత్రపిండాల ఆరోగ్యానికి చాలా మంచివి. రక్తపోటును అదుపులో ఉంచుతాయి. ఒత్తిడిని దూరంగా ఉంచడమే కాకుండా టాక్సిన్లను బయటికి పంపి కాలేయాన్నీ ఆరోగ్యంగా ఉంచుతాయి. ❑

# ఆర్తజన బాంధవుడు



శ్రీరాముడు మానవ సంస్కృతికి ఆదర్శమూర్తి తన శరణుజొచ్చిన వారిని ఎవరైనా ప్రీతితో చిరునవ్వుతో ఆహ్వానించడం శ్రీరాముని మంచి గుణం వనవాస సమయంలో భరతుడు సైన్యంతో వస్తుంటే అతని మనసత్వం సరిగ్గ గ్రహించక లక్ష్మణుడు శ్రీరాముని చేరి 'అన్నా భరతుడు మన పైకి యుద్ధానికి వస్తున్నాడు' అని చెబితే శ్రీరాముడు చిరునవ్వు నవ్వి 'లక్ష్మణా! నీ ఊహ తప్పు భారతుని అంతరంగం నాకు తెలుసు దుడుకు స్వభావి అయినా ప్రేమ కలవాడు నువ్వే చూస్తావుగా' అంటున్నప్పుడు 'శరణు, శరణు అని శ్రీరాముని పాద రక్షలు శిరస్తున్న ధరించి శ్రీరాముని ముందు మోకరిల్లాడు. శ్రీరాముడు ఆప్యాయంగా చిరునవ్వుతో భరతుడిని లేవదీసి ఆలింగనం చేసుకున్నాడు. పితృవాక్య పరిపాలనయే నాకు ముఖ్యమని చెప్పి పంపించాడు అలా ఎందరు తనను శరణుజొచ్చినా, ఎంత మందిని రక్షించాడో లెక్క లేదు అహల్యదేవిని శాప విముక్తురాలిని చేశాడు. సుగ్రీవునికి వాలికి వైరం తెలిసి, వాలిని సంహరించి సుగ్రీవునకు రాజ్యాన్ని ఇప్పించాడు రావణుని చేత అవమానం పాలై దేశ బహిష్కరణ పొందిన విభిషణునికి లంకాధిపత్యం ఇచ్చాడు. అను నిత్యం శ్రీరాముడినే తెలుస్తూ ఉన్న హనుమంతునికి తన పాదాల దగ్గర శాశ్వత స్థానం ఇచ్చాడు. అదే కోవలో శ్రీరాముడినే తెలుస్తూ ఉండే గోపన్నకు చెరసాల విముక్తి గావించాడు. రామ శ్రీరామ అని వేసుకుంటే ఆయన కనికరిస్తాడు. అందుకే శ్రీరామచంద్రుడు ఆర్తజన భాంధవుడు.



**- కనుమ ఎల్లారెడ్డి.**

ఆధ్యాత్మికం

# యుఎస్ ఓపెన్‌లో రఫేల్‌నాదల్ జోరు!



**న్యూయార్క్:** యుఎస్ఓపెన్2022లో భాగంగా నాలుగోరోజు పెద్దగా ఎలాంటి సంచలనాలు నమోదుకాలేదు. స్పెయిన్ బుల్ రాఫెల్ నాదల్ ప్రీక్వార్టర్‌ఫైనల్స్‌కు చేరుకున్నాడు. శుక్రవారం తెల్లవారుఝామున జరిగిన రెండోరౌండ్ మ్యాచ్‌లో నాదల్ ఇటలీకి చెందిన ఫాబియో ఫోగ్నినీని 2:6, 6:4, 6:2, 6:1 తేడాతో చిత్తుచేసి మూడో రౌండ్‌కు చేరాడు. తొలిగేమ్ ఓడిన అనంతరం నాదల్ రాకెట్ ఆతనిముక్కును చీల్చడంతో రక్తం కారింది. అయితే ఏమాత్రం లెక్కచేయని నాదల్ తర్వాత తనజోరును చూపించాడు. పవర్‌ఫుల్‌షాట్లతో విరుచుకుపడిన నాదల్ ప్రత్యర్థి ఫోగ్నినీని వరుస సెట్లలో ఖంగు తినిపించాడు. ఇక 23వ గ్రాండ్‌స్లామ్ ఆందుకునేందుకు నాదల్ మరింత చేరువగా ఉన్నాడు. పురుషుల వరల్డ్ నంబర్3 కార్లోస్ అల్కరాజ్‌కూడా యుఎస్ ఓపెన్‌లో మూడో రౌండ్‌లోకి వచ్చాడు. అర్జంటీనాకు చెందిన రోరియాను 6:2, 6:2, 7:5తో ఓడించి ప్రీక్వార్టర్స్‌కు చేరాడు.

ఇక ఈసీజన్‌లో అల్కరాజ్‌కు ఇది 46వ విజయం. ఈక్రమంలోనే సిట్సిపాస్‌రికార్డును అధిగమించిన అల్కరాజ్ తొలిస్థానంలో నిలిచాడు. అక్కరాజ్ కేవలం తొమ్మిది మ్యాచ్‌ల్లోమాత్రమే ఓటమి చెందాడు. ఈసీజన్‌లో సిట్సిపాస్ 17 సార్లు ఓటమి చెందడం అల్కరాజ్‌కు కలిసొచ్చింది. ఇక మహిళల సింగిల్స్‌లో ప్రపంచ నంబర్‌వన్‌గా ఉన్న ఇగా స్వియాటెక్ తనజోరు చూపించింది. రెండోరౌండ్‌లో అమెరికాకు చెందిన స్టీఫెన్స్‌ను స్వియాటెక్ 6:3, 6:2తో ఓడించి మూడోరౌండ్‌లోకి వచ్చింది. కాగా 2020, 2022లోస్వియాటెక్‌ఫ్రెంచ్‌ఓపెన్ విజేతగా నిలిచింది. మహిళలడబుల్స్‌విభాగంలో విలియమ్స్ సిస్టర్స్ సెరెనా, వీనస్ విలియమ్స్ పోరాటం తొలి రౌండ్‌లోనే ముగిసింది. ముందురోజు రాత్రిజరిగిన తొలిరౌండ్‌లో చెక్‌రిపబ్లిక్‌ద్వయం లూసీ హ్రాడెకా, లిండానోస్కోవాచేతిలో 7:6, 6:4తో విలియమ్స్ సిస్టర్స్ ఓటమి పాలయ్యారు. అయితే సింగిల్స్ మాత్రంసెరెనా దుమ్మురేపింది. బుధవారం రాత్రి జరిగిన రెండోరౌండ్‌లో ప్రపంచ నంబర్2 అనెట్ కొంటావిట్‌నుచిత్తుచేసి ప్రీక్వార్టర్స్‌కు చేరింది.




## ఆసియా కప్‌లో బంగ్లాజట్టుకు షాక్!

**దుబాయి:** ఆసియాకప్ 2022నుంచి బ్యాటింగ్ బౌలింగ్ వైఫల్యంతో నిష్క్రమించిన బంగ్లాదేశ్ జట్టుకి మరోపంచ్‌కూడా పడింది. శ్రీలంకతోజరిగిన మ్యాచ్‌లో రెండు వికెట్ల తేడాతో చివరి ఓవర్‌లో బంగ్లాదేశ్ ఓటమి పాలయింది. ఈమ్యాచ్‌లో శ్రీలంక విజయానికి చివరి ఆరుబంతుల్లో ఎనిమిదిపరుగులు అవసరం అయితే స్పిన్నర్ మెహదీ హాసన్‌చేతికి కెప్టెన్ షకీబ్ అల్‌హసన్ బంతినిచ్చాడు. మెమదీ హాసన్ ఓవరుకు సిద్ధం అవుతుంటే ఫీల్డ్ అంపైర్ అనిల్‌కుమార్‌చదరి ఆతడిని ఆపాడు. బంగ్లాదేశ్ కెప్టెన్ షకీబ్ అల్ హసన్‌ని పిలిచి 30 యార్డ్ సర్కిల్ వెలుపల ఉన్న ఐదుగురు ఫీల్డర్లలో ఒకరిని సర్కిల్‌లోపల ఫీలనఇడంగ్‌కి ఉంచాలని సూచించాడు. దాంతో తొలుత వాదించిన షకీబ్ తర్వాత విషయం ఆర్థమై కవర్స్‌లోని ఫీల్డర్‌ని సర్కిల్‌లోపలికి పిలిచాడు.

చివరి ఓవర్‌లో మెహదీ ఒత్తిడికి లోనయి శ్రీలంక మూడుబంతుల్లోనే విజయాన్ని సాధించింది. ఒకటి నోబాల్ ఉన్నప్పటికీ విజయం సాధించింది. 30 యార్డ్ సర్కిల్ వెలుపల ఎందుకు ఒక ఫీల్డర్‌ని అంపైర్ తగ్గించాడంటే బంగ్లాదేశ్ టీమ్ స్లోఓవర్ తప్పిదానికి పాల్పడిందని భావిస్తారు. 20వ ఓవర్‌ని స్టార్ట్‌చేసే సమయానికి రెండు ఓవర్లకి పట్టే మ్యాచ్‌సమయం వేస్ట్ అయింది. రెండు ఓవర్ల స్లోరేట్ తప్పిందం కింద 30 యార్డ్ సర్కిల్ వెలుపల పీల్డర్ల సంఖ్యని ఐదునుంచి నాలుగుకి అంపైర్‌కుదించాడు. జట్టుకి మ్యాచ్‌ఫీజులో 40శాతం జరిమానా విధిస్తూ మ్యాచ్‌రిఫరీ 24 గంటల్లోనే నిర్ణయం ప్రకటించే అవకాశం లేకపోలేదని క్రికెట్ ఫాన్స్ చెపుతున్నారు.

# ఇవేలంలో నీరజ్ జావెలిన్‌కు భారీ ధర

## రూ.1.5కోట్లతో కొనుగోలుచేసిన బిసిసిఐ



**న్యూఢిల్లీ:** భారత్ స్టార్ అథ్లెట్ నీరజ్‌చోప్రా టోక్యో ఒలింపిక్స్‌లో జావెలన్‌త్రో విభాగంలో స్వర్ణపతకం సాధించిన సంగతి తెలిసిందే. ఒలింపిక్స్‌లో అథ్లెట్ విభాగంలో తొలిపతకం వ్యక్తిగత విభాగంలో స్వర్ణం సాధించిన రెండో అథ్లెట్‌గా నిరజ్‌చోప్రా చరిత్ర సృష్టించాడు. తాజాగా ఆతడు టోక్యో ఒలింపిక్స్‌లో వాడిన జావెలిలన్‌ను ఈవేలంలో బిసిసిఐ భారీ ధరకు దక్కించుకుంది. నీరజ్‌జావెలిన్‌ను దాదాపు రూ.1.5 కోట్ల బిడ్‌తో బిసిసిఐ కొనుగోలుచేసింది. టోక్యో ఒలింపిక్స్ ముగిసిన అనంతరం భారత్ ప్రధాని టోక్యో ఒలింపిక్స్‌లోపతకాలుసాధించి తన నివాసానికి మర్యాదపూర్వకంగా ఆహ్వానించి అథ్లెట్లను ఘనంగా సత్కరించారు. ఈనేపథ్యంలోనే నీరజ్‌చోప్రా ప్రధానిమోడీకి ఒక జావెలిన్‌ను అందచేసాడు. దీనితోపాటు మరికొందరు అథ్లెట్లుకూడా తమ వస్తువులను ప్రధానిమోడీకి కానుకగా ఇచ్చాడు. పతకాలతో దేశప్రతిష్టను పెంచిన క్రీడాకారుల వస్తువులు వేలం వేయాలని ప్రధానినిర్ణయించారు. వేలంద్వారా వచ్చిన సొమ్మును నమామిగంగే కార్యక్రమానికి ఉపయోగించాలని ప్రధాని తీర్మానించారు.కాగా కోవిడ్ 19 తొలిదశలో బిసిసిఐ పిఎం కేర్‌ఫండ్స్‌కు రూ.50 కోట్లు విరాళం ఇచ్చి తన పెద్దమనసును చాటుకుంది. గత ఏడాది సెప్టెంబరు అక్టోబరులో నీరజ్ చోప్రా జావెలిన్‌తోపాటు మరికొందరు ఆటగాళ్లతకు చెందిన వస్తువులకు ఈవేలం నిర్వహించారు. చోప్రా జావెలిన్‌కు బిసిసిఐ 1.5 కోట్లు బిడ్‌వేసి దక్కించుకుంది. భవానిదేవి వాడినకరవాలానికి రూ.1.25 కోట్లుధర పలికింది. పారాలింపియన్‌సమిత్ ఆంటిల్‌జావెలిన్‌ను రూ.1.002 కోట్లకు మరొకసంస్థ దక్కించుకుంది.ఒలింపిక్స్ కాంస్యపతక విజేత లవ్లీనా బొర్గోహైన్ బాక్సింగ్ గ్లోవ్‌లను రూ.91 లక్షలకు కొనుగోలుచేసారు. మొత్తం ఈవేలానికి 8600 బిడ్లు వచ్చాయి. ఇటీవలే నీరజ్‌చోప్రా తాను స్వర్ణం గెలిచిన జావెలిన్‌ను లుసానే ఒలింపిక్ మ్యూజియానికి విరాళంగా ఇచ్చాడు. లుసానే ఒలింపిక్‌మ్యూజియం నిర్వాహకులు తమ ట్విట్టర్‌లో అధికారికంగాప్రకటించారు.

# ఆసియాకప్‌నుంచి జడేజా ఔట్, అక్సర్‌పటేల్ ఇన్!



**న్యూఢిల్లీ:** ఆసియాకప్ 2022లో భారత్ జట్టుకి ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. సీనియర్ ఆల్ రౌండర్ రవీంద్రజడేజా గాయం కారణంగా టోర్నీకి దూరం అయ్యాడు. శుక్రవారం ఈ సమాచారం అధికారికంగా ప్రకటించిన భారత సెలెక్టర్లు ఆతని స్థానంలో ఆల్‌రౌండర్ అక్సర్‌పటేల్‌ను జట్టులోకి తెచ్చారు. ఆసియా కప్ 2022 కోసం జులైలో ప్రకటించిన జట్టులోకి స్టాండ్‌బై ప్లేయర్‌గా అక్సర్ పటేల్ ఎంపికైన సంగతి తెలిసిందే. పాకిస్థాన్‌తో గత ఆదివారం జరిగిన ఆసియాకప్ మ్యాచ్‌లో రవీంద్ర జడేజా బాధ్యతాయుత ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. ఈ మ్యాచ్‌లో రెండు ఓవర్లు వేసి 11 పరుగులే ఇచ్చిన జడేజా బ్యాటింగ్‌లో నంబర్ 4 స్థానంలోక్రీజులోకి వెళ్లి 29బంతుల్లో 35 పరుగులుచేసాడు. కెప్టెన్ రోహిత్‌సూచనలమేరకు ఆ మ్యాచ్‌లో చివరివరకూ క్రీజులో ఉన్న రవీంద్రజడేజా మిడిల్ ఓవర్లలో కోహ్లీతో స్లాగ్ ఓవర్లలో హార్థిక్ పాండ్యాతోకలిసి కీలక భాగస్వామ్యాలుచేసాడు. పక్కావ్యూహంతో జడేజాని చివరివరకూ క్రీజులో ఉంచి పాకిస్థాన్‌పై భారత్ విజయం సాధించింది. అయితే హాంకాంగ్‌తోజరిగిన మ్యాచ్‌లో రవీంద్రజడేజాకి బ్యాటింగ్ అవకాశం రాలేదు. బౌలింగ్‌లోమాత్రం రవీంద్రజడేజా నాలుగు ఓవర్లువేసి కేవలం 15 పరుగులే ఇచ్చాడు. అలాగే ఒక వికెట్‌కూడా తీసాడు. భారత్ జట్టు ఆదివారం సూపర్4లో తలపడనున్నది. ఈ మ్యాచ్‌కి భారత్ ప్రత్యర్థిగా పాకిస్థాన్‌లేదా హాంకాంగ్ వచ్చే అవకాశం ఉంది. కానీ జడేజా మోకాలికి గాయమైందని అందుకే ఆతడు జట్టుని వీడుతున్నట్లు భారత సెలెక్టర్లుప్రకటించారు.

## దుబాయ్ బీచ్‌లో కోహ్లీ టాప్‌లెస్ హాల్‌చల్!



**షార్జా:** దుబాయి గడ్డపై భారత్‌క్రికెట్‌జట్టు చెలరేగుతోంది. యుఎఇలో సాగుతున్న ఆసియాకప్ 2022 టోర్నీపై పూర్తి పట్టుసాధించింది. గ్రూప్‌ఎలో భాగంగా ఇప్పటివరకూ ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ విజయఢంకా మోగించింది. రెండోరౌండ్‌కు అర్హతసాధించింది.

సూపర్4లో క్వాలిఫై అయిన జట్టును ఢీకొట్టాల్సి ఉంది. సూపర్‌ఫోర్ రౌండ్ ఆడే ముందు టీమిండియా బిగ్‌బ్రేక్ తీసుకుంది. దుబాయ్‌బీచ్‌లో సందడిచేస్తోంది. హెడ్‌కోచ్ రాహుల్‌ద్రావిడ్, కెప్టెన్ రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీ,యుజ్వేంద్ర చాహల్, కెఎల్‌రాహుల్, సూర్యకుమార్ యాదవ్, ఆర్షదీప్‌సింగ్, కెఎల్‌రాహుల్, రవీంద్రజడేజా, రవిబిష్ణోయ్, హార్థిక్ పాండ్యా ఇలా జట్టు మొత్తం దుబాయ్ బీచ్‌లో ఒకేచోట కనిపించింది. కొందరు ప్లేయర్లు బీచ్‌బాలిబాల్ ఆడారు. రోహిత్‌శర్మ కయాకింగ్‌చేస్తూ కనిపించాడు. విరాట్‌కోహ్లీ టాప్‌లెస్‌లో కనిపించాడు. ఇందుకు సంబంధించిన విడియో క్లిప్పింగ్స్‌ను భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు తన అధికారిక మైక్రోబ్లాగింగ్ ప్లాట్‌ఫామ్ ట్విట్టర్‌లో పోస్టు చేసింది. ఈ రిలాక్స్‌తో టీమిండియా మరింత జోష్‌లోకి వస్తుందని ఫాన్స్‌సోషల్‌మీడియాలో పోస్టులతో హోరెత్తిస్తున్నారు. ఈనెల 4వ తేదీ పాకిస్థాన్ లేదా హాంకాంగ్, ఆరున శ్రీలంక, ఎనిమిదవ తేదీ ఆఫ్ఘనిస్తాన్‌లతో ఆడాల్సి ఉంది. 4వ తేదీ భారత్‌తో తలపడే జట్టు ఏదనేది స్పష్టం కావాలిస ఉంది. పాకిస్థాన్ హాంకాంగ్‌జట్లలో గెలిచిన జట్టు భారత్‌తో ఆడాల్సి ఉంటుంది.


# కళతగ్గిన బులియన్ మార్కెట్

**ముంబై, సెప్టెంబరు 2:** బంగారం ప్రియులకు గుడ్‌న్యూస్. వరుసగా రెండు రోజులుగా బంగారం ధర తగ్గుతూ వస్తోంది. గురువారం తులం బంగారం ధర రూ.270 తగ్గగా, శుక్రవారం ఏకంగా రూ.540 వరకు తగ్గడం గమనార్హం. ఈ రెండు రోజుల్లో ఏకంగా సుమారు రూ.800 తగ్గింది. పెళ్లిళ్ల లేకపోవడం, ఇప్పట్లో శుభకార్యాలు కూడా ఉండకపోవడమే బంగారం ధర తగ్గడానికి కారణాలుగా తెలుస్తున్నాయి. అయితే ఈ ట్రెండ్ ఇలాగే కొనసాగుతుందా లేదా అని చూడాలి. ఇక వెండి ధరలోనూ తగ్గుదల కనిపించింది. శుక్రవారం దేశ రాజధాని న్యూఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.46,700 గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ. 50,950గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ.46,500లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.50,730గా ఉంది. తమిళనాడు రాజధాని చెన్నైలో 10 గ్రాములు 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.47,100, 24 క్యారెట్ల పసిడి ధర రూ.51,380గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల బంగారం ధర రూ.46,500 గా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.50,780 గా ఉంది. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.46,500గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.50,730గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల పసిడి ధర రూ.46,500గా ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.50,730గా ఉంది. వెండి ధర కూడా బంగారం దారిలోనే కొనసాగుతోంది. విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్‌లలో కిలో వెండి ధర రూ.58వేలుగా కొనసాగుతోంది.



## 24 లక్షల అకౌంట్లకు వాట్సాప్ షాక్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** సోషల్ మెసేజింగ్ ప్లాట్‌ఫామ్ వాట్సాప్ జులైలో భారత దేశంలో 23.87 లక్షల కుపైగా ఖాతాలను నిషేధించింది. ఈ ఖాతాలపై వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా ఈ చర్య తీసుకుంది. ఇదే యేడాది జూన్‌లో 22 లక్షల కుపైగా ఖాతాలను, మేలో 19 లక్షల ఖాతాలు బ్యాన్ చేసింది. మార్గదర్శకాలు, నిబంధనలను ఉల్లంఘించినందుకు ఈ ఖాతాలను బ్యాన్ చేసినట్లు ఇన్‌స్టంట్ మెసేజింగ్ ప్లాట్‌ఫాం వాట్సాప్ వెల్లడించింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రూల్స్-2021 నిబంధనల కింద తాజా నివేదికలో వాట్సాప్ ఈ వివరాలను అందించింది. అలాగే యూజర్ల ఫిర్యాదులు దానిపై తాము తీసుకున్న చర్యల వివరాలు కూడా పొందుపరి చామని వాట్సాప్ తెలిపింది. జులైలో అందిన 574 ఫిర్యాదుల నివేదికల్లో 392 నివేదికలు 'బ్యాన్ అప్పీల్'గాను, మిగిలినవి ఖాతా, ప్రొడక్ట్స్, భద్రత లాంటివి వచ్చాయని చెప్పింది. జులై 1, 2022, జులై 31, 2022 మధ్య, 23,87,000 వాట్సాప్ ఖాతాలు నిషేధించామని, వీటిలో 14,16,000 ఖాతాలు ముందుగా బ్యాన్‌చేశామని నెలవారీ నివేదికపేర్కొంది. అంతకుముందు జూన్‌లో వాట్సాప్‌కు 632 ఫిర్యాదుల నివేదికలు అందగా, మెసేజింగ్ ప్లాట్‌ఫాం వాటిలో 64 పై చర్య తీసుకున్న విషయం విదితమే.



## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 95 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 117 |
| విత్ స్కిన్ | (with skin) | 170 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 193 |

## 'స్టార్ బక్స్' కొత్త సిఇఒగా భారతీయుడు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** ప్రపంచంలో అత్యధిక కాఫీ షాపులు కలిగి ఉన్న అమెరికా దిగ్గజం స్టార్ బక్స్ సంస్థ కొత్త చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా భారత్‌కు చెందిన లక్ష్మణ్ నరసింహన్ ఎంపికయ్యారు. లక్ష్మణ్ నరసింహన్ ఇప్పటివరకూ రెకిట్ సంస్థకు సిఇఒగా పనిచేశారు. గతంలో పెప్సికోలో గ్లోబల్ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్‌గా పనిచేసిన 55 యేళ్ల లక్ష్మణ్, హోవార్డ్ షుల్ట్జ స్థానంలో స్టార్ బక్స్ సిఇఒ పదవి చేపట్టబోతున్నారు. అక్టోబర్ 1న లక్ష్మణ్ నరసింహన్ కంపెనీలో చేరతారని, అయితే 2023 ఏప్రిల్‌లోనే అధికారం చేపడతారని స్టార్‌బక్స్ తెలిపింది. అప్పటి వరకు తాత్కాలిక సిఇఒ హోవార్డ్ షుల్ట్జ కంపెనీకి నాయకత్వం వహిస్తారు. లక్ష్మణ్ నరసింహన్ ఏప్రిల్ 1 వరకు హోవార్డ్ షుల్ట్జతో కలిసి పనిచేస్తారు. వినియోగదారుల కోసం శక్తిమంతమైన బ్రాండ్లను నిర్మించడంలో లోతైన అనుభవం ఉన్న నాయకుడు అని నరసింహన్‌ను స్వాగతిస్తూ ఉద్యోగులకు రాసిన లేఖలో షుల్ట్జ పేర్కొన్నారు. పుణె విశ్వవిద్యాలయ గ్రాడ్యుయేట్ అయిన లక్ష్మణ్ నరసింహన్ పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయంలోని లాడర్ ఇనిస్టిట్యూట్ నుంచి జర్మన్, ఇంటర్నేషనల్ స్టడీస్ మాస్టర్స్ డిగ్రీని పూర్తిచేశారు. అలాగే పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయానికి వార్టన్ స్కూల్ నుంచి బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ డిగ్రీలో మాస్టర్స్ కూడా చేశారు. 2019 సెప్టెంబర్‌లో రెకిట్‌లో చేరిన నరసింహన్ కరోనా మహమ్మారి సమయంలో కంపెనీకి మార్గనిర్దేశం చేయడంతో కంపెనీకి చెందిన ఆరోగ్యం, పరిశుభ్రత ఉత్పత్తుల అమ్మకాలు పెరిగాయి. అలాగే ఆయన పెప్సికోలో గ్లోబల్ చీఫ్ కమర్షియల్ ఆఫీసర్‌గా కూడా పనిచేశారు. లాటిన్ అమెరికా, యూరప్ మరియు సబ్-సహారా ఆఫ్రికాలో కార్యకలాపాలను చూసేవారు. నరసింహన్ ప్రముఖ కన్సల్టింగ్ సంస్థ మెకిన్సే కంపెనీలో సీనియర్ భాగస్వామిగా కూడా పనిచేశారు. అక్కడ ఆయన అమెరికా, ఆసియా, భారతదేశంలోని వినియోగదారు, రిటైల్, సాంకేతిక పద్ధతులపై దృష్టిసారించారు. కాగా లక్ష్మణ్ నరసింహన్ తమ సిఇఒ పదవి నుంచి వైదొలుగుతారని రెకిట్ ప్రకటించింది.



# ఎక్కడి సూచీలు అక్కడే..

## వాణిజ్యం

**ముంబై, సెప్టెంబరు 2:** బెంచ్‌మార్క్ మార్కెట్ సూచీలు నిలకడగా ముగిసాయి. నిఫ్టీ 17,550 పాయింట్ల వద్ద స్థిరపడితే బిఎస్ఇ సెన్సెక్స్ 36.74 పాయింట్లు పెరిగి 58,799.09 పాయింట్ల వద్ద ట్రేడింగ్ నిలిపివేసింది. నిఫ్టీ 50 సూచీ 3.35 పాయింట్లు నష్టపోయింది. ఇక బిఎస్ఇలో మిడ్‌క్యాప్ సూచి 0.35శాతం నష్టపోతే స్మాల్‌క్యాప్ సూచి 0.04శాతం పెరిగింది. మొత్తంగాచూస్తే సూచీలన్నీ అంతో ఇంతో సానుకూలంగానే ముగిసాయి. బిఎస్ఇలో 1779 షేర్లు పెరిగాయి. 1645 షేర్లు దిగజారితే మరో 143 కంపెనీల షేర్లు స్థిరంగా ఉన్నాయి. నిఫ్టీ ఆర్థికసేవల సూచి 0.50శాతం పెరిగి 18,145కి చేరింది. ఒకదశలో ఈ సూచి 0.98శాతం క్షీణించింది. కంపెనీలపరంగా చూస్తే ఆర్థిక సేవల్లో హౌసింగ్ జంట సంస్థలు 1.62శాతం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 0.89శాతం, యాక్సిస్ బ్యాంకు 0.85శాతం, కోటక్ మహీంద్ర 0.65శాతం, ఎస్‌బిఐ 0.47శాతం, చోలమండలం ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ 0.4శాతం, ఎస్‌బిఐ కార్డ్స్ అండ్ పేమెంట్ సర్వీసెస్ 0.36శాతం, బజాజ్ ఫైనాన్స్ 0.18శాతం, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ 0.13శాతం చొప్పున పెరిగాయి. ఇక శ్రీరాం ట్రాన్స్‌పోర్టుఫైనాన్స్ 1.64శాతం, ముత్తూట్ ఫైనాన్స్ 1.45శాతం, పవర్ ఫైనాన్స్ కంపెనీ 1.32శాతం చొప్పున క్షీణించాయి. అదానీ షేర్లు 3.89శాతం పెరిగాయి. శ్రీసిమెంట్ 2.17 క్షీణించింది.




ఆదాని సెజ్ 1.70శాతం పెరిగింది. ఐషర్ మోటార్స్ 0.14శాతంలాభపడింది. హీరోమోటోకార్ప్ 1.80శాతం క్షీణించినట్లు వెల్లడించింది. బిర్లా కార్పొరేషన్ 0.83శాతం, ఇండస్‌ఇండ్‌బ్యాంకు 0.93శాతం, అరబిందో ఫార్మా 0.77శాతం క్షీణించాయి. ఇక అంతర్జాతీయ మార్కెట్ల పరంగా యూరోప్‌లో కొంతమేర లాభాల్లో ముగిస్తే ఆసియా మార్కెట్లు శుక్రవారం నష్టాల్లోనే ముగిసాయి. డౌజోన్స్ ఇండస్ట్రియల్ సగటు, ఎస్అండ్‌పి 500లు కూడా మందగమనంతోనే ఉన్నాయి. అమెరికా ఉత్పత్తిరంగసూచి స్థిరంగా లాభ పడింది. మొత్తంగాచూస్తే దేశీయ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీలు రెండూ స్వల్పనష్టాల్లోనే ముగిసాయి.

## మార్కెట్‌కు ఇన్నోవా క్రిస్టా పెట్రో వెర్షన్

**ముంబై, సెప్టెంబరు 2:** భారత్‌లో అత్యంత ఆదరణ పొందిన ప్రముఖ కార్లలో ఒకటైన ఇన్నోవా క్రిస్టా జిఎక్స్ పెట్రోల్ వెర్షన్‌లో తాజాగా టయోటా పరిమిత ఎడిషన్‌ను విడుదల చేసింది. అయితే క్రిస్టా పెట్రోల్ వేరియంట్ కార్ల విక్రయాలను పెంచడానికే ఈ లిమిటెడ్ ఎడిషన్‌ను తీసుకొచ్చినట్లు కంపెనీవెల్లడించింది. టైర్లలో ఒత్తిడి నియంత్రణా వ్యవస్థ, వైర్‌లెస్ ఛార్జర్, హెడ్-అప్ డిస్‌ప్లే వంటి పరికరాలను డీలర్లు అమర్చి ఇస్తారు. ఈ మూడు పరికరాలను విడిగా తీసుకుంటే రూ.55వేలు అదనంగా చెల్లించాల్సి ఉంటుందని కంపెనీ తెలిపింది. ప్రస్తుతం టయోటా ఇన్నోవా క్రిస్టా డీజిల్ వేరి యంట్ బుకింగ్‌లను నిలిపివేశారు. ఇప్పటికే బుక్ చేసుకున్నవారు కారు డెలివరీ కోసం వేచి చూస్తున్నారు. బుక్ చేసుకొని కారు కేటాయింపు ప్రక్రియ పూర్తయిన వినియోగదారులకు డీజిల్ వేరియంట్‌ను అందిస్తామని కంపెనీ తెలిపింది. మిగిలినవారు పెట్రోల్ వేరియంట్‌కు మారే అవకాశం ఉంటే పరిశీలించాలని సూచించింది. పెట్రోల్ కారు డెలివరీకి 30-45 రోజుల నిరీక్షణ సమయం ఉన్నట్లు తెలిపింది. ఇప్పుడు కొత్తగా తీసుకొస్తున్న ఇన్నోవా హైక్రాస్‌ను నవంబరులో విడుదల చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. పెట్రోల్- హైబ్రిడ్ వేరియంట్లలోదీన్ని తీసుకు రానున్నారు.



## మెరుగుపడుతున్న ఉత్పత్తి రంగం !

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** డిమాండ్ మెరుగు పడడం, ఇన్‌పుట్ ఖర్చులు నెమ్మదించడం వంటి పరిణామాలతో దేశీయ వ్యాపార విశ్వాసం పుంజుకుందని ఎస్అండ్‌పి గ్లోబల్ ఇండెక్స్ ఓ ప్రకటనలో తెలిపింది. ప్రస్తుత యేడాది ఆగస్టులో భారత తయారీ కార్యకలాపాలు బలంగా నమోదయ్యాయని, అయితే సమీక్షించిన నెలలో పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ జులైలో 56.4 పాయింట్ల నుంచి 56.2 పాయింట్లకు తగ్గిందని ఎస్అండ్‌పి గ్లోబల్ సర్వే తెలిపింది. కానీ స్వల్పంగా తగ్గినప్పటికీ వరుసగా 14వ నెలలో తయారీ పిఎంఐ వృద్ధిని సూచించే 50 పాయింట్ల కంటే ఎక్కువగా నమోదవడం విశేషం. పిఎంఐ సూచి 50 పాయింట్లకు పైగా ఉంటే వృద్ధి చెందుతున్నట్లు గానూ, 50 పాయింట్ల దిగువన నమోదైతే క్షీణతగా భావిస్తారు. ఇన్‌పుట్ ఖర్చులు క్రమంగా తగ్గుతున్న నేపథ్యంలో తయారీ కార్యకలాపాల పనితీరు బలంగా ఉందని, అమ్మకాలు పెరుగుతుండడంతో పరిశ్రమలు కూడా ఉత్పత్తిని పెంచుతున్నాయని ఎస్అండ్‌పి గ్లోబల్ తెలిపింది. అల్యూమినియం, స్టీల్ వంటి కొన్ని వస్తువుల ధరలు దిగి రావడంతో ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు తగ్గాయని కూడా వెల్లడించింది.

## ఇండియన్ బ్యాంకు వడ్డీరేట్ల పెంపు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 2:** ప్రభుత్వ రంగ ఇండియన్ బ్యాంకు తన మార్జినల్ కాస్ట్ ఆఫ్ లెండింగ్ రేటు (ఎంసిఎల్ఆర్)ను 10 బేసిస్ పాయింట్లు పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ పెంపుతో వినియోగదారులకు గృహ, వ్యక్తిగత, వాహన రుణాలపై ఇఎంఐ భారం మరింత పెరగనుంది. పెంచిన వడ్డీరేట్లు శనివారం నుంచి అమల్లోకి వస్తాయని బ్యాంకు వెల్లడించింది. వివిధ కాలవ్యవధులపై ఎంసిఎల్ఆర్ రేటును 0.10 శాతం పెంచుతున్నట్లు రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. ముఖ్యంగా వినియోగదారుల రుణాలపై ప్రభావం చూపే యేడాది కాలపరిమితి ఎంసిఎల్ఆర్ రేటు 7.65శాతం నుంచి 7.75శాతానికి పెరిగింది. ఓవర్‌నైట్ నుంచి ఆరు నెలల కాలవ్యవధులపై బ్యాంకు 0.10శాతం చొప్పున వడ్డీరేట్లను సవరించింది. అంతేకాకుండా వివిధ కాలవ్యవధులపై ట్రెజరీ బిల్ బెంచ్‌మార్క్ లింక్డ్ లెండింగ్ రేట్లను 5.55 శాతం నుంచి 6.20 శాతం వరకు సవరించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.